ప్రభాతనవ
SINGIDI తెలుగు దినపత్రిక
సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
singidinews.com
ఆదివారం 2 ఆగస్టు 2026 | సంపుటి: 1 సంచిక: 46 పేజీలు 12 వెల: 6.50
Published from: Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nizamabad,Mahabubnagar

## క్షమాపణలు కాదు... కేసుల ఎత్తివేతపై మాట్లాడండి

ప్రధాని మోడీ క్షమాపణలపై అభిజిత్ దీప్కే



విద్యార్థులను క్షమిస్తున్నట్లు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రకటించిన నేపథ్యంలో, కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దిప్కే కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. 'రీల్‌లో మాత్రమే క్షమిస్తారా లేక విద్యార్థులపై నమోదైన కేసులను కూడా ఉపసంహరించుకుంటారా' అంటూ ఆయన సోషల్ మీడియా ద్వారా ప్రశ్నించారు.

న్యూఢిల్లీ, ఆగస్ట్1 (సింగిడి)

2



## నియోజకవర్గాల పునర్విభజన బిల్లును ఓడించాలి

రాహుల్ గాంధీ

2

# వయో వరమివ్వండి

## వయస్సు సడలింపుపై అభ్యర్థుల డిమాండ్

### కానిస్టేబుల్‌కు 36.. ఎస్ఐకి 37.. నోటిఫికేషన్ల జాప్యం.. వయో నష్టం

**పోలీస్ కొలువులకు**

చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందంగా... నోటిఫికేషన్ల మధ్య విరామం కారణంగా వయోపరిమితి దాటిపోయిన అభ్యర్థులకు మరో అవకాశం కల్పించాలన్న డిమాండ్ తెరపైకి వచ్చింది. తెలంగాణలో 7,437 పోలీస్ ఉద్యోగాల భర్తీకి టీఎస్ఎల్‌పీఆర్‌బీ నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో కానిస్టేబుల్, ఎస్ఐ పోస్టులకు వయోపరిమితిని మరింత పెంచాలని అభ్యర్థులు, నిరుద్యోగ సంఘాలు ప్రభుత్వాన్ని కోరుతున్నాయి. నోటిఫికేషన్ల మధ్య సుదీర్ఘ విరామం, కరోనా కాలంలో కోల్పోయిన సమయం, ఇతర ప్రభుత్వ ఉద్యోగాలకు కల్పించిన వయో సడలింపులను దృష్టిలో పెట్టుకుని తమకు కూడా ప్రత్యేక వెసులుబాటు ఇవ్వాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

- హైదరాబాద్ బ్యూరో - సింగిడి




**నోటిఫికేషన్ల జాప్యం.. వయో నష్టం**

గత నోటిఫికేషన్ తర్వాత కొత్త నియామక ప్రక్రియకు ఎక్కువ సమయం పట్టడంతో కొంతమంది అభ్యర్థులు వయోపరిమితి దాటిపోయారని నిరుద్యోగ సంఘాలు చెబుతున్నాయి. తమ తప్పు లేకుండా నియామక ప్రక్రియలో ఏర్పడిన విరామం కారణంగా అవకాశాన్ని కోల్పోయిన వారికి ప్రత్యేక సడలింపు ఇవ్వాలని కోరుతున్నారు. కరోనా మహమ్మారి సమయంలో కూడా నోటిఫికేషన్లు, పరీక్షల ప్రక్రియలో అంతరాయం ఏర్పడిందని, ఆ కాలంలో కోల్పోయిన సమయాన్ని పరిగణనలోకి తీసుకోవాలని అభ్యర్థులు విజ్ఞప్తి చేస్తున్నారు. వయోపరిమితి దాటిపోయిన అభ్యర్థుల ఖచ్చిత సంఖ్య మాత్రం అధికారికంగా నిర్ధారించాల్సి ఉంది.

**వయో సడలింపుపై అభ్యర్థుల డిమాండ్**

పోలీస్ నియామకాల్లో వయోపరిమితిని మరింత పెంచాలని అభ్యర్థులు కోరుతున్నారు. ముఖ్యంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు కానిస్టేబుల్ పోస్టులకు గరిష్ట వయస్సును 36 సంవత్సరాలకు పెంచాలని, ఎస్ఐ పోస్టులకు 37 సంవత్సరాల వరకు అవకాశం కల్పించాలని నిరుద్యోగ సంఘాలు విజ్ఞప్తి చేస్తున్నాయి. అదే సమయంలో వయస్సు లెక్కింపునకు ఉపయోగించే కటాఫ్ తేదీని జూలై 1 నుంచి జనవరి 1కి మార్చాలని కూడా కోరుతున్నారు. ఈ మార్పులు ప్రస్తుతం అమల్లో ఉన్న నిబంధనలు కాకుండా.. అభ్యర్థులు ప్రభుత్వం ముందు ఉంచుతున్న డిమాండ్లు మాత్రమే.

**కానిస్టేబుల్‌కు 36.. ఎస్ఐకి 37**

ప్రస్తుతం అమల్లో ఉన్న నిబంధనల ప్రకారం బీసీ, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు కానిస్టేబుల్ పోస్టులకు గరిష్ట వయస్సు 32 ఏళ్లుగా ఉందని అభ్యర్థులు పేర్కొంటున్నారు. దీనిని 36 సంవత్సరాలకు పెంచాలని వారు కోరుతున్నారు. ఎస్ఐ పోస్టులకు కూడా అదనపు సడలింపు ఇచ్చి గరిష్ట వయస్సును 37 సంవత్సరాలకు పెంచాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం ఈ విజ్ఞప్తులను అంగీకరించి ప్రత్యేక సవరణ జీఓ జారీ చేస్తేనే ఈ మార్పులు అమల్లోకి వస్తాయి.

**పోలీస్ పోస్టులకు మినహాయింపు**

సాధారణ ప్రభుత్వ ఉద్యోగాలకు ప్రభుత్వం కల్పించిన వయో సడలింపును కూడా అభ్యర్థులు ప్రస్తావిస్తున్నారు. జీఓ 86 ద్వారా నాన్‌యూనిఫామ్ ఉద్యోగాలకు గరిష్ట వయోపరిమితిని 34 నుంచి 44 సంవత్సరాలకు పెంచిన విషయాన్ని గుర్తుచేస్తున్నారు. అయితే పోలీస్ ఉద్యోగాలకు ఈ సడలింపు వర్తించకపోవడంతో తమకూ ప్రత్యేకంగా అదనపు వెసులుబాటు కల్పించాలని కోరుతున్నారు. ఇతర ప్రభుత్వ నియామకాలకు ఇచ్చిన అవకాశం మాదిరిగానే పోలీస్ రిక్రూట్‌మెంట్‌లోనూ వయో నష్టాన్ని పరిగణనలోకి తీసుకోవాలని వారి వాదన.

2



## హైడ్రాపై తగ్గేదేలే!

హైదరాబాద్‌కి సరికొత్త అందాలు జోడిస్తున్నారు: సీఎం రేవంత్ రెడ్డి సంచలన పోస్ట్

హైడ్రాపై విమర్శలు, హైకోర్టు తీర్పుతో రాజకీయ దుమారం కొనసాగుతున్న వేళ సీఎం రేవంత్‌రెడ్డి మరోసారి హైడ్రాకు పూర్తి మద్దతు ప్రకటించారు. ఉప్పల్ నల్లచెరువు పునరుజ్జీవ పనులను ప్రశంసిస్తూ సోషల్ మీడియాలో ప్రత్యేక పోస్టు చేసిన ఆయన.. చెరువుల పరిరక్షణ అంటే భావితరాల భవిష్యత్తును కాపాడటమేనని పేర్కొన్నారు. హైడ్రా పనితీరును కొనియాడుతూ చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయంగా చర్చనీయాంశంగా మారాయి.

- హైదరాబాద్, ఆగస్టు 1 (సింగిడి)

2

## పెట్టుబడులు లక్ష్యంగా సీఎం విదేశీ టూర్

ఆగస్ట్ 20 నుంచి పది రోజుల పాటు వివిధ దేశాల్లో పర్యటన

తెలంగాణకు భారీ పెట్టుబడులు తీసుకురావడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి త్వరలో విదేశీ పర్యటనకు వెళ్లనున్నారు. ఆగస్టు 20 నుంచి సెప్టెంబరు 8 వరకు దాదాపు 20 రోజులపాటు వివిధ దేశాల్లో సీఎం పర్యటించనున్నారు. అమెరికా, యూకే సహా మరికొన్ని కీలక దేశాలకు ఆయన వెళ్లనున్నట్టు సమాచారం.

- హైదరాబాద్,ఆగస్ట్1 (సింగిడి)

# ధరణి అక్రమాలపై ఉక్కుపాదం

## అక్రమాల బట్టబయలుకు ఫాస్ట్ ట్రాక్ విచారణ



**పేదల భూములు కాజేసిన వారిని వదిలిపెట్టం**

**నిషేధిత జాబితాలో కొత్తగా అంగుళం భూమి కూడా చేర్చలేదు**

**భూముల ధరల సవరణతో ఆదాయం 20శాతం వరకు పెరుగుదల**

**త్వరలో అసైన్డ్ భూములపై సమగ్ర విధాన నిర్ణయం**

**కేంద్రం నిధులు ఇవ్వకపోయినా ఇందిరమ్మ ఇళ్ల బిల్లులు చెల్లిస్తాం**

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

2

ధరణి అక్రమాలపై ఉక్కుపాదం మోపుతున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ధరణి నుంచి భూభారతి వరకు లావాదేవీలపై విచారణ జరుపుతున్నట్లు తెలిపారు. పేదల భూములను కాజేసిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. నిషేధిత జాబితాలో కొత్తగా అంగుళం భూమి కూడా చేర్చలేదన్నారు. మరోవైపు భూముల ధరల సవరణతో రిజిస్ట్రేషన్ల ఆదాయం 20శాతం వరకు పెరిగిందని పొంగులేటి తెలిపారు. సచివాలయంలో ఆయన మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడారు. ధరణి పోర్టల్‌ను అడ్డుపెట్టుకుని పేదల భూములు, ప్రభుత్వ భూములను అక్రమంగా కాజేసిన వారిపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ధరణి నుంచి భూభారతి వరకు జరిగిన ప్రతి భూ లావాదేవీని ఫాస్ట్‌ట్రాక విధానంలో విచారిస్తున్నామని, అక్రమాలకు పాల్పడిన వారెవరైనా చట్టం ముందు నిలబెట్టడం ఖాయమని హెచ్చరించారు.

హైదరాబాద్,ఆగస్ట్1 (సింగిడి)




## స్వేచ్ఛ అంటే ఇష్టం వచ్చినట్లు చేయడం కాదు

**సమాజం, దేశం పట్ల బాధ్యతలు కూడా ముఖ్యమే**

**చట్టాన్ని గౌరవించడం పౌరుల ప్రాథమిక విధి**

**జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ సంచలన వ్యాఖ్య**

**దోవల్‌కు అమిత్ షా చేతుల మీదుగా తిలక జాతీయ పురస్కారం అందచేత**

2

## కొత్త శిఖరాలకు తెలంగాణ ఆర్థికాభివృద్ధి

తలసరి ఆదాయం రూ.4,18,931కు చేరిక: సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి

2

## సోషల్ మీడియా పాత్ర మరువలేనిది

**ఎన్నో వార్తలు వాటి ద్వారానే వెలుగు చూస్తున్నాయి**

**బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్**



**హైదరాబాద్,ఆగస్ట్1 (సింగిడి):** యువతరం కొత్త తరహాలో దిల్లీలో కదం తొక్కిందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. ప్రధాని మోదీ ఎవరితో పెట్టుకోవద్దో వారితోనే పెట్టుకున్నారని చెప్పారు. వాట్సాప్ అంకుల్స్.. ఇన్‌స్టా పిల్లల్లో ఎవరు గెలిచారో చూశాం. అర్ధరాత్రి ప్రధాని మోదీ ఇన్‌స్టాగ్రామ్‌లో వీడియో పోస్టు చేశారు. సోషల్ మీడియా లేకపోతే జవాబుదారీతనం వచ్చేది కాదు. వచ్చే ఎన్నికల్లో 50 శాతంపైగా జెన్‌జీలు ఓట్లు వేయబోతున్నారు. 18 నుంచి 24 ఏళ్ల మధ్య పిల్లలు పేపర్లు, టీవీలు చూడటం లేదు. నేటి యువత న్యూస్‌ను రీల్స్ రూపంలో చూస్తోందని కేటీఆర్ అన్నారు.

2

## ఎర్రబస్సు రాదన్న చోటకు ఎయిర్ బస్సు వచ్చింది

ఇదీ ఉత్తరాంధ్ర దెబ్బ... అర్థమైందా రాజా

**మోదీజీ వికసిత్ భారత్... సీబీఎన్ విజన్ ప్రతిరూపం భోగాపురం ఎయిర్ పోర్ట్**

**మంత్రి లోకేష్**

2



కొందరు ఎర్రబస్సు రాని ఊరికి విమానాశ్రయం అవసరమా అని అన్నారు. ఉత్తరాంధ్రను తక్కువగా అంచనా వేసి ఇక్కడి ప్రజలను అవమానించిన వాళ్లకి ఈరోజు దిమ్మ తిరిగే సమాధానమే అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవం.

విశాఖపట్నం, ఆగస్టు 1 (సింగిడి)

## భోగాపురం ఎయిర్ పోర్టు..

# ఉత్తరాంధ్ర అభివృద్ధికి కొత్త రన్‌వే




స్వర్ణాంధ్ర విజన్-2047 సాకారానికి కీలకమైన రోజు

**నూతన ప్రాజెక్టులు ఏపీని మరింత ముందుకు తీసుకెళ్తాయి**

**చంద్రబాబు విజన్‌తో ఎపి అభివృద్ధిలో పరుగెడుతోంది**

**12 ఏళ్లలో దేశంలో కొత్తగా 166 విమానాశ్రయాలు నిర్మించాం**

**విమానం ఎక్కాలన్న పేదల కల సాకారం చేస్తున్నాం**

**భోగాపురం ఎయిర్‌పోర్టును ప్రారంభించిన మోడీ**

**పలు అభివృద్ధి పనులకు ప్రధాని మోడీ శ్రీకారం**

2

స్వర్ణాంధ్ర విజన్-2047 సాకారానికి నేడు కీలకమైన రోజు అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. రూ.18 వేల కోట్లతో శనివారం అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టులు ఏపీని మరింత ముందుకు తీసుకెళ్తాయని ఆయన చెప్పుకొచ్చారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో కలిసి ప్రధాని మోదీ ప్రారంభించారు.

విజయనగరం, ఆగస్ట్1 (సింగిడి)

## ఉత్తరాంధ్ర కలలకు రెక్కలు

హేళన చేసిన వారు అడ్రస్ లేకుండా పోయారు

2

**కష్టాల్లో ఉన్న ఎపిని ఆదుకున్న ప్రధాని మోడీ**

**పోలవరం, రైల్వేజోన్, విశాఖ ఉక్కును కాపాడిన ప్రధాని**

**ఉత్తరాంధ్ర దిశ మారబోతోందని చంద్రబాబు వెల్లడి**

## దేశాన్ని వికసిత్ భారత్‌గా నడిపిస్తున్న మోడీ

**భారత్ ప్రగతిపథంలో పయనించడానికి అహర్నిశలు శ్రమ**

**చంద్రబాబు మార్గదర్శకత్వంలో అగ్రగామిగా ఆంధ్రా**

**భోగాపురం సభలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్**

## ఒక్కరోజులో రెండు లక్షలు దాటిన మీసేవ లావాదేవీలు



తొలిసారి రికార్డు స్థాయిలో మీసేవ కార్యకలాపాలు

**దేశంలోనే నెంబర్ వన్‌గా మీసేవ ఆన్‌లైన్ ప్లాట్ ఫార్మ్**

**మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**

**హైదరాబాద్,ఆగస్ట్1 (సింగిడి):** ప్రభుత్వ సేవలు, లావాదేవీలను ఆన్ లైన్ లో ఒకే వేదిక మీద అందిస్తోన్న మీసేవ మరొక రికార్డును నమోదు చేసింది. శుక్రవారం ఒక్క రోజే 2,20,172 లావాదేవీలు నమోదు అయ్యాయి. ఇలా ఒకే రోజు రికార్డు స్థాయిలో మీసేవ కార్యకలాపాలు జరిగాయని ఐటిశాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు వెల్లడించారు.

2

## గోదావరి జలాల్లో తెలంగాణకు నష్టం

**నీళ్లు మళ్లించే ఎపి కుట్రలు వేగమయ్యాయి**

**టీఆర్ఎస్ అధినేత్రి కల్వకుంట్ల కవిత ఆరోపణ**



గోదావరి జలాల విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలంగాణ హక్కులను దెబ్బతీసే ప్రయత్నాలు చేస్తోందని టీఆర్ఎస్ అధినేత్రి కల్వకుంట్ల కవిత ఆరోపించారు. రాష్ట్ర విభజన తర్వాత గోదావరి జలాల్లో తెలంగాణకు దక్కాల్సిన వాటాను అడ్డుకునేలా ఎత్తుగడలు వేస్తోందని విమర్శించారు.

హైదరాబాద్, ఆగస్ట్1 (సింగిడి)

# హైడ్రాపై తగ్గేదేలే!

ఒకవైపు విపక్షాల విమర్శల వర్షం.. మరోవైపు హైకోర్టు తీర్పుతో కలకలం.. అయినా, తగ్గేదే లేదంటూ కాంగ్రెస్ కౌంటర్స్.. కొన్నాళ్లుగా హైడ్రా అండ్ కమిషనర్ రంగనాథ్ చుట్టూ నడుస్తోన్న హైవోల్టేజ్ వార్ ఇది.. అయితే.. హైడ్రా టార్గెట్‌గా విపక్షాలు ఎన్ని విమర్శలుచేసినా.. రంగనాథ్‌ను తొలగించాలని హైకోర్టు ఆదేశించినా.. తగ్గేదే లేదన్న కామెంట్సే.. కాంగ్రెస్ నుంచి, సీఎం రేవంత్ రెడ్డి నుంచి వినిపించాయ్. ఆరు నూరైనా.. నూరుఆరైనా.. హైడ్రా ఆగనే ఆగదని తేల్చిచెప్పిన రేవంత్‌రెడ్డి.. ఇప్పుడు ఒక రేంజ్ ఎలివేషన్ ఇచ్చారు. ఉప్పల్ నల్లచెరువు సాక్షిగా హైడ్రాపై ప్రశంసల వర్షం కురిపించారు సీఎం. చెరువులు పునరుద్ధరించడంలో హైడ్రా కృషిని అభినందించారు. ఉప్పల్ నల్లచెరువు పునరుజ్జీవానికి హైడ్రా అధికారులు, సిబ్బంది అహర్నిశలు శ్రమించారని కొనియాడారు. హైదరాబాద్ CURE పరిధిని క్యూర్ చేసుకుంటూ, మన చెరువులకు జీవం పోస్తూ, భావి తరాలకు జీవంతో నిండిన భవిష్యత్తును హైడ్రా అందిస్తోందన్నారు రేవంత్‌రెడ్డి. హైదరాబాద్‌లో చెరువుల పునరుజ్జీవంపై సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టిన రేవంత్‌రెడ్డి.. ఉప్పల్ నల్లచెరువును ప్రత్యేకంగా ప్రస్తావించారు. నాడు-నేడు పేరుతో ఒక వీడియోను పోస్ట్‌చేశారు. ఉప్పల్ నల్లచెరువు.. గతంలో ఎలా ఉండేదో.. హైడ్రా ఆపరేషన్ తర్వాత ఇప్పుడెలా ఉందో తెలియజేస్తూ వీడియో పెట్టారు. రేవంత్ పెట్టిన ఈ పోస్ట్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. గతంలో మురుగునీటితో కళావిహీనంగా కనిపించిన నల్లచెరువును 20 కోట్ల రూపాయల వ్యయంతో సుందరంగా తీర్చిదిద్దింది హైడ్రా. చెరువు శిఖంలో ఆక్రమణలను తొలగించి.. పర్యాటక కేంద్రంగా అభివృద్ధిచేసింది. వరదనీరు సులభంగా చెరువులోకి చేరేలా రెండు ఇన్‌లెట్లు.. మురుగునీరు కలవకుండా ప్రత్యేక డైవర్షన్ కాలువ నిర్మాణాలు చేపట్టారు. చెరువు పూర్తిగా నిండి నీటిమట్టం ప్రమాదకరస్థాయికి చేరితే.. ఔట్‌ఫ్లో కోసం ఔట్‌లెట్లు నిర్మించారు. చెరువు ఔట్‌ఫ్లో ఈజీగా మూసీలో కలిసేలా ఏర్పాటుచేయడంతో ఉప్పల్ ప్రాంతంలో వరద ముప్పు కూడా గణనీయంగా తగ్గించారు. హైడ్రా ఆపరేషన్ తర్వాత కొత్తరూపు సంతరించుకున్న ఉప్పల్ నల్లచెరువు.. ఇటీవల కురిసిన వర్షాలతో నిండుకుండను తలపిస్తోంది. దాంతో, చెరువుల పునరుజ్జీవం, హైడ్రాను అభినందిస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు సీఎం రేవంత్. చెరువులను పరిరక్షించడం అంటే కేవలం నీటి వనరులను కాపాడటం మాత్రమే కాదు.. భావి తరాల భవిష్యత్తును భద్రపరచడమన్నారు సీఎం రేవంత్. చెరువుల పునరుజ్జీవంతో రూపురేఖలు మార్చుకుంటున్న హైదరాబాద్‌ను చూస్తుంటే తనకెంతో సంతృప్తినిచ్చిందన్నారు. ఇక ముందు కూడా ప్రతి చెరువును కాపాడుతూ... ప్రతి అంగుళం ప్రజా ఆస్తిని సంరక్షిస్తూ ముందుకు సాగుతామన్నారు సీఎం రేవంత్. అయితే, హైకోర్టు తీర్పుతో విమర్శల దాడి పెరిగిన వేళ.. హైడ్రాను ఆకాశానికెత్తుతూ రేవంత్‌రెడ్డి పోస్ట్ పెట్టడం ఇప్పుడు చర్చనీయాంశమవుతోంది.

# స్వేచ్ఛ అంటే ఇష్టం వచ్చినట్లు చేయడం కాదు

**సమాజం, దేశం పట్ల బాధ్యతలు కూడా ముఖ్యమే**

**చట్టాన్ని గౌరవించడం పౌరుల ప్రాథమిక విధి**

**జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ సంచలన వ్యాఖ్య**

**దోవల్‌కు అమిత్ షా చేతుల మీదుగా తిలక జాతీయ పురస్కారం అందచేత**

**ముంబై,ఆగస్ట్1 (సింగిడి):**

ఇటీవల దేశంలో యువత చేపట్టిన నిరసనలపై జాతీయ భద్రతా సలహాదారు, ఇండియన్ జేమ్స్ బాండ్ అజిత్ దోవల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. స్వేచ్ఛ అంటే ఇష్టమొచ్చింది చేయడం కాదని యువతకు చురకలటించారు. స్వేచ్ఛతో పాటు సమాజం, దేశం పట్ల బాధ్యతలు కూడా ఉంటాయని యువత గుర్తుంచుకోవాలని హితవు పలికారు. స్వేచ్ఛ, నిరసన తెలిపే హక్కు చట్టబద్ధమైన పరిధిలోనే ఉండాలని నొక్కి చెప్పారు. ప్రజాస్వామ్యంలో శాంతిభద్రతలను కాపాడటం, చట్టాన్ని గౌరవించడం పౌరుల ప్రాథమిక విధి అని గుర్తు చేశారు. స్వేచ్ఛను ఇష్టానుసారంగా ఏమైనా చేసే అనియంత్రిత హక్కుగా భావించవద్దని యువతను హెచ్చరించారు. దేశ భద్రత, ఇంటెలిజెన్స్ రంగాలలో చేసిన అసమాన సేవలకు గాను అజిత్ దోవల్ ప్రతిష్టాత్మక లోకమాన్య తిలక జాతీయ పురస్కారానికి ఎంపికయ్యారు. ఈ మేరకు శనివారం మహారాష్ట్రలోని పుణెలో జరిగిన అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమంలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా చేతుల మీదుగా దోవల్ ఈ అవార్డు అందుకున్నారు. స్వాతంత్ర్య సమరయోధుడు లోకమాన్య బాలగంగాధర్ తిలక 106వ వర్ధంతి సందర్భంగా లోకమాన్య తిలక స్మారక ట్రస్ట్ ఈ పురస్కారాన్ని అందజేసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వాతంత్ర్య పోరాట సమయంలో ఉద్యమకారులు చేసిన త్యాగాలను యువ భారతీయులు స్మరించుకోవాలని సూచించారు. భారతదేశ జాతీయ చైతన్యాన్ని తీర్చిదిద్దడంలో తిలక పోషించిన పాత్ర.. ఆయన జీవితం నుంచి యువతరం స్ఫూర్తి పొందాలని కోరారు. నీట్ యూజీ 2026 క్వశ్చన్ పేపర్ లీకేజీకి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా యువత పెద్ద ఎత్తున నిరసనలు తెలిపిన విషయం తెలిసిందే. నీట్ పేపర్ లీకకు నైతిక బాధ్యత వహిస్తూ అప్పటి కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కాక్రోచ్ జనతా పార్టీ చలో పార్లమెంట్‌కు పిలుపునిచ్చింది. అఅయితే, ఈ చలో పార్లమెంట్ కార్యక్రమం తీవ్ర హింసాత్మకంగా మారింది. యువత నిరసనలను అణిచివేసేందుకు పోలీసులు దమనకాండ కొనసాగించారు. యువతపై లాఠీచార్జ్ చేయడంతో పాటు టియర్ గ్యాస్, పెలెట్ గన్స్ ఉపయోగించారు. కొన్ని చోట్ల పోలీసుల బలప్రయోగంపై యువత తిరగబడ్డారు. దీంతో సీజేపీ తలపెట్టిన చలో పార్లమెంట్ తీవ్ర హింసాత్మకంగా మారింది. విద్యార్థులపై పోలీసుల బలప్రయోగంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. ప్రతిపక్షాలు కూడా విద్యార్థుల దాడిని తీవ్రంగా ఖండించాయి. యువత, ప్రతిపక్షాల నుంచి ఒత్తిడి పెరగడంతో ధర్మేంద్ర ప్రధాన్ విద్యాశాఖ మంత్రి పదవికి రాజీనామా చేశారు. ఆయన స్థానంలో మరో కేంద్రమంత్రి ప్రహ్లోద్ జోషి తాత్కాలికంగా విద్యాశాఖ బాధ్యతలు చేపట్టారు.

# ఎర్రబస్సు రాదన్న చోటకు ఎయిర్ బస్సు వచ్చింది

ఎర్రబస్సు రాదు అన్న చోటకి ఎయిర్ పోర్ట్ వచ్చింది. ఎర్రబస్సు రాదు అన్నచోటకి ఎయిర్ బస్ వచ్చింది. ఎర్రబస్సు రాదు అన్న చోటకి ఏకంగా మన నమో వచ్చారు. ఇదీ ఉత్తరాంధ్ర దెబ్బ అర్థమైందా రాజా..' అంటూ రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఉత్తేజభరితంగా ప్రసంగించారు. భోగాపురం అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవ సభలో ప్రధాని నరేంద్ర మోదీజీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తో కలసి మంత్రి లోకేష్ పాల్గొన్నారు. ఉత్తరాంధ్ర కలలకు రెక్కలిచ్చిన నమోఎయిర్ పోర్టు ఆవరణలో ఏర్పాటుచేసిన సభలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ... స్వాతంత్యం కోసం పోరాడిన మహావీరుడు అల్లూరి సీతా రామరాజు గారు నడయాడిన గొప్ప నేల ఉత్తరాంధ్ర. ఈ రోజు నుంచి ఈ నేల చరిత్ర, పౌరుషం గురించి ప్రపంచం మొత్తం మాట్లాడుతుంది. ఈ రోజు కేవలం ఒక ఎయిర్ పోర్ట్ ప్రారంభం మాత్రమే కాదు. మన నమో గారి వికసిత్ భారత్, మన సీబీఎన్ గారి విజన్ కలిసిన రోజు. ఉత్తరాంధ్ర భవిష్యత్తు మారే రోజు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో దూసుకెళ్లే రోజు. ఈనేలపై స్వాతంత్యం కోసం పోరాడింది అల్లూరి సీతారామ రాజు గారు అయితే ఉత్తరాంధ్ర కలలకు రెక్కలు ఇచ్చింది మన నమో. రైతుల త్యాగం, కార్మిక కష్టం, మన సీబీఎన్ విజన్‌కు ప్రతిరూపం ఈ విమానాశ్రయం. అల్లూరి సీతా రామరాజు గారికి ఉన్న పట్టుదల, పౌరుషం, దేశ భక్తి నాకు మన నమోలో కనిపిస్తుంది. నమో అంటే ధైర్యం, నమో అంటే విశ్వాసం, నమో అంటే సురక్షిత భారత్. నమో అంటే శత్రువు గుండెల్లో భయం, అభివృద్ధి, పేదల సంక్షేమం, భవిష్యత్తుకు భరోసా కోరుకునే వారికి ఒకే ఒక సమాధానం నమో.

## సోషల్ మీడియా పాత్ర మరువలేనిది

తెలంగాణలోనే ఎన్నో సందర్భాల్లో వార్తను వార్తలా రాయలేని పరిస్థితి లేదా.. ఒక అమ్మాయి మీద లైంగిక దాడి జరిగింది.. కేంద్ర మంత్రి కుమారుడు ఈ దుర్మార్గమైన పని చేశాడని ఆ అమ్మాయి తల్లీదండ్రులు వచ్చి ఫిర్యాదు చేస్తే వారం రోజులు ఏ మీడియా రిపోర్ట్ చేసింది.. సోషల్ మీడియానే లేకపోతే ఆ అమ్మాయికి న్యాయం జరిగే పరిస్థితి ఉందా.. అని కేటీఆర్ ప్రశ్నించారు. నవతెలంగాణ దినపత్రిక 11వ వార్షికోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లో బాగ్ లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్న సెమినార్‌లో 'రాజ్యాంగం ప్రజాస్వామ్యం పత్రికా స్వేచ్ఛ' అంశంపై కేటీఆర్ ప్రసంగించారు. లగచర్లలో గిరిజనుల మీద అకృత్యాలు జరిగితే ఏ మీడియా రాసింది.. నేను ఈ మాట అంటున్నందుకు దయచేసి ఎవరూ ఏం అనుకోవద్దు.. వాస్తవాలు చెబితే చేదుగానే ఉంటాయి. ఈ రోజున్న పరిస్థితుల్లో డైరెక్టుగా శాసనసభలో, బయట ప్రభుత్వంలో ఉన్న పెద్దలు జర్నలిస్టుల పట్ల అసహనం వ్యక్తం చేస్తే కూడా ఏ మీడియా ప్రశ్నించింది..

# పెట్టుబడులు లక్ష్యంగా సీఎం విదేశీ టూర్

అయితే ఆయా దేశాల్లోని కంపెనీల ప్రతినిధులు, అపాయింట్‌మెంట్‌ల నేపథ్యంలో సీఎం టూర్ షెడ్యూల్ ఆగష్టు 20-23 తేదీల మధ్య ఉండవచ్చని కూడా అధికార వర్గాల ద్వారా తెలిసింది. ఈ పర్యటనలో ప్రపంచ ప్రఖ్యాత కంపెనీల ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు, పెట్టుబడి సంస్థలు, ప్రవాస భారతీయులతో సీఎం సమావేశాలు నిర్వహించనున్నారు. ఐటీ, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, డేటా సెంటర్లు, సెమీ కండక్టర్లు, ఎలక్ట్రానిక్స్ తయారీ, లైఫ్ సైన్సెస్, ఫార్మా, గ్రీన్ ఎనర్జీ, ఏరోస్పేస్, డిఫెన్స్ తయారీ రంగాల్లో పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా సీఎం టూర్ ఉండొచ్చని సమాచారం. అమెరికాలో చిప్ తయారీ, క్లౌడ్ కంప్యూటింగ్, ఏఐ కంపెనీలతో, లండన్‌లో గ్లోబల్ ఫైనాన్షియల్ ఇన్వెస్టర్లు, విద్యా సంస్థల ప్రతినిధులతో చర్చలు జరిపే అవకాశం ఉంది. అలాగే గతంలో విదేశీ పర్యటనల సంద ర్భంగా పలు అంతర్జాతీయ సంస్థలతో తెలంగాణ ప్రభుత్వం అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్న నేపథ్యంలో.. ఆయా కంపెనీల ప్రతినిధులతోనూ రేవంత్ భేటీ అయ్యే అవకాశాలున్నాయి. చట్టసభల్లోకి ప్రవేశించే వయసును 21కి తగ్గించాలని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపుతామని ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ అంశంపై తీర్మానం చేసేందుకు ఆగష్టు 17-18 తేదీల్లో ఒక రోజు ప్రత్యేక అసెంబ్లీ సెషన్ నిర్వహించాలని ప్రాథమికంగా నిర్ణయించినట్టు తెలిసింది. ఇక వర్షాకాల సమావేశాలను సెప్టెంబరు మూడో వారంలో వారంపాటు నిర్వహించే అవకాశం ఉందని సమాచారం. ఆగస్టులో సీఎం విదేశీ పర్యటనకు ప్రాథమిక షెడ్యూల్ ఖరారైన నేపథ్యంలో.. సెప్టెంబరు రెండో వారం వరకు ఆయన తిరిగి రాష్ట్రానికి వస్తారని, మూడో వారంలో అసెంబ్లీ సమావేశాలు ఉంటాయనే చర్చ సచివాలయంలో జరుగుతోంది.

# పోలీస్ కొలువులకు 'వయో'వరమివ్వండి

**ప్రస్తుత నిబంధనలు..**

తెలంగాణ ప్రభుత్వం జీఓ 87 ద్వారా యూనిఫామ్ ఉద్యోగాలకు ఐదేళ్ల అదనపు వయో సడలింపు ఇచ్చినట్లు అభ్యర్థులు పేర్కొంటున్నారు. ఈ ప్రకారం ఓపెన్ కేటగిరీ, జనరల్, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు 18 నుంచి 27 సంవత్సరాల వరకు, బీసీ, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు 18 నుంచి 32 సంవత్సరాల వరకు వయోపరిమితి ఉన్నట్లు చెబుతున్నారు. ఒకవేళ ప్రభుత్వం ప్రస్తుత ఐదేళ్ల అదనపు సడలింపును తొమ్మిదేళ్లకు పెంచుతూ ప్రత్యేక సవరణ జీఓ తీసుకొస్తే, ఓసీ అభ్యర్థుల గరిష్ఠ వయస్సు 27 నుంచి 31 సంవత్సరాలకు, బీసీ, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థుల గరిష్ట వయస్సు 32 నుంచి 36 సంవత్సరాలకు పెరిగే అవకాశం ఉంటుంది. అయితే ఇది ప్రస్తుతం అమల్లో ఉన్న నిబంధన కాదు.. ప్రభుత్వం సవరణ చేస్తే ఏర్పడే అవకాశం మాత్రమే.

**ప్రభుత్వ నిర్ణయంపైనే తదుపరి అడుగు**

పోలీస్ అభ్యర్థుల వాదన ప్రకారం.. నోటిఫికేషన్ల జాప్యం, కరోనా కాలంలో జరిగిన నష్టం, ఇతర ప్రభుత్వ ఉద్యోగాలకు ఇచ్చిన వయో సడలింపులను పరిగణనలోకి తీసుకుని పోలీస్ నియామకాలకు కూడా ప్రత్యేక అదనపు వెసులుబాటు కల్పించాలి. కానిస్టేబుల్‌కు 36, ఎస్ఐకి 37 సంవత్సరాల గరిష్ఠ వయోపరిమితి, కట్‌ఆఫ్ తేదీ మార్పు వంటి డిమాండ్లపై ప్రభుత్వం తీసుకునే నిర్ణయమే కీలకం. ప్రస్తుతం ఇవన్నీ అభ్యర్థుల డిమాండ్ల దశలోనే ఉండగా, ప్రభుత్వం నుంచి వచ్చే అధికారిక నిర్ణయంపైనే తదుపరి పరిణామాలు ఆధారపడి ఉంటాయి.

# ధరణి అక్రమాలపై ఉక్కుపాదం

ధరణి పోర్టల్‌ను అడ్డుగా చేసుకుని భారీ స్థాయిలో భూ అక్రమాలు, అక్రమ మ్యుటేషన్లు, ప్రభుత్వ భూముల బదిలీలు జరిగాయని అన్నారు. ప్రస్తుతం ప్రతి వ్యవహారాన్ని ఆధారాలతో సహా పరిశీలిస్తున్నామని, నిజాలను ప్రజల ముందుంచుతామని తెలిపారు. అంతేగాక ఎవరి హయాంలో ఎంత భూమి నిషేధిత జాబితాలో చేరిందో తేలుస్తామన్నారు. తాము అధికారంలోకి వచ్చినప్పుడు నిషేధిత జాబితాలో ఎంత భూమి ఉంది ఆ భూములను ఎవరు, ఎప్పుడు, ఏ కారణాలతో చేర్చారు తర్వాత ఎందుకు తొలగించారు అనే ప్రతి అంశంపై సమగ్ర విచారణ జరుగుతోందన్నారు. ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను కూడా అదే స్థాయిలో పరిశీలిస్తున్నామని స్పష్టం చేశారు.కొత్తగా ఒక్క సెంటు భూమి కూడా నిషేధిత జాబితాలో చేర్చలేదు. ప్రస్తుత ప్రభుత్వం కొత్తగా అంగుళం భూమిని కూడా నిషేధిత జాబితాలో చేర్చలేదని మంత్రి స్పష్టం చేశారు. హైకోర్టు ఆదేశాల మేరకు ధరణి పోర్టల్‌లో ఉన్న జాబితానే కోర్టుకు సమర్పించామని, వివాదాలు లేని ప్రైవేట్ ఆస్తులు లేదా ప్లాట్లను ప్రభుత్వం నిషేధిత జాబితాలో చేర్చిందన్న ప్రచారం పూర్తిగా అసత్యమని పేర్కొన్నారు. రాష్ట్రంలో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపాలనే లక్ష్యంతో ప్రభుత్వం రీసర్వే చేపట్టిందని తెలిపారు. ఇప్పటికే 276 గ్రామాల్లో సర్వే పూర్తైందని, ప్రతి సర్వే నంబర్‌కు ఆధార్ తరహాలో ప్రత్యేక భూధార్ నంబర్ కేటాయిస్తామని చెప్పారు. ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని, కేవలం రెండు శాతం మాత్రమే అభ్యంతరాలు వచ్చాయని వివరించారు. రాష్ట్రంలో సుమారు 85 వేల ఎకరాల అసైన్డ్ భూములు ఉన్నాయని, వాటి విషయంలో సమగ్ర విధాన నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అన్ని కోణాల్లో ప్రభుత్వం చర్చిస్తోందని తెలిపారు. ప్రభుత్వ భూముల పరిరక్షణలో ఎలాంటి రాజీ ఉండదని, ఎవరికీ అనుకూలంగా లేదా వ్యతిరేకంగా వ్యవహరించే ప్రశ్నే లేదని మంత్రి స్పష్టం చేశారు. నిబంధనల ప్రకారమే ప్రతి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. క్యూర్ పరిధిలో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ టవర్స్ను చూసి బీఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేక విమర్శలు చేస్తున్నారని మంత్రి విమర్శించారు. కొల్లూరులో గత ప్రభుత్వం నిర్మించిన 2బీహెచ్‌కే ఇళ్లలో వర్షం వస్తే నీళ్లు కారుతున్నాయని మీడియా దృష్టికి వచ్చిన విషయాన్ని ప్రస్తావిస్తూ, అది గత ప్రభుత్వ నాణ్యతకు నిదర్శనమని ఎద్దేవా చేశారు. అయినప్పటికీ ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఆ ఇళ్లను కూడా మరమ్మతులు చేయిస్తామని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లకు కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోయినా, లబ్ధిదారులు ఇబ్బంది పడకుండా రాష్ట్ర ప్రభుత్వమే ౖ నైల్ బిల్లులు చెల్లిస్తుందని మంత్రి ప్రకటించారు. భూముల మార్కెట్ విలువల సవరణ తర్వాత ప్రభుత్వం అంచనా వేసిన దానికంటే 10 నుంచి 20 శాతం వరకు అధిక ఆదాయం వచ్చిందని మంత్రి తెలిపారు. స్టాంప్స్ / రిజిస్ట్రేషన్స్ శాఖ ఆదాయం కూడా గణనీయంగా పెరిగిందన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు వార్షిక ఆదాయం సుమారు రూ.13 వేల కోట్లు ఉండగా, గత ఏడాది అది రూ.15 వేల కోట్లకు చేరిందని, ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.18 వేల కోట్లకు చేరుకునే అవకాశం ఉందని వెల్లడించారు. రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ల సంఖ్య కూడా గణనీయంగా పెరిగిందని మంత్రి

## క్షమాపణలు కాదు... కేసుల ఎత్తివేతపై మాట్లాడండి

ఇటీవల ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరిగిన విద్యార్థుల నిరసనల్లో, కొందరు ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వీడియోలు వైరల్ అయ్యాయి. ఈ ఘటనపై ప్రధాని స్పందిస్తూ, ఇన్‌స్టాగ్రామ్‌లో వీడియో విడుదల చేశారు. తనను, తన తల్లిని దూషించిన వారిని తాను క్షమిస్తున్నానని, వారిని శిక్షించడం కంటే సరైన మార్గంలో నడిపించడం సమాజ బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. వీడియోపై స్పందించిన అభిజీత్ దిప్కే, 'క్షమించామని చెప్పడం సరిపోదు. విద్యార్థులపై నమోదైన కేసులను కూడా ఎత్తివేస్తారా' అని ప్రశ్నించారు. అలాగే ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి ఒక కెమెరామెన్‌పై అనుచిత పదజాలం ఉపయోగించిన వీడియోను ప్రస్తావిస్తూ, 'ఈ దేశంలో రెండు రకాల చట్టాలా యువతకు ఒకటి, అధికార పార్టీకి మరొకటా' అని విమర్శించారు. కాగా, ప్రధానమంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఆరోపణలతో నోయిడాకు చెందిన ఓ బాలికపై కేసు నమోదైంది. తాజాగా ఆమె వీడియో విడుదల చేసి దేశ ప్రజలకు, ప్రధానమంత్రికి క్షమాపణలు చెప్పింది. తాను చేసిన వ్యాఖ్యలపై పశ్చాత్తాపం వ్యక్తం చేసింది. కాగా, నిరసనలో పాల్గొన్న విద్యార్థులపై నమోదైన కేసుల విషయంలో ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనే అంశంపై ఆసక్తి నెలకొంది.

## ఒక్కరోజులో రెండు లక్షలు దాటిన మీసేవ లావాదేవీలు

మీసేవ డిజిటల్ ప్లాట్ ఫామ్ ను మరింతగా అభివృద్ధి చేయటం, సేవలను విస్తృతపరచటం, ఆమేరకు ప్రజల వాడకాన్ని ప్రోత్సహించటంలో ప్రజాప్రభుత్వం చొరవచూపిస్తోంది. దీంతో కొత్త రికార్డులు నమోదవుతున్నాయి. రాష్ట్ర పౌరులకు వేగంగా, పారదర్శకమైన, సమర్థవంతమైన సేవలను అందించేందుకు మీసేవ వేదికను ప్రభుత్వం నిరంతరం బలోపేతం చేస్తోందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఒక్క రోజులో రికార్డు స్థాయిలో ఎలాంటి అవాంతరాలు లేని లావాదేవీల ద్వారా దేశంలోనే నెంబర్ వన్ గవర్నమెంట్ ఆన్ లైన్ ప్లాట్ ఫార్మ్ గా మీ సేవ నిలిచిందని మంత్రి అన్నారు. రోజు సరాసరి 70 నుంచి 80 వేల కార్యకలాపాలు మీసేవ ద్వారా నమోదవుతాయి. శుక్రవారం ఒకే రోజులో 2.20 లక్షలకు పైగా లావాదేవీలు నమోదయ్యాయి. వీటిల్లో ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన ఫ్యామిలీ కార్డు, రవాణాశాఖ, ఆదాయ ధృవీకరణ పత్రాల అప్లికేషన్లు మొదటి మూడు స్థానాల్లో నిలిచాయి. ఘనత తెలంగాణ ప్రభుత్వ డిజిటల్ సేవల వ్యవస్థపై ప్రజల్లో నెలకొన్న విశ్వాసానికి నిదర్శనంగా నిలిచిందని మంత్రి ప్రకటించారు. పనితీరును మెరుగుపరచడం, సేవల లభ్యతను విస్తరించడం, కొత్త పౌర సేవలను అందుబాటులోకి తీసుకురావడం, సాంకేతిక, మౌలిక వసతులను బలోపేతం చేయడం లాంటి చర్యల ఫలితంగానే ఈ మైలురాయి సాధ్యమైందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మీసేవ కేంద్రాల ద్వారా ఎలాంటి అంతరాయం లేకుండా

## ఉత్తరాంధ్ర కలలకు రెక్కలు

**విజయనగరం,ఆగస్ట్1 (సింగిడి):**

భోగాపురం ఎయిర్‌పోర్టు ప్రారంభంతో ఉత్తరాంధ్ర కలలకు రెక్కలొచ్చాయని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. కష్టాల్లో ఉన్న ఏపీకి ప్రధాని మోదీ ఆక్సిజన్ ఇచ్చారని కొనియాడారు. రాజధాని అమరావతికి నిధులు ఇచ్చి ప్రధాని అండగా నిలిచారని ఉద్ఘాటించారు. పోలవరం, రైల్వేజోన్, విశాఖ ఉక్కును మోదీ కాపాడారని ప్రశంసించారు. ఎయిర్‌పోర్ట్‌కు భూములు ఇచ్చిన రైతులకు పాదాభివందనాలు చేస్తున్నానని పేర్కొన్నారు. ఏపీని పునర్‌నిర్మాణం చేస్తామని హామీ ఇచ్చామని.. చేస్తున్నామని స్పష్టం చేశారు. భోగాపురం ఎయిర్‌పోర్టును ప్రధాని మోదీ ప్రారంభించిన కార్యక్రమంలో పాల్గొని సీఎం చంద్రబాబు ప్రసంగించారు. ఈ ప్రాంతానికి ఎర్రబస్సు కూడా రాదని కొందరు హేళన చేశారని సీఎం విమర్శించారు. అవహేళన చేసినవారు అడ్రస్ లేకుండా పోయారని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఉత్తరాంధ్రలో సరికొత్త చరిత్రకు నాంది పలికామని ఉద్ఘాటించారు. గూగుల్, స్టీల్ కంపెనీలతో పాటు చాలా సంస్థలు వచ్చాయని వివరించారు. ఉత్తరాంధ్ర దశ, దిశ మారబోతున్నాయని వెల్లడించారు. రెండేళ్ల క్రితం విధ్వంసమైన రాష్ట్రాన్ని చూశామని పేర్కొన్నారు. ప్రధాని మోదీ సహకారంతో ఉత్తరాంధ్రలో 189 ప్రాజెక్టులకు పెట్టుబడులు రాబోతున్నాయని వివరించారు. ఉత్తరాంధ్రలో అన్నిరకాల వనరులు ఉన్నాయని వెల్లడించారు. ఉత్తరాంధ్ర నుంచి వలసలు తగ్గుతాయని అభిప్రాయపడ్డారు. ఇక్కడికే ఇతర ప్రాంతాల నుంచి వలస వచ్చేలా చేస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. దేశాన్ని మోదీ 12 ఏళ్లుగా సమర్థంగా నడిపిస్తున్నారని సీఎం కొనియాడారు. దేశాన్ని డిజిటల్ ఇండియాగా మార్చే ఘనత మోదీదేనని ప్రశంసల వర్షం కురిపించారు. సౌరశక్తి, గ్రీన్ హైడ్రోజన్ ద్వారా కాలుష్యం తగ్గిస్తున్నారని తెలిపారు. దేశంలో తీవ్రవాదం, నక్సలిజం లేకుండా చేశారని చెప్పుకొచ్చారు. ప్రధాని మోదీ నాయకత్వంలో దేశం సుభిక్షంగా ఉందని వెల్లడించారు. మోదీ లాంటి నేతను తన రాజకీయ జీవితంలోనే చూడలేదని అన్నారు. నేషన్ ఫస్ట్ అనే ప్రధానిని తొలిసారి చూస్తున్నామని చెప్పారు. 2047లోగా ప్రపంచంలోనే నెంబర్‌వన్‌గా భారత్ ఉందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ఏర్పాటుతో ఉత్తరాంధ్ర కొత్త చరిత్రకు నాంది పలికిందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఉత్తరాంధ్ర శక్తికి నిదర్శనం ఈ ఎయిర్‌పోర్టు. భూములిచ్చిన రైతులకు పాదాభివందనం చేస్తున్నా. ఉత్తరాంధ్ర వాసి జీఎమ్మార్ ఈ ఎయిర్‌పోర్టు నిర్మించారు. తొలి అడుగు వేసిన అశోకగేజపతిరాజు, నిర్మాణం పూర్తిచేసే బాధ్యత తీసుకున్న రామ్మోహన్ ఇక్కడి వారే. భోగాపురం ఎయిర్‌పోర్టుకు నాడు కొబ్బరికాయ కొట్టింది మనమే.. నేడు గుమ్మడికాయ కొట్టింది మనమే. ఈ విమానాశ్రయంతో ఈ ప్రాంతం దశ, దిశ మారతాయి. ఉత్తరాంధ్రకు గూగుల్, స్టీల్ కంపెనీతో పాటు చాలా సంస్థలు వచ్చాయి. రెండేళ్ల క్రితం విధ్వంసమైన రాష్ట్రాన చూశాం.

## భోగాపురం ఎయిర్ పోర్టు.. ఉత్తరాంధ్ర అభివృద్ధికి కొత్త రన్‌వే

అనంతరం జరిగిన భారీ బహిరంగ సభలో మోదీ మాట్లాడుతూ.. 'ఈ నూతన ప్రాజెక్టులు ఏపీని మరింత ముందుకు తీసుకెళ్తాయన్నారు. కొత్త ప్రాజెక్టులు ఎయిర్, రోడ్ కనెక్టివిటీని పెంపొందిస్తాయి. సింహాచలం అప్పన్న, పైడితల్లి అమ్మవారికి ప్రణామాలు చేస్తున్నా. 13 వేల మంది గిరిజన మహిళల నృత్యం అద్భుతంగా ఉంది. అభివృద్ధితోపాటు థింసా నృత్యంలోనూ సరికొత్త చరిత్ర సృష్టించారు. ఇది చంద్రబాబు విజన్‌కు మరో సాక్ష్యం' అని పేర్కొన్నారు. విమానాశ్రయాన్ని ప్రారంభించి జాతికి అంకితం చేశారు. గిరిజన సంప్రదాయ నృత్యం థింసాను చూసి మధురానుభూతికి లోనయ్యా. అభివృద్ధిలో రికార్డులతో పాటు థింసా నృత్యం కూడా రికార్డు సృష్టించింది. ఒకేసారి 13వేల మంది గిరిజన మహిళల నృత్యం నిజంగా అద్భుతం. చంద్రబాబు విజన్‌కు హృదయపూర్వక అభినందనలు. భోగాపురం ఎయిర్ పోర్టు.. ఉత్తరాంధ్ర అభివృద్ధికి కొత్త రన్‌వేగా పనిచేస్తుంది. ఈ ఎయిర్‌పోర్టు.. ఆంధ్రా యువత ఉజ్వల భవిష్యత్తుకు కొత్త లాంచ్‌పాడ్‌లా పనిచేస్తుంది. గతంలో ఎక్కడ విమానాశ్రయం నిర్మించినా ఒక్క కుటుంబం పేర్లే ఉండేవి. అయోధ్యలో ఎయిరపోర్టుకు వాల్మీకి పేరు, పంజాబ్‌లో సంత్ రవిదాస్ పేరు పెట్టాం. భోగాపురం ఎయిర్‌పోర్టుకు అల్లూరి సీతారామరాజు పేరు పెట్టాం. 2014కు ముందు మన దేశంలో 74 విమానాశ్రయాలే ఉండేవి. మేం వచ్చాక 12 ఏళ్లలో 166 విమానాశ్రయాలు వచ్చాయి. సామాన్యులకు కూడా విమాన ప్రయాణాన్ని చేరువ చేశాం. విమానం ఎక్కాలన్న పేద, మధ్యతరగతి కలలు సాకారం చేశాం. తమ ప్రాంతం నుంచే విమానం ఎక్కేలా కొత్త అనుభూతి తీసుకొస్తున్నాం. ఉడాన్ ద్వారా దేశ విమానయానరంగంలో పెనుమార్పులు వచ్చాయి.దేశంలో బ్లూ ఎకానమీ అభివృద్ధి చేస్తున్నాం. విశాఖపట్నం నుంచి కృష్ణపట్నం వరకు పాత పోర్టులు అభివృద్ధి చేస్తున్నాం. మూలపేట, రామాయపట్నంలో కొత్త పోర్టులు నిర్మిస్తున్నాం. పోర్టుల అభివృద్ధితో పాటు హైవే ఎక్స్‌ప్రెస్‌లు సరికొత్త వేగాన్ని అందిస్తున్నాయి. ఏపీలో రూ.లక్ష కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టుల పనులు జరుగుతున్నాయి. ఈ రాష్ట్ర ప్రజలు ఎప్పుడూ భవిష్యత్తు వైపు చూస్తారు. సాఫ్ట్‌వేర్, ఐటీ సెక్టార్‌లో తెలుగు వాళ్లకు మంచి పేరుంది. దేశ, విదేశాల్లో తెలుగు వాళ్లు తమ సత్తా చాటుతున్నారు. ప్రతిభావంతులైన యువత సామర్థ్యం దేశానికి ఉపయోగపడాలి. చంద్రబాబు సారథ్యంలో మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌గా ఏపీ మారుతోంది. ప్రపంచంలో అనేక ప్రముఖ కంపెనీల పెట్టుబడులు రాష్ట్రానికి వస్తున్నాయి. ఏపీలో గ్రోత్ ఎకో సిస్టం నిర్మిస్తున్నాం. సెమీకండక్టర్, డేటా సెంటర్ రంగాల్లో వేగంగా పనులు జరుగుతున్నాయి. కేంద్రం.. నక్కపల్లిలో భారీ ఫార్మా కంపెనీ నిర్మిస్తోంది. డబుల్ ఇంజిన్ సర్కార్ వల్లే డబుల్ స్పీడ్‌తో ఏపీ అభివృద్ధి' అని మోదీ తెలిపారు. అనంతరం పలు ప్రాజెక్టులకు ప్రధాని శ్రీకారం చుట్టారు. రూ.17,912 కోట్ల అభివృద్ధి ప్రాజెక్టులను ప్రధాని మోదీ వర్చువల్‌గా ప్రారంభించారు. రూ.4,727 కోట్లతో భోగాపురం ఎయిర్‌పోర్ట్ నిర్మించారు. విశాఖపట్నం తర్లువాడలో సెమీకండక్టర్ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. సెమీకండక్టర్ ప్యాకేజింగ్, టెస్టింగ్

## కొత్త శిఖరాలకు తెలంగాణ ఆర్థికాభివృద్ధి

**తలసరి ఆదాయం రూ.4,18,931కు చేరిక**

**సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి**

**హైదరాబాద్,ఆగస్ట్1 (సింగిడి):**

తెలంగాణ ఆర్థికాభివృద్ధి కొత్త శిఖరాలను అధిరోహిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర తలసరి ఆదాయం రూ.4,18,931కు చేరిందని, గతేడాదితో పోలిస్తే రూ.38,900 పెరిగిందని ఆయన వెల్లడించారు. ఒకే ఏడాదిలో 10.23 శాతం వృద్ధి నమోదు చేయడం తెలంగాణ ఆర్థిక వృద్ధికి నిదర్శనమని అన్నారు. దేశంలో అత్యుత్తమ పనితీరు కనబరిచిన రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటిగా నిలిచిందని పేర్కొంటూ.. పెట్టుబడుల ఆకర్షణ, ఉపాధి కల్పన, పరిశ్రమల అభివృద్ధి, ఆర్థిక వృద్ధి కారణంగానే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని తెలిపారు. విధానపరమైన పాలన, పారదర్శక నిర్ణయాలు, పెట్టుబడులకు అనుకూల వాతావరణం వల్ల తెలంగాణ అభివృద్ధి వేగంగా సాగుతోందని రేవంత్ రెడ్డి అన్నారు. ఈ అభివృద్ధి ఫలాలు ముఖ్యంగా మహిళలు, రైతులు, యువతకు చేరుతున్నాయని ఆయన పేర్కొన్నారు. గత దశాబ్దంలో నెలకొన్న నిరాశను తొలగించి ప్రజల్లో కొత్త ఆశావాదాన్ని నింపామని, తెలంగాణను దేశంలో అభివృద్ధికి ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. రానున్న సంవత్సరాల్లో మరిన్ని పెట్టుబడులు, ఉపాధి అవకాశాలతో తెలంగాణ మరింత పురోగతి సాధిస్తుందని సీఎం ఆశాభావం వ్యక్తం చేశారు.

## నియోజకవర్గాల పునర్విభజన బిల్లును ఓడించాలి

**రాహుల్ గాంధీ**

**చెన్నై, ఆగస్ట్1 (సింగిడి)**

నియోజకవరాల పునర్విభజన బిల్లును ఓడించాలని లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ పిలుపునిచ్చారు. చెన్నై సమీపాన మామల్లపురంలో శనివారం జరిగిన డీసీసీ అధ్యక్షుల కార్యశాలలో రాహుల్‌గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడుతూ... నియోజకవర్గాల పునర్విభజన తమిళనాడు ప్రజల భవిష్యత్తుకు సంబంధించిన సమస్య అని అన్నారు. రాష్ట్ర ప్రజల నుంచి అధికారాన్ని హరించే కుట్ర అని ఆరోపించారు. చెన్నై విమానాశ్రయంలో ఆయన నీట్ బాధిత విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో మాట్లాడారు. నీట్ పరీక్షలు, ప్రశ్నపత్రం లీకేజీ కారణంగా మానసిక ఒత్తిళ్లకు గురయ్యామని, ఇబ్బందులు ఎదుర్కొన్నామని విద్యార్థులు తెలిపారు.

## గోదావరి జలాల్లో తెలంగాణకు నష్టం

తమకు అనుకూలంగా వ్యవహరిస్తున్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మద్దతుతో గోదావరి జలాలను మళ్లించే కుట్రలు వేగవంతమయ్యాయని ఆరోపించారు. బచావత్ ట్రిబ్యునల్ కేటాయింపులను ప్రశ్నిస్తూ ఫిర్యాదులు చేయడం ద్వారా గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు (జీఆర్ఎంబీ) కూడా ఆంధ్రప్రదేశ్ వైఖరికి అనుగుణంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. గోదావరి నదిలో తెలంగాణకు 964 టీఎంసీల జలాలపై హక్కు ఉందని, ట్రిబ్యునల్ రక్షణ కలిగిన కేటాయింపులు చెల్లవని పేర్కొంటూ తెలంగాణ ప్రాజెక్టులకు కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) ఇచ్చిన అనుమతులను రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ కోరడం తెలంగాణ హక్కులను కాలరాయడమేనని కవిత అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికైనా స్పందించి గోదావరి జలాల విషయంలో ఆంధప్రదేశ్ చేస్తున్న ప్రయత్నాలకు మద్దతు ఇవ్వకుండా, తెలంగాణ ప్రజల హక్కులను పరిరక్షించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. లేకపోతే తెలంగాణ ప్రజల హక్కుల పరిరక్షణ కోసం తమ పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు.

## దేశాన్ని వికసిత్ భారత్‌గా నడిపిస్తున్న మోడీ

**విజయనగరం,ఆగస్ట్1 (సింగిడి):**

140 కోట్ల మంది ప్రజల ఆకాంక్షలను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సాకారం చేస్తున్నారని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవంలో పవన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ.. భారత్‌ను ప్రగతి పథంలో వేగంగా నడిపిస్తున్న నేత ప్రధాని మోదీ అని తెలిపారు. దేశాన్ని మోదీ వికసిత్ భారత్ దిశగా నడిపిస్తున్నారని పేర్కొన్నారు. ఒక్కరోజు కూడా సెలవు తీసుకోకుండా పనిచేస్తున్న నేత మోదీ అని కొనియాడారు. తనను దూషించినవారిని కూడా క్షమించే గుణం మోదీది అని చెప్పుకొచ్చారు. తెలుగుజాతి ఎవరికీ తలవంచదని అల్లూరి గర్జించారని డిప్యూటీ సీఎం అన్నారు. చంద్రబాబు మార్గదర్శకత్వంలో అగ్రగామిగా ఏపీ మారుతోందన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధిలో భోగాపురం ఎయిర్‌పోర్ట్ సరికొత్త అధ్యాయమని వెల్లడించారు. దేశ ప్రగతికి మౌలిక వసతుల కల్పనే కీలకమని ప్రధాని మోదీకి తెలుసన్నారు. రైల్వే జోన్ ఇచ్చి ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చారని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

ప్రభాతవన సింగిడి ప్రతి రంగూ ఓ నిజం
Singidi
ఆదివారం 02-8-2026



## ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు

# కల్పించడమే లక్ష్యం

- ఎమ్మెల్యే వివేకానంద్

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 1 (సింగిడి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 278 – గాజుల రామారం డివిజన్ పెద్దమ్మ నగర్ బస్తీ (1.12 కోట్ల రూపాయలు), అయ్యప్ప కాలనీ (90 లక్షల రూపాయలు) లలో సీసీ రోడ్ల నిర్మాణానికై నిధులు మంజూరైన సందర్భంగా ఆయా బస్తీలు, కాలనీలో బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా బస్తీలో పర్యటించిన ఎమ్మెల్యే కు కాలనీ వాసులు గజమాల, డప్పుల దరువుల మధ్య ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పెద్దమ్మ బస్తీలో ఇప్పటికే భూగర్భ డ్రైనేజీ, త్రాగునీటి పైప్ లైన్, వీధి దీపాల వంటి మౌలిక వసతుల సదుపాయాలతో అభివృద్ధి పరిచామని, అతి త్వరలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించి పెద్దమ్మ నగర్ ను మరింత అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం ఏఈ కళ్యాణ్, జలమండలి డీజీఎం రవి నాయక్, మేనేజర్ రమ్య భారతి, పెద్దమ్మ నగర్ సంక్షేమ సంఘం ప్రెసిడెంట్ డి. నవీన్, జనరల్ సెక్రటరీ రమేష్, వైస్ ప్రెసిడెంట్ మనోహర్, కోశాధికారి ఆరిఫ్, పరశురాం, జాయింట్ సెక్రటరీ జీ. శ్రీనివాస్, సంక్షేమ సంఘం సభ్యులు గోపాల్ అలాగే స్థానిక నాయకులు పాక్స్ డైరెక్టర్ పరుశ శ్రీనివాస్ యాదవ్, డివిజన్



అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్, తెలంగాణ సాయి, నాయకులు, మహిళా నాయకురాల్లు రాధా భాయి తదితరులు పాల్గొన్నారు.

## భీమ్రావు నగర్‌లో మాజీ కార్పొరేటర్ పాదయాత్ర

**అల్వాల్, ఆగస్టు 1 (సింగిడి):** అల్వాల్ సర్కిల్ పరిధి లోని భీమ్రావు నగర్ లో శనివారం మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి శనివారం శరణ్ గిరి, బి ఆర్ ఎస్ నాయకులు సాజిత్, మహేందర్, మునిష్, లింగారెడ్డి లతో కలిసి పర్యటించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాజీ కార్పొరేటర్ కు దెబ్బతిన్న రోడ్లు, చెట్ల కొమ్మలు, విద్యుత్, స్తంభాలతో కూడిన వీధి దీపాలు వంటి సమస్యలను మాజీ కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు



# ప్రతి విద్యార్థి చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

- ప్రథమ అదనపు న్యాయ ప్రథమ శ్రేణి మేజిస్ట్రేట్ కె. ధనలక్ష్మి
- ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో న్యాయ అవగాహన సదస్సు

**సంగారెడ్డి బ్యూరో, ఆగస్టు 1 (సింగిడి):** జిల్లా న్యాయ సేవా సంస్థ, సంగారెడ్డి ఆధ్వర్యంలో ఈరోజు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల, సంగారెడ్డిలో విద్యార్థులకు న్యాయ అవగాహన సదస్సు నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గౌరవనీయులు శ్రీమతి కె. ధనలక్ష్మి గారు, ప్రథమ అదనపు న్యాయ ప్రథమ శ్రేణి మేజిస్ట్రేట్, సంగారెడ్డి, విద్యార్థులకు న్యాయ విజ్ఞానం, రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులు, ప్రాథమిక విధులు, విద్యార్థులు పాటించాల్సిన చట్టబద్ధమైన బాధ్యతలు గురించి సవివరంగా వివరించారు. ప్రతి విద్యార్థి చట్టాలపై అవగాహన కలిగి ఉండడం ద్వారా తన హక్కులను కాపాడుకోవడంతో పాటు సమాజంలో బాధ్యతాయుతమైన పౌరుడిగా ఎదగవచ్చని తెలిపారు. విద్యార్థులు విద్యనే తమ ప్రధాన లక్ష్యంగా భావించి క్రమశిక్షణ, సమయపాలన, నైతిక విలువలను అలవర్చుకోవాలని సూచించారు. మాదకద్రవ్యాలు, గంజాయి, పొగాకు, మద్యం మరియు ఇతర వ్యసనాలకు పూర్తిగా దూరంగా ఉండాలని, అలాంటి అలవాట్లు వ్యక్తిగత జీవితం, కుటుంబం మరియు సమాజంపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతాయని హెచ్చరించారు. సైబర్ నేరాలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో సోషల్ మీడియా, మొబైల్ ఫోన్లు మరియు ఇంటర్నెట్‌ను బాధ్యతాయుతంగా వినియోగించాలని, అపరిచిత వ్యక్తులతో వ్యక్తిగత వివరాలు, ఫోటోలు, న్యూలు, పాస్‌వర్డ్లు పంచుకోరాదని సూచించారు. సైబర్ మోసాలకు గురైనట్లయితే వెంటనే సంబంధిత అధికారులకు లేదా సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలని వివరించారు. పిల్లలపై లైంగిక నేరాల నుండి రక్షణ (పోక్సో) చట్టం, బాల్య వివాహాల నిషేధ చట్టం, బాల కార్మిక వ్యవస్థ నిషేధం, మహిళల రక్షణకు సంబంధించిన చట్టాలు, ర్యాగింగ్ మరియు బుల్లీయింగ్ వల్ల కలిగే చట్టపరమైన



పరిణామాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. జిల్లా న్యాయ సేవా సంస్థ ద్వారా పేదలు, మహిళలు, చిన్నారులు, దివ్యాంగులు, వృద్ధులు, ఎస్సీ, ఎస్టీ మరియు ఇతర అర్హులైన వారికి ఉచిత న్యాయ సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే లోక్ అదాలత్, ప్రీ-లిటిగేషన్ ద్వారా కేసులను త్వరితగతిన, స్నేహపూర్వకంగా పరిష్కరించుకునే అవకాశాల గురించి వివరించారు. విద్యార్థులు పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటడం, పరిశుభ్రత పాటించడం, ట్రాఫిక్ నియమాలను గౌరవించడం, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను గౌరవించడం, సమాజంలో మంచి పౌరులుగా సేవలందించే లక్ష్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పాఠశాలలో ఏ విధమైన వేధింపులు, బుల్లీయింగ్, లైంగిక వేధింపులు లేదా ఇతర సమస్యలు ఎదురైనప్పుడు భయపడకుండా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు లేదా సంబంధిత అధికారులకు వెంటనే తెలియజేయాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి వారు అడిగిన న్యాయ సంబంధిత ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చి సందేహాలను నివృత్తి చేశారు. కార్యక్రమం ముగింపులో విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంపొందించుకొని బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి

ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 1 (సింగిడి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు, మహిళలు మరియు తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ను ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. పలు ప్రాంతాల్లో పలు శుభ కార్యక్రమాల్లో పాల్గొనాలని పలువురు ఆహ్వానించారు.



## ఆపరేషన్ ముస్కాన్ ద్వారా 125 మంది చిన్నారుల రక్షణ

జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా

**వికారాబాద్, ఆగస్టు 1 (సింగిడి):** వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా అన్నీ శాఖల సమన్వయం తో ఆపరేషన్ ముస్కాన్ XII కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం జరిగింది. బాల కార్మికత్వం, బాల్య వివాహాలు, భిక్షాటన, విద్యకు దూరమైన



చిన్నారులను గుర్తించి రక్షించేందుకు జిల్లా పోలీసులు సంబంధిత శాఖలతో సమన్వయంగా అధికారులు విస్తృత చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, గత నెల మొదటి నుండి 31-07-2026 వరకు జిల్లాలో మొత్తం 125 మంది చిన్నారులను రక్షించినట్లు తెలిపారు. వీరిలో 116 మంది బాలురు, 9 మంది బాలికలు ఉన్నారు. రక్షించబడిన చిన్నారుల్లో 97 మంది బాల కార్మికులు, 26 మంది చదువు మానేసిన (డ్రాప్‌ఔట్) చిన్నారులు, ఒకరు భిక్షాటనలో ఉన్న చిన్నారి, ఒక బాల్య వివాహాన్ని అడ్డుకుని సంబంధిత చిన్నారిని రక్షించినట్లు తెలిపారు. ఇతర రాష్ట్రాలకు చెందిన 41 మంది చిన్నారులను కూడా గుర్తించి రక్షించినట్లు పేర్కొన్నారు. ఆపరేషన్ లో భాగంగా ఇప్పటి వరకు 54 కేసులు (ఎఫ్ ఐ ఆర్ లు) నమోదు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా రక్షించిన చిన్నారుల్లో 89 మందిని వారి తల్లిదండ్రులకు అప్పగించగా, 36 మందిని బాలల సంరక్షణ గృహాలకు తరలించినట్లు వెల్లడించారు. బాల కార్మికత్వం, బాల్య వివాహాలు, చిన్నారుల అక్రమ రవాణా, భిక్షాటన, పిల్లలను చదువుకు దూరం చేసే చర్యలపై జిల్లా పోలీసులు నిరంతరం ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నారని ఎస్పీ తెలిపారు. చిన్నారుల హక్కులను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, బాల కార్మికులు లేదా ప్రమాదంలో ఉన్న చిన్నారులు కనిపించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్--100, చైల్డ్ హెల్ప్‌లైన్--1098కు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. జిల్లాలో ఆపరేషన్ ముస్కాన్--శ××ను మరింత సమర్థవంతంగా అమలు చేస్తూ ప్రతి చిన్నారి సురక్షితమైన, విద్యతో కూడిన భవిష్యత్తు పొందేలా అన్ని శాఖలతో కలిసి కట్టుదిట్టమైన చర్యలు కొనసాగిస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు.

# సీసీ రోడ్ల నిర్మాణానికి కూన శ్రీశైలం గౌడ్ శంకుస్థాపన

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 01 (సింగిడి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం సర్కిల్, మహదేవపురం డివిజన్‌లో రూ. 2 కోట్ల 41లక్షల 50 వేల రూపాయల వ్యయంతో మంజూరైన అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమం శనివారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహదేవపురం డివిజన్‌లోని షిరిడి హిల్స్‌కు రూ. 60 లక్షలు, సాయి గ్రామ్‌కు రూ. 22 లక్షలు, బాలయ్య నగర్‌కు రూ. 47. 50 లక్షలు, కమలమ్మ కాలనీకి రూ. 20 లక్షలు, రావి నారాయణరెడ్డి నగర్‌కు రూ. 92 లక్షలతో మొత్తం రూ. 2 కోట్ల41 లక్షల 50 వేల రూపాయల వ్యయంతో అంత ర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులు చేపట్టడం శు భపరిణామమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్ బాబు కృషి ఫలితంగానే ఈ భారీ నిధులు మంజూరయ్యాయని ఆయన పేర్కొన్నారు. రోడ్ల సౌకర్యం లేక కాలనీవాసులు ఎన్నో సంవత్స రాలుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా వర్షాకాలంలో వరద నీరు కాలనీల్లో నిలిచిపోవడంతో ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొ న్నారని తెలిపారు. ఈ రోడ్ల నిర్మాణంతో స్థానిక ప్రజల ఇబ్బందులు గణనీయంగా తగ్గనున్నాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కుత్బుల్లాపూర్



నియోజకవర్గం మరో 50 కోట్ల నిధులకు సంబంధిం చిన అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి అతి తొందరలో శంకుస్థాపన చేయనున్నట్లు ఆయన ప్రకటి ంచారు. గత బీఆర్ఎస్ (టీఆర్ఎస్) ప్రభుత్వ హయా ంలో మహదేవపురం డివిజన్‌కు ఇంత పెద్ద మొత్తంలో అభివృద్ధి నిధులు కేటాయించలేదని, స్థానిక సమస్య లను పరిష్కరించడంలో అప్పటి ప్రభుత్వం విఫల మైందని ఆయన విమర్శించారు. "సర్" కార్యక్రమాన్ని ఆగస్టు 10వ తారీఖు వరకు పొడిగించిన నేపథ్యంలో తమ వివరాలను సమర్పించని వారు బిఎల్ఓ లకు అందజేయాలని స్థానిక ఆయా కాలనీ వాసులకు ఆయన సూచించారు. రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయడంలో కృషి చేసిన మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ గారికి కు వివిధ కాలనీలకు చెందిన వెల్ఫేర్



అసోసియేషన్ ప్రతినిధులు, స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి డిసిసి ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్, టిపి సిసి మాజీ కార్యదర్శి సొంటి రెడ్డి పున్నారెడ్డి, కాంగ్రెస్ నాయకులు సిహెచ్ బుచ్చిరెడ్డి, దుగ్యాల ప్రసాద్, షిరిడి హిల్స్ అధ్యక్ష కార్యదర్శులు రమేష్ ,సత్య ,సాయి గ్రామ్ కాలనీ కార్యదర్శులు చంద్రశేఖర్ ,బాలయ్య నగర్ గంగారాం,కమలమ్మ కాలనీ అధ్యక్ష కార్యదర్శులు రమణ రెడ్డి గారు, ప్రసాద్, రావినారాయణ రెడ్డి నగర్ వాసులు వీరయ్య, అంజి ముదిరాజ్, యం సాగర్, రషీద్ బేగ్, యాదవరావు, దంపనబోయిన శ్రీనివాస్, యశ్వంత్ రెడ్డి, లాల్ మొహమ్మద్, మహమ్మద్ తోఫిక్, డాన్ శీను మరియు వివిధ కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఆగస్టు 10 వరకు ఎన్యూమరేషన్ ఫారాల సమర్పణకు అవకాశం

ప్రతి అర్హత గల ఓటరు పేరు ఓటరు జాబితాలో ఉండాలి

జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**సంగారెడ్డి బ్యూరో, ఆగస్టు 1 (సింగిడి):** ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా ఎన్యూమరేషన్ ఫారాల సమర్పణ గడువును భారత ఎన్నికల సంఘం ఆగస్టు 10, 2026 వరకు పొడిగించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్



ప్రతీక్ జైన్ ఒక ప్రకటన లో తెలిపారు. ఈ మేరకు ఎన్నికల సంఘం సవరించిన షెడ్యూల్‌ను విడుదల చేసిందని పేర్కొన్నారు. జిల్లాలో ఇప్పటివరకు ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించని అర్హులైన ఓటర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని నిర్ణీత గడువులోగా తమ ఫారాలను సమర్పించాలని కోరారు. జిల్లాలో ఇప్పటివరకు ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియ 78 శాతం పూర్తయిందని తెలిపారు. ఇప్పటివరకు ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించని అర్హులైన ఓటర్లు ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఆగస్టు 10 లోపు తమ ఫారాలను సంబంధిత బీఎల్‌వోలకు తప్పనిసరిగా సమర్పించాలని కోరారు. అలాగే పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ, పునర్వ్యవస్థీకరణ ప్రక్రియను కూడా ఆగస్టు 10 నాటికి పూర్తి చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. సవరించిన షెడ్యూల్ ప్రకారం ఆగస్టు 17, 2026న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించ బడుతుందని, అదే రోజు నుంచి సెప్టెంబర్ 16 వరకు ఓటర్లు క్లెయిమ్స్, అభ్యంతరాలను సమర్పించవచ్చని తెలిపారు. స్వీకరించిన క్లెయిమ్స్, అభ్యంతరాలను ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం పరిశీలించి ఆగస్టు 17 నుంచి అక్టోబర్ 15 వరకు పరిష్కార ప్రక్రియ చేపట్టనున్నట్లు, అక్టోబర్ 19న తుది ఓటరు జాబితా ప్రచురించ బడుతుందని వెల్లడించారు. జిల్లాలో ప్రతి అర్హుడైన ఓటరు పేరు తప్పనిసరిగా ఓటరు జాబితాలో ఉండాలన్నారు. బీఎల్‌వోలు, ఈఆర్‌వోలు, ఏఈఆర్‌వోలు, సూపర్‌వైజర్లు పరస్పర సమన్వయంతో పనిచేసి ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్ణీత గడువులోపు అన్ని ప్రక్రియలను పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.

# ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లతో మహిళల ఆర్థిక సాధికారత

ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**అల్వాల్, ఆగస్టు 1(సింగిడి):** ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్ ద్వారా మహిళలకు ఆర్థిక సాధకారతకు మరింత బలం చేకూరుతుందని ఎమ్మెల్యే మరియు రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి కానాజిగూడ మెయిన్ రోడ్, గ్రీన్ ఫీల్డ్స్ డీమార్ట్ ఎదురుగా ఆల్వాల్ మున్సిపల్ సర్కిల్ పరిధిలో శ్రీ దుర్గా మహిళా పొదుపు సంఘం నిర్వాహకులు శ్రీమతి లత, గౌతమి, జయలకు మంజూరైన "ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్" ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై క్యాంటీన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, మహిళా పొదుపు సంఘాల సభ్యులు ఆర్థికంగా స్వయం సమృద్ధి



సాధించేందుకు ఇటువంటి ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు ఎంతో దోహదపడతాయని అన్నారు. మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తూ, కుటుంబ ఆర్థికాభివృద్ధికి తోడ్పడే ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. క్యాంటీన్ నిర్వాహకులు మాట్లాడుతూ, ఈ క్యాంటీన్‌లో మిర్చి బజ్జి, పునుగులు, సమోసా, వడ, చపాతీ, టీ తదితర అల్పాహార పదార్థాలు ప్రజలకు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ కార్పొరేటర్ శ్రీమతి సబితా అనిల్ కిషోర్ గౌడ్, ఆల్వాల్ ప్రాజెక్ట్ ఆఫీసర్ సుధాకర్, కమ్యూనిటీ ఆర్గనైజర్ ప్రవీణ్, బీఆర్ఎస్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, శ్రీధర్ గౌడ్, డోలి రమేష్, వీరేశం, సయ్యద్ మోసిన్, తాజుద్దీన్, సురేష్, మహమూద్, దేవేందర్, పవన్, రాజు, ఆశా, శంకర్, ప్రభాకర్, ప్రకాష్ గౌడ్, సుదర్శన్, ముత్యాలు, రాజ్‌కుమార్, కన్నా, సంపత్, స్థానిక బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు

# నిరుపేద దివ్యాంగులకు అండగా శ్రీనివాస్ గుప్తా


**జవహర్‌నగర్, ఆగస్టు 1 (సింగిడి):** దివ్యాంగులకు అండగా రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్తా సేవలు మరువలేమని వికలాంగుల హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు గుత్తికొండ కిరణ్ కుమార్ పేర్కొన్నారు. మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ లో జవహర్ నగర్ మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస గుప్తా జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వికలాంగుల హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు గుత్తికొండ కిరణ్ తదితరులు హాజరై మాట్లాడుతూ, పుట్టినరోజు వేడుకలు బంగారు భవిష్యత్తుకు ఆలంబనలు అని ప్రేమ భావంతో



ముందుకెళ్తేనే జీవితంలో అన్ని విజయాలు మన దరికి చేరుతాయి అన్నారు. మనిషి జీవితంలో కష్టపడినప్పుడే విజయాలు తనంతట తానే వస్తాయని తెలిపారు. రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్తా కరోనా సమయంలో వికలాంగులకు నిరుపేదలకు నిత్యావసర సరుకులు అందించి మానవత్వం చాటుకున్న గొప్ప వ్యక్తి అని అతని జన్మదిన వేడుకలకు హాజరవ్వడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం శ్రీనివాస్ గుప్తాకు పుష్పగుచ్చం అందించి పుట్టినరోజు శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోనార్ దుర్గాప్రసాద్, సోషల్ మీడియా కన్వీనర్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుతారి రమేష్, పెర్క సునీత, భాగ్యలక్ష్మి, అలగోజు సదానందం, నాగమణి, రాము, లింగంపల్లి రంజిత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎల్లమ్మతల్లి బోనాలు

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 1 (సింగిడి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ సర్కిల్ గాగిలాపూర్ తాండ--2 లో ఘనంగా నిర్వహించిన శ్రీ ఎల్లమ్మ తల్లి బోనాల మహోత్సవాలకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా హన్మంత రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం ఆనందదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు మైసిగారి శ్రీనివాస్, సిద్దునోళ్ల సంజీవ్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బోట్ల విజయ్ కుమార్, కె. భిక్షపతి నాయక్, ఎల్. శ్రీను



నాయక్, డి. రాజు నాయక్, డి. నెహ్రూ నాయక్, కె. హనుమంతు నాయక్, ఎల్. ప్రేమ్ సింగ్ నాయక్, టి. శ్రీను నాయక్, కె. ప్రవీణ్ నాయక్,కె. కన్నా నాయక్, ఆర్. కుమార్ నాయక్, కె. స్వామి నాయక్, డి. గణేష్ నాయక్, జె. నరేందర్ నాయక్, కె. మదన్ నాయక్, డి. విజయ్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

Editorial

## ఉత్తరాంధ్రకు మణిహారం భోగాపురం!

పోర్టులు, ఎయిర్‌పోర్టులు, సువిశాల సముద్రతీరం కలిగి ఉండడం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కలిసి వచ్చే అంశం. రోడ్లు గ్రామాలను అనుసంధానిస్తే, రైల్వేలు పరిశ్రమలను కలుపుతాయి. ఓడరేవులు దేశాల మధ్య వ్యాపారాన్ని విస్తరిస్తే, విమానాశ్రయాలు ప్రపంచ స్థాయి అవకాశాలను ముంగిట్లోకి తీసుకొస్తాయి. నేటి గ్లోబల్ ఎకానమిలో అంతర్జాతీయ స్థాయి ఏవియేషన్ రవాణా వ్యవస్థ ఉంటేనే విదేశీ పెట్టుబడులు, పర్యాటకం, పారిశ్రామిక ఎగుమతులు, రియల్ ఎస్టేట్, ఉద్యోగావకాశాలు విస్తరిస్తాయి. దీంతో అభివృద్ధి వేగంగా సాగడానికి దోహదపడుతుంది. ఎపిలో అనేక సహజ వనరులు ఉన్నప్పటికీ గతంలో నిర్లక్ష్యం చేశారు. టిడిపి కూటమి అధికారంలోకి వచ్చాక అనేక రంగాల్లో అభివృద్ధి కళ్లకు కనిపిస్తోంది. ఓ వైపు భోగాపురం ఎయిర్‌పోర్ట్ అందుబాటులోకి వచ్చింది. ప్రధాని మోడీ దీనిని ప్రారంభించడం ద్వారా ఉత్తరాంధ్ర కు గేట్‌వేను తెరిచారు. అమరావతలి రాజధాని నిర్మాణం కూడా శరవేగంగా సాగుతోంది. అలాగే పోలవరం పూర్తి కావస్తోంది. ఇవన్నీ నిజానికి జగన్ హచయాంలోనే పూర్తి కావాల్సిన ప్రాజక్టులు. కానీ జగన్ నిర్లక్ష్యం కారణంగా వీటిని పక్కన పెట్టారు. మనమెంతకాలం ఉంటామన్నది పక్కన పెట్టి అభివృద్ధిలో మనదైన ముద్ర వేస్తే చిరకాలం ప్రజలు గుర్తుంచుకుంటారు. దశాబ్దాలుగా విశాఖపట్నం ఉత్తరాంధ్రకు ఆర్థిక, వాణిజ్య కేంద్రంగా వర్ధిల్లుతున్నా, ప్రస్తుతం ఉన్న విశాఖ విమానాశ్రయం పూర్తిస్థాయి పౌర విమానాశ్రయం కాదు. ఇది నావల్ డాక్ వారి విమానాశ్రయం కావడంతో చంద్రబాబు భోగాపురంలో అంతర్జాతీయ విమానాశ్రయా నికి నిర్ణయించారు. విశాఖ పట్టణానికి ఇది దగ్గరగా ఉండడ, ఉత్తరాంధ్రకు కూడా కలసి వచ్చే అంశం. విశృాఖ పూర్తిస్తాయి విమానాశ్రయం కాకపోవడంతో ప్రముఖ ఎయిర్‌లైన్స్ సంస్థలు విశాఖకు తగినన్ని సర్వీసులు నడపలేక పోయాయి. విశాఖపట్నం ఐటీ, ఫార్మా, వైద్యం, విద్య పర్యాటక రంగాల్లో అంతర్జాతీయ స్థాయి కేంద్రంగా ఎదుగుతున్న వేళ, ఒక పూర్తిస్థాయి పౌర అంతర్జాతీయ విమానాశ్రయం అవసరం ఏర్పడింది. అందుకే ఎపి విభజన తరవాత చంద్రబాబు భోగాపురం కోసం నిర్ణయించారు. 2014లో విశాఖ సమీపంలోని భోగాపురాన్ని గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయానికి అనువైన ప్రాంతంగా గుర్తించారు. 2019 ఫిబ్రవరిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. కేవలం విమానాశ్రయమే కాకుండా ఏరోసిటీ, విమానాల మరమ్మతులు, పైలట్ శిక్షణ కేంద్రాలతో కూడిన లాజిస్టిక్స్ హబ్‌గా దీనిని డిజైన్ చేశారు. భూసేకరణ చేపట్టి, ఇళ్లు కోల్పోయిన 390 కుటుంబాలకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీతో పాటు ప్రత్యేక కాలనీలు నిర్మించారు. అన్నింటికి మించి రామ్మోహన్ నాయుడును ఎన్‌డిఎలో పౌర విమానయాన శాఖ మంత్రిగా నియించయుకోవడం ద్వారా పనులు చకచకా చేయించుకోగలిగారు. చంద్రబాబు సిఎంగా కొనసాగివుంటే 2019లోనే ఇది పూర్తయ్యేది. దాదాపు 12 ఏళ్ల తరవాత మళ్లీ రెండోదఫా చంద్రబాబు అధికారంలోకి వచ్చాక భోగాపురం వేగం పుంజుకుని చకచకా పనులు పూర్తి చేసుంది. ఇలా చరిత్రలో 2026 ఆగస్టు 1 నూతన అధ్యాయానికి నాంది పలికింది. ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల నిరీక్షణకు తెరదించుతూ, భోగాపురంలో నిర్మించిన 'అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయాన్ని' ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జాతికి అంకితం చేయడం విశేషం. సాధారణంగా విమానాశ్రయాలు రవాణా సౌకర్యాలను మెరుగుపరుస్తాయి. కానీ కొన్ని ప్రాజెక్టులు మాత్రమే ఒక ప్రాంత ఆర్థిక రూపురేఖలను పూర్తిగా మార్చేసే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ సరిగ్గా అటువంటి ప్రాజెక్టే! మౌలిక సదుపాయాల కల్పన ఏ ప్రాంత ఆర్థికాభివృద్ధికైనా పునాది వంటిది. ఈ ఆలోచనా సరళితోనే కూటమి ప్రభుత్వం భోగాపురం విమానాశ్రయాన్ని అత్యాధునిక వసతులతో తీర్చిదిద్దింది. నిజానికి ఇది 2019లోపే పూర్తయి వుంటే పరిస్తితి మరోలా ఉండేది. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశ మౌలిక వసతుల విప్లవంలో భోగాపురం ప్రాజెక్టు ఒక మచ్చుతునక! జాతీయ రహదారులు, రైల్వేలు, పోర్టులు, ఎయిర్‌పోర్టుల అనుసంధానం ద్వారా దేశాన్ని ఆర్థికంగా బలోపేతం చేసే క్రమంలో ఇది మరో చరిత్రాత్మక విజయం. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు భోగాపురం అనేది కేవలం ఒక కనెక్టివిటీ మాత్రమే కాదు. ఆత్మవిశ్వాసానికి, సరికొత్త అవకాశాలకు, ఉన్నత ఆశయాలకు సంకేతం. గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్‌కు, పారిశ్రామిక ఆవిష్కరణలకు ఉత్తరాంధ్ర ఇప్పుడు చిరునామాగా నిలవనుంది. 2024లో ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టగానే ఈ ప్రాజెక్టు మళ్లీ శరవేగంగా పట్టాలెక్కింది. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక దృష్టి సారించగా, కేంద్ర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు క్షేత్రస్థాయిలో నిరంతరం సమీక్షలు నిర్వహిస్తూ రాత్రింబవళ్లు పనులు జరిగేలా చర్యలు తీసుకున్నారు. సుమారు రూ. 4,700 కోట్ల భారీ వ్యయంతో 2,700 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో నిర్మించిన భోగాపురం విమానాశ్రయం దేశంలోనే అత్యంత ఆధునిక గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్టులలో ఒకటి. ఇక్కడ నిర్మించిన 3. 8 కిలోమీటర్ల సుదీర్ఘ 'కోడ్ 4ఈ' రన్‌వే ద్వారా భారీ అంతర్జాతీయ విమానాలు కూడా సునాయాసంగా ల్యాండ్ అవుతాయి. ప్రాథమికంగా ఏడాదికి 60 లక్షల మంది ప్రయాణికులను నిర్వహించేలా ఈ టెర్మినల్ రూపుదిద్దుకుంది. ప్రకృతి విపత్తులను సైతం తట్టుకునేలా అత్యున్నత ప్రమాణాలతో దీనిని నిర్మించారు. ఈ విమానాశ్రయం అందుబాటులోకి ర ఆవడంతో ఉత్తరాంధ్రలోని ఫార్మా, సీఫుడ్, పండ్లు, పూలు, వస్త్ర పరిశ్రమల ఎగుమతులకు అవకాశాలు పెరగడంతో పాటు యువతకు పెద్ద ఎత్తున ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయి.

## నటన సమర్పణ–శిక్షణ సంకల్పం

### దేవదాస్ కనకాల జీవిత ఘట్టాలు

తెలుగు సినీ పరిశ్రమలో నటనకు ఒక మానవీయ పరిమాణాన్ని చేర్చిన అరుదైన వ్యక్తిత్వం దేవదాస్ కనకాల. నటుడిగానే కాక, నట శిక్షకుడిగా, దర్శకుడిగా, మార్గదర్శిగా తెలుగు సినిమా అభివృద్ధికి ఆయన చేసిన కృషి అమోఘమైనది. సినీ రంగానికే కాదు, నాటక రంగానికీ, నటనలో శాస్త్రీయంగా శిక్షణ అవసరమని ప్రచారం చేసిన మేధావి ఆయన.



1945 జూలై 30న పాండిచ్చేరికి చెందిన యానాంలో జన్మించిన కనకాల కుటుంబం ప్రభుత్వ వ్యవహారాలలో ప్రముఖంగా నిలిచింది. తండ్రి కనకాల తాతయ్య నాయుడు ఫ్రెంచ్ పాలనలో ఎమ్మెల్యేగా పనిచేసిన వారే. చిన్నతనం నుంచే నాటకాల పట్ల మక్కువ కలిగిన దేవదాస్, కళలలో జీవం చూసే తత్వాన్ని అలవరచుకున్నారు. మద్రాసులో విద్యాభ్యాసం పూర్తిచేసి, నాటకరంగంలో తన ప్రయాణాన్ని ప్రారంభించారు.

1960లలో సినిమాల్లో అడుగుపెట్టి సహజమైన నటనకు ప్రతీకగా నిలిచారు. భరత్ అనే నేను, మాంగల్యానికి మరో ముడి, సిరిసిరిమువ్వ, చెట్టు కింద ప్లీడర్, ఓ సీత కథ తదితర చిత్రాలలో ఆయన పోషించిన పాత్రలు, తెలుగు సినిమాకి విలువ చేకూర్చిన గుణ పాఠాలుగా నిలిచాయి.

కేవలం నటుడిగా కాకుండా, ఆయన జీవితంలోని అసలైన గొప్పతనమైతే నటశిక్షణలో చూడవచ్చు. పూణే ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్‌లో తొలి తెలుగు విద్యార్థుల్లో ఒకరిగా శిక్షణ పొందిన ఆయన, తర్వాత హైదరాబాద్‌లో తన యాక్టింగ్ స్కూల్ స్థాపించారు. దేవదాస్ వద్ద రజనీకాంత్, చిరంజీవి, రాజేంద్ర ప్రసాద్, శుభలేఖ సుధాకర్, నాజర్, ప్రదీప్ శక్తి, భాను చందర్, అరుణ్ పాండ్యన్, రాంకీ, రఘువరన్ వంటి సినీ నటులతో పాటు, టీవీ నటులు చాలా మంది నట శిక్షణ పొందారు.ఆయన బోధనలో నటనకు శిల్ప శాస్త్రంగా అర్థం ఉండేది. కళ్ల భాష, శ్వాస నియంత్రణ, సంభాషణల్లో హావ భావాలతో బలమైన పాత్ర ఆవిష్కరణ ఆయన పాఠాల్లో ప్రత్యేకతగా ఉండేది.

దర్శకుడిగా కూడా ఆయన తన ప్రతిభను నిరూపించుకున్నారు. 'చలిచీమలు', 'నాగమల్లి' వంటి సినిమాలకు దర్శకత్వం వహించారు. దూరదర్శన్ కోసం రూపొందించిన 'రాజశేఖర చరిత్ర', 'డామిట్ కథ అడ్డం తిరిగింది' వంటి ధారావాహికలు సామాజిక అంశాలకు అద్దంపట్టిన ఆత్మీయ చిత్రణలుగా నిలిచాయి.

కుటుంబం కూడా కళారంగంలో వెలుగొందింది. ఆయన సతీమణి లక్ష్మీదేవి (లలిత) ప్రముఖ నటి, శిక్షకురాలిగా గుర్తింపు పొందారు. కుమారుడు రాజీవ్ కనకాల, తెలుగు టీవీ, సినిమా రంగాలలో ప్రత్యేక స్థానం పొందారు. కోడలు సుమ కనకాల ప్రముఖ యాంకర్. కూతురు శ్రీలక్ష్మి కూడా టీవీ రంగంలో ప్రసిద్ధి పొందారు. కళ ఈ ఇంటి పునాది స్వరూపంగా నిలిచింది.


2019 ఆగస్టు 2న దేవదాస్ కనకాల ఈ లోకాన్ని విడిచి పెట్టారు. ఆయన మృత్యువు తెలుగు చిత్రసీమకు తీరని లోటు. కానీ ఆయన వారసత్వంగా అందించిన అభినయ పాఠశాలలు, ఆయన శిష్యుల విజయాలు, ఆయన సినిమాల్లో శాశ్వతమైన పాత్రలు తెలుగు సినిమాకు శాశ్వత స్ఫూర్తిగా నిలిచాయి.

దేవదాస్ కనకాల వ్యక్తిత్వం నటనకు ఒక మార్గదర్శక తత్వాన్ని అందించిందంటే అతిశయోక్తి కాదు. ఆయన జీవితం ఒక నాటకీయ గ్రంథంలా, అభినయానికి ఒక బోధక వేదంలా నిలిచింది. అలాంటి మహానుభావుడికి తెలుగు సినీ లోకం శాశ్వత నివాళి అర్పించాలి.

**రామ కిష్టయ్య సంగన భట్ల సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...9440595494**

# దూరవాణి ఆవిష్కర్త గ్రాహంబెల్

## ఆగస్టు 2... గ్రాహం బెల్ వర్ధంతి





వినికిడి గురించి మానవాళికి ప్రచారం కలిగించడం కోసం ప్రపంచ ఆరోగ్య సంస్థ టెలిఫోన్ ను కనుగొన్న గ్రాహంబెల్ జన్మదినాన్ని ప్రపంచ వినికిడి దినోత్సవంగా జరుపు కుంటారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ 2007, 3న ఈ దినోత్సవాన్ని ప్రారంభించింది. 2016కు ముందు దీనిని అంతర్జాతీయ చెవి సంరక్షణ దినోత్సవం అని పిలిచే వారు. ప్రపంచ ఆరోగ్య సంస్థకు చెందిన అంధత్వం, చెవుడు నివారణ కార్యాలయం ప్రతి సంవత్సరం ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తుంది.

నేడు మనం వాడుతున్న ఫోన్లకు మాతృక అయిన "టెలిఫోన్" అనేదాన్ని కనిపెట్టింది అమెరికాకు చెందిన "అలెగ్జాండర్ గ్రాహెంబెల్" అని మనలో చాలామందికి తెలిసే ఉంటుంది. టెలీ ఫోను అంటే... టెలీ అనగా దూర, ఫోను అంటే వాణి... దూరవాణి అని అర్థం. ఇది సాధారణంగా ఇద్దరు, మరికొన్ని సమయాలలో ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది సంభాషించు కునేందుకు ఉపయోగిస్తుంటారన్న సంగతి మనకు తెలిసిందే. అలెగ్జాండర్ గ్రాహెంబెల్ స్కాట్లాండులోని ఎడిన్‌బర్గ్ అనే ప్రాంతంలో మార్చి 3, 1847వ సంవత్సరంలో జన్మించాడు. ఆయన తండ్రి పేరు అలెగ్జాండర్ మెల్‌విల్లే బెల్ (ప్రొఫెసర్) కాగా, తల్లి పేరు ఎలిజా గ్రేస్. గ్రాహెంబెల్. చిన్న వయసు నుంచే సహజంగానే అనేక విషయాల పట్ల ఆసక్తి ఎక్కువగా ఉండేది. ముఖ్యంగా గ్రాహెంబెల్ కు ఆ రోజుల్లోనే పరిశీలనా శక్తి అధికంగా ఉండేది. తన పక్కింట్లో నివాసముండే తన స్నేహితుడు బెన్ హెర్డ్‌మెన్ సహాయంతో గ్రాహెంబెల్ 12 ఏళ్ల ప్రాయంలోనే "ఇన్వెంట్" అనే పేరుతో చిన్న వర్క్‌షాప్‌ను నిర్వహించాడు.

తల్లి క్రమేణా వినికిడి శక్తిని కోల్పోవడంతో ఆమెతో మాట్లాడే క్రమంలో సంజ్ఞలతో భావ వ్యక్తీకరణలో ఆరితేరాడు. ఆమె నుదిటి ఎముకకు దగ్గరగా ఒక రకమైన ఉచ్ఛారణతో మాట్లాడే ప్రయత్నంలో ధ్వని శాస్త్రాన్ని అర్థం చేసుకున్నాడు.

బెల్‌లోని విజ్ఞాన తృష్ణకు తల్లి చెవిటితనం కూడా ఓ కారణంగా చెప్పవచ్చు. ఆపై ఎడింబరో విశ్వ విద్యాలయంలో ధ్వని, వినికిడి శాస్త్రాలు చదివి అమెరికాలోని బోస్టన్ విశ్వవిద్యాలయంలో 'గాత్ర సంబంధిత శరీర శాస్త్రం' (వోకల్ ఫిజియాలజీ)లో ప్రొఫెసర్‌గా చేరాడు. భార్య సైతం వినికిడి శక్తిని కోల్పోవడంతో బధిరుల కోసం పరిశోధనలు చేసి, వారు వినగలిగే శబ్ద పరికరాలను రూపొందించాడు. పగలంతా బోధిస్తూ, రాత్రంతా మేలుకుని ప్రయోగాలు చేసేవాడు. ఆ కృషి కారణంగానే తీగల ద్వారా శబ్ద తరంగాలను పంపగలిగే టెలిఫోన్‌ను కనిపెట్ట గలిగాడు.
ఇలా కనిపెట్టినదే టెలిఫోను. దీనిని 1876 రూపొందించిన గ్రాహెంబెల్ మొదటిసారిగా ఉపయోగిస్తూ, పక్కగదిలో ఉన్న వాట్సన్‌తో మాట్లాడారు. దీనిపై 1876లో ఆయనకు లభించిన పేటెంట్ అమెరికాలోనే శాస్త్రరంగంలో మొదటిది.





గ్రహంబెల్ ను చాలామంది టెలిఫోన్ ఆవిష్కర్తగా గుర్తుంచుకున్నా ఆయన వివిధ రంగాలలో ఆసక్తిని కనబరచాడు. ఆప్టికల్ టెలి కమ్యూనికేషన్స్, హైడ్రోఫాయిల్స్, ఏరోనాటిక్స్ రంగాల్లో కూడా అనేక ఆవిష్కరణలు చేశాడు. నేషనల్ జియోగ్రాఫిక్ సొసైటీ వ్యవస్థాపకుల్లో గ్రాహంబెల్ కూడా అయన ఒకరు.

1880 వ సంవత్సరంలో టెలిఫోన్ ఆవిష్కరణకు గాను ఫ్రెంచి ప్రభుత్వం ప్రధానం చేసే వోల్టా పురస్కారాన్ని గెలుచుకున్నాడు. దీని విలువ 50,000 ఫ్రాంకులు ( సుమారు 10,000 డాలర్లు).

తన జీవిత కాలమంతా రకరకాల పరిశోధనలతో గడిపిన గ్రాహెంబెల్ తన 75 సంవత్సరాల వయసులో చక్కెర వ్యాధికి గురయ్యాడు. ఈ వ్యాధి కారణంగానే 1922 ఆగస్టు 2వ తేదీన మరణించాడు.

**రామ కిష్టయ్య సంగన భట్ల,**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్... 9440595494**

ప్రభాతవ సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
Singidi
ఆదివారం
02-8-2026

## సమస్యల పరిష్కారానికి మేయర్‌కు వినతి

- లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీటి నిల్వపై చర్యలు తీసుకుంటామని మేయర్ హామీ



**కరీంనగర్, ఆగస్టు1(సింగిడి ):** హౌసింగ్ బోర్డ్ కాలనీలో నెలకొన్న ప్రధాన సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ 7వ డివిజన్ బీజేపీ నేత తోట సాగర్ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. కాలనీలోని రెండో రహదారి, శివాలయం పరిసరాల్లోని లోతట్టు ప్రాంతాల్లో ప్రతి వర్షాకాలంలో వర్షపు నీరు నిల్వ ఉండటంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన మేయర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. వినతిపై స్పందించిన మేయర్ కొలగాని శ్రీనివాస్, త్వరలోనే సంబంధిత ప్రాంతాలను సందర్శించి పరిస్థితిని పరిశీలించి, సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## అగ్రికల్చర్ ఎంప్లాయిస్ సంఘం అధ్యక్షుడిగా రజనీకాంత్



- రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్న సభ్యులు

**జమ్మికుంట, ఆగస్టు 1 ( సింగిడి ):** జమ్మికుంట పెస్టిసైడ్స్ ఫర్టిలైజర్ ప్రైవేట్ ఎంప్లాయిస్ సంఘం నూతన కార్యవర్గాన్ని శనివారం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షుడిగా అంబాల రజనీకాంత్ వరుసగా రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నిక కావడం విశేషం. ఆయన నాయకత్వంలో సంఘం మరింత బలోపేతమై ఉద్యోగుల సంక్షేమానికి కృషి చేస్తుందనే నమ్మకాన్ని సభ్యులు వ్యక్తం చేశారు. నూతన కార్యవర్గంలో ఉపాధ్యక్షుడిగా దొడ్డి రాజు, కోశాధికారిగా రాజేష్, ప్రచార కార్యదర్శిగా నన్నబోయిన రాజును ఏకగ్రీవంగా ఎన్నుకోగా, కమిటీ సభ్యులను కూడా ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు అంబాల రజనీకాంత్ మాట్లాడుతూ, తనపై మరోసారి విశ్వాసం ఉంచి బాధ్యతలు అప్పగించిన సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. సంఘ అభివృద్ధి, సభ్యుల హక్కుల పరిరక్షణ, ఉద్యోగుల సంక్షేమం కోసం నూతన కార్యవర్గంతో కలిసి అంకితభావంతో పనిచేస్తానని అన్నారు. సభ్యుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. నూతన కార్యవర్గ సభ్యులను పలువురు సభ్యులు, ప్రముఖులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఉత్తర తెలంగాణ రైతులకు సాగునీరే ప్రభుత్వ లక్ష్యం



- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**గోదావరిఖని , ఆగస్టు 1(సింగిడి):** ఉత్తర తెలంగాణ రైతులకు గరిష్టంగా సాగునీరు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. గోదావరి జలాల వినియోగం, ప్రాజెక్టుల నీటి లభ్యత, వరద పరిస్థితులను సమగ్రంగా అధ్యయనం చేస్తున్నామని చెప్పారు. శనివారం ఎల్లంపల్లి రిజర్వాయర్‌ను రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఎల్లంపల్లి, శ్రీరాంసాగర్, కడెం వంటి ప్రధాన ప్రాజెక్టులు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిర్మితమైనవేనని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులోని మూడు బ్యారేజీల్లో నీటిని నిల్వ చేయొద్దని జాతీయ ఆనకట్టల భద్రతా సంస్థ (ఎన్‌డీఎస్‌ఏ) సూచించిందని, నిపుణుల కమిటీ నివేదిక మేరకు పునరుద్ధరణ చర్యలు చేపడతామని తెలిపారు. ఎల్లంపల్లి నుంచి మిడ్ మానేరు వరకు వరద జలాలను గంట గంటకు ఎత్తిపోస్తున్నామని, ఉత్తర తెలంగాణ రైతుల ప్రయోజనాలే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహనతోనే నేరాల నియంత్రణ

### విద్యార్థుల రక్షణలో ఉపాధ్యాయులు కీలకపాత్ర పోషించాలి

### జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్‌పర్సన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జీవన్‌కుమార్




**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, ఆగస్టు 1 (సింగిడి):** జిల్లాలో చట్టాలపై ప్రజలకు అవగాహన పెరిగితేనే నేరాలను సమర్థంగా అదుపులో ఉంచవచ్చని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్‌పర్సన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జె. జీవన్ కుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయ సమావేశ మందిరంలో 102 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులకు న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ, జాతీయ న్యాయ సేవాధికార సంస్థ అమలు చేస్తున్న చైల్డ్ ఫ్రెండ్లీ లీగల్ సర్వీసెస్ స్కీమ్ లక్ష్యాలను వివరించారు. బాలల హక్కుల పరిరక్షణ, పోక్సో చట్టం అమలు, బాల్య వివాహాల నిర్మూలన, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. విద్యార్థుల సమస్యలను గుర్తించి, అవసరమైతే సంబంధిత అధికారులకు సమాచారం అందించడం ద్వారా వారి భద్రతను కాపాడాలని సూచించారు. సదస్సులో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి. అఖిల, అడ్వకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కె. సురేష్ కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ పుప్పాల శ్రీనివాస్, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కె. అక్షయ, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యుడు కె. దామోదర్, న్యాయవాదులు వి. శ్రావణ్ రావు, మంగళపల్లి రాజ్‌కుమార్ ప్రభుత్వ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# యూఐడీఎఫ్ టెండర్లలో ఎలాంటి అవినీతి లేదు

- తప్పుడు ఆరోపణలపై చట్టపరమైన చర్యలు తీసుకోండి
- అవినీతికి తావులేకుండా పారదర్శక పాలన అందిస్తున్నామని స్పష్టం
- మేయర్, డిప్యూటీ మేయర్‌కు లీగల్ నోటీసులపై సూచన
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్



**కరీంనగర్, ఆగస్టు1(సింగిడి ):** కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో యూఐడీఎఫ్ నిధులకు సంబంధించిన టెండర్ల వ్యవహారంతో తమకు ఎలాంటి సంబంధం లేదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ స్పష్టం చేశారు. టెండర్ల ప్రక్రియ పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోనిదని పేర్కొన్నారు. శనివారం కరీంనగర్ పర్యటన సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావుతో సమావేశమైన ఆయన, కొందరు బీఆర్ఎస్ నేతలు ఆధారరహిత ఆరోపణలతో బీజేపీ ప్రతిష్టను దెబ్బతీయడానికి ప్రయత్నిస్తున్నారని తన దృష్టికి వచ్చిన విషయంపై స్పందించారు. తప్పు చేయనప్పుడు భయపడాల్సిన అవసరం లేదు. ఆధారాలు లేకుండా వ్యక్తిగత ప్రతిష్టను దెబ్బతీసేలా ఆరోపణలు చేసే వారిని ఉపేక్షించవద్దు. వెంటనే చట్టపరమైన నోటీసులు పంపండి. క్షమాపణ చెప్పకపోతే న్యాయస్థానాన్ని ఆశ్రయించి తగిన చర్యలు తీసుకోండి" అని మేయర్, డిప్యూటీ మేయర్‌కు సూచించారు. గత పాలనలో అవినీతి, అక్రమాలతో కార్పొరేషన్ ప్రతిష్ట దెబ్బతిన్నదని, ప్రస్తుతం ప్రజలకు అవినీతిరహిత, పారదర్శక పాలన అందించడమే తమ లక్ష్యమని బండి సంజయ్ తెలిపారు. ప్రజల విశ్వాసంతో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రజాసేవకు కట్టుబడి పనిచేస్తోందని, నిరాధార ఆరోపణలను చట్టపరంగా ఎదుర్కొంటామని స్పష్టం చేశారు.

## దేవాలయాల చోరీ కేసులు ఛేదించిన రామడుగు పోలీసులు

### ఒక నిందితుడి అరెస్టు, బంగారం, వెండి ఆభరణాలు, నగదు స్వాధీనం

### డిసిపి వెంకటరమణ, ఎసిపి విజయ్ కుమార్



**కరీంనగర్, ఆగస్టు1(సింగిడి ):** పోలీసు కమిషనరేట్ పరిధిలోని రామడుగు పోలీస్ స్టేషన్ పరిధిలో అర్ధరాత్రి జరిగిన రెండు దేవాలయాల చోరీ కేసులను పోలీసులు అతి తక్కువ సమయంలో చెడించినట్లు శనివారం ఏసిపి కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో కేసు వివరాలను డిసిపి వెంకటరమణ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ కేసులో ఎం.ఏ. అర్షద్ ఖాన్ (30), జగిత్యాల జిల్లా చీలాల్ గ్రామానికి చెందిన వ్యక్తిని అరెస్టు చేసి, అతని వద్ద నుంచి బంగారం, వెండి ఆభరణాలు, నగదు, ద్విచక్ర వాహనం, మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నాట్లు ,నిందితుడి వద్ద నుంచి మూడు వెండి కిరీటాలు, నాలుగు వెండి జంజీరాలు, 1.5 గ్రాముల బంగారు పుస్తెలు, రూ. 9,500 నగదు, టీఎస్--08--ఈబీ--7037 నంబర్ గల ద్విచక్ర వాహనం, మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. అలాగే మల్లికార్జున నగల దుకాణం నుంచి ఒక వెండి కిరీటం, ఒక వెండి చంద్రవంక, 2.5 గ్రాముల బంగారు పుస్తెలను కూడా స్వాధీనం చేసుకున్నారు. సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో రాత్రి వేళల్లో దేవాలయాల తాళాలు పగులగొట్టి లోపలికి ప్రవేశించి ఆభరణాలు, హుండీల్లోని నగదు దొంగిలిస్తున్నట్లు పోలీసుల విచారణలో తేలింది. ఈ క్రమంలో జూలై 25వ తేదీ తెల్లవారుజామున వేదిర గ్రామంలోని శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయంలోకి చొరబడి సుమారు ఒక గ్రాము బంగారు పుస్తెలు, 14 గ్రాముల వెండి పుస్తెలు, హుండీలోని సుమారు రూ. 4,500 నగదును అపహరించినట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసును స్వల్ప వ్యవధిలో ఛేదించిన రామడుగు పోలీసులను ఉన్నతాధికారులను డిసిపి వెంకటరమణ, ఏసిపి విజయ్ కుమార్ అభినందించారు. ఈ విలేకరుల సమావేశంలో సిఐ నరేష్, ఎస్ఐ పాల్గొన్నారు.

## ప్రచారం కోసం ప్రజలను తప్పుదోవ పట్టించొద్దు

### 11వ డివిజన్ అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ సహకారంతోనే పూర్తి చేస్తామని స్పష్టం

### డిప్యూటీ మేయర్ సునీల్‌రావుపై కార్పొరేటర్ నర్మదా నర్సన్న విమర్శలు



**కరీంనగర్, ఆగస్టు 1(సింగిడి):** 11వ డివిజన్ అభివృద్ధిపై డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్‌రావు చేస్తున్న ప్రకటనలు ప్రజలను తప్పుదోవ పట్టించే రాజకీయ ప్రచారమేనని 11వ డివిజన్ కార్పొరేటర్ ఆకుల నర్మదా నర్సన్న విమర్శించారు. శనివారం మీడియాతో మాట్లాడిన ఆమె, మేయర్‌గా పూర్తి అధికారాలు ఉన్న సమయంలో ప్రజల వినతులను పట్టించుకోని వారు, ఇప్పుడు అభివృద్ధి పనులకు తామే కారణమని చెప్పుకోవడం ప్రజలను మోసం చేయడమేనని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో నిధులు పూర్తిగా విడుదల కాకపోవడంతో పలు పనులు నిలిచిపోయాయని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం వాటికి నిధులు మంజూరు చేసే ప్రక్రియను ముందుకు తీసుకెళ్తోందని తెలిపారు. మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు, కాంగ్రెస్ కరీంనగర్ అసెంబ్లీ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్‌రావు చొరవతో 11వ డివిజన్‌లో సీసీ రహదారులు, భూగర్భ మురుగునీటి కాలువలు, ఇతర మౌలిక వసతుల పనులకు నిధుల మంజూరు ప్రక్రియ కొనసాగుతోందని, త్వరలో పనులు ప్రారంభమవుతాయని చెప్పారు. 15వ ఆర్థిక సంఘం నిధులతో సుమారు రూ. 1 కోటి వ్యయంతో కట్టరాం పూర్--గిద్ద పెరుమాండ్ల దేవాలయం--కోతిరాంపూర్ వరకు తాగునీటి పైప్‌లైన్ పనులు చేపట్టామని, మరో రూ. 1 కోటితో కట్టరాంపూర్ నుంచి లేక్ పోలీస్ స్టేషన్ వరకు కొత్త పైప్‌లైన్ ఏర్పాటు కోసం నిధులు మంజూరయ్యాయని తెలిపారు. టెండర్ ప్రక్రియ అనంతరం పనులు ప్రారంభిస్తామని పేర్కొన్నారు. ఇతరుల కృషికి తామే కారణమని చెప్పుకోవడం రాజకీయ నీతికాదని, ప్రజలు వాస్తవాలను గమనిస్తున్నారని నర్మదా నర్సన్న అన్నారు. డిప్యూటీ మేయర్ పదవికి కార్పొరేటర్ హోదాకు మించిన అధికారాలు లేవని పేర్కొంటూ, ఇతర డివిజన్లలో రాజకీయ ప్రచారం చేయకుండా తమ డివిజన్ సమస్యలపై దృష్టి సారించాలని సునీల్‌రావుకు సూచించారు. 11వ డివిజన్ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సహకారంతో అవసరమైన నిధులు సమకూర్చి అన్ని అభివృద్ధి పనులను పూర్తి చేస్తామని ఆమె స్పష్టం చేశారు. ప్రజాసేవే తమ లక్ష్యమని, ప్రచార రాజకీయాలకు తావు లేదని పేర్కొన్నారు.

## అత్యాధునిక సాంకేతికతతో తక్కువ ఖర్చులో నాణ్యమైన గృహాల నిర్మాణం అవసరం

### నిర్మాణ రంగానికి ఉజ్వల భవిష్యత్..

### సివిల్ ఇంజనీర్లకు భారీ అవకాశాలు

### మాజీ మంత్రి గంగుల కమలాకర్



**కరీంనగర్, ఆగస్టు1(సింగిడి ):** కరీంనగర్ నగరం వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో అత్యాధునిక సాంకేతికతను వినియోగించి తక్కువ ఖర్చుతో నాణ్యమైన గృహాలను నిర్మించాలని మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ పిలుపునిచ్చారు. అసోసియేషన్ ఆఫ్ కన్సల్టింగ్ సివిల్ ఇంజనీర్లు (ఏసీసీఈఐ) కరీంనగర్ కేంద్రం ఆధ్వర్యంలో అంబేద్కర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన 'బిల్డ్ ఎక్స్‌పో--2026' ఆరో ఎడిషన్‌ను ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి, రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రానున్న రోజుల్లో సివిల్ ఇంజనీర్లకు దేశ విదేశాల్లో భారీ డిమాండ్ ఉంటుందని అన్నారు. హైదరాబాద్‌కు దీటుగా కరీంనగర్ అభివృద్ధి చెందుతోందని, నగరాభివృద్ధిలో నిర్మాణ రంగం కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. స్మార్ట్ సిటీగా రూపుదిద్దుకున్న కరీంనగర్‌లో కేబుల్ వంతెన పూర్తయిందని, మానేరు రివర్‌ఫ్రంట్ అందుబాటులోకి వస్తే వేలాది మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ప్రస్తుతం విల్లాలు, అపార్ట్‌మెంట్ల నిర్మాణం వేగంగా సాగుతోందని పేర్కొన్న ఆయన, తాను కూడా సివిల్ ఇంజనీర్‌నేనని గుర్తుచేశారు. కరీంనగర్‌లో శ్వేతా హోటల్ నిర్మించినప్పుడు అనేక సందేహాలు వ్యక్తమైనప్పటికీ, ప్రస్తుతం అక్కడ గదులు దొరకని స్థాయికి చేరుకుందని ఉదాహరణగా చెప్పారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్, మాజీ మేయర్ రవీందర్ సింగ్, కార్పొరేటర్ కాల్వ మల్లేశం, మాజీ కార్పొరేటర్లు బోనాల శ్రీకాంత్, తుల బాలయ్య, ఏసీసీఈఐ కరీంనగర్ కేంద్రం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యామ్నాయ పంటల సాగు విస్తరణకు ప్రత్యేక కార్యాచరణ

- రైతులకు అవగాహన కల్పించడంలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి
- జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా




**కరీంనగర్, ఆగస్టు 1(సింగిడి ):** జిల్లాలో తక్కువ నీటితో సాగయ్యే ఆరుతడి, ప్రత్యామ్నాయ పంటల విస్తరణకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. శనివారం రాత్రి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎంపీడీవోలు, తహసీల్దార్లు, వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు, ఎంపీడీవోలు, తహసీల్దార్లు సమన్వయంతో పనిచేసి ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో గ్రామాల వారీగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించి, తక్కువ నీటితో అధిక లాభాలు ఇచ్చే పంటల సాగును ప్రోత్సహించాలని తెలిపారు. ప్రతి మండలంలో గత ఏడాది సాగు వివరాలు, ప్రస్తుత ఏడాది ప్రతిపాదనలు, ఆరుతడి పంటల విస్తీర్ణంపై సమీక్ష నిర్వహించిన కలెక్టర్, కందులు, పెసలు, పొద్దుతిరుగుడు, కూరగాయలు, పూలు, పప్పుధాన్యాలు, పండ్ల తోటలు, ఆయిల్‌పామ్ వంటి ప్రత్యామ్నాయ పంటల సాగును విస్తరించేలా రైతులను చైతన్యపరచాలని ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల సాధన కోసం క్షేత్రస్థాయిలో అధికారులు చురుకుగా పనిచేయా లని, గ్రామాల వారీగా ఆరుతడి, ప్రత్యామ్నాయ, సేంద్రీయ పంటల సాగుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాస్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి, జిల్లా పరిషత్ ఉప ముఖ్య కార్యనిర్వహణాధికారి పవన్ కుమార్, సహాయ వ్యవసాయ సంచాలకులు, మండల వ్యవసాయ అధికారులు, ఎంపీడీవోలు, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఆదర్శలో బోనాల వేడుకలు



**కాటారం, ఆగస్టు 01 (సింగిడి ):** ఆషాఢ మాసాన్ని పురస్కరించుకొని కాటారం మండలకేంద్రంలోని ఆదర్శ హైస్కూల్‌లో బోనా ల వేడుకలను శనివారం ఘనంగా నిర్వహిం చారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదా యాలను భావితరాలకు పరిచయం చేసే లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అమ్మవారి వేషధారణలో చిన్నారులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. మట్టి కుండల్లో బోనాలు ఎత్తుకుని డప్పు చప్పుళ్లు, పోతరాజుల విన్యాసాలు, శివశక్తుల పూనకాల మధ్య పాఠశాల నుంచి లక్ష్మీదేవర ఆలయం వరకు భక్తిశ్రద్ధలతో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. బోనాల పాటలకు సాంస్కృతి సంప్రదాయాలను చాటి చెప్పే విధంగా విద్యార్థులు చేసిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ జనగామ కరుణాకర్ రావు మాట్లాడుతూ విద్యార్థుల్లో తెలంగాణ సంస్కృతి, సంప్రదా యాలపై అవగాహన పెంపొందించేందుకు , బోనాల పండుగ ప్రాముఖ్యతను తెలియ జేసేందుకు ఈ కార్యక్రమాలను ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ జనగామ కార్తీక్ రావు, ప్రిన్సిపాల్ కృషిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆర్‌జీ-1 ఏరియాలో అన్ని రంగాల్లో పురోగతి

**గోదావరిఖని,ఆగస్ట్ 01(సింగిడి):** సింగరేణి రామగుండం ఆర్‌జీ-1 ఏరియా జూలై-2026లో 3,03,367 టన్నుల బొగ్గు డిస్పాచ్ చేసి, ఓబీ తొలగింపులో 95 శాతం లక్ష్యం సాధించింది. కార్మిక సంక్షేమం, భద్రత, వైద్య సేవలు, నైపుణ్యాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించింది. "ఏక్ పేడ్ మా కే నామ్" కార్యక్రమంలో భాగంగా 10 వేల మొక్కలు నాటడంతో పాటు, నిరుద్యోగ యువతకు శిక్షణ, ఉచిత వైద్య శిబిరాలు, గనుల్లో భద్రతా అవగాహన కార్యక్రమాలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.

## కృష్ణవేణి పాఠశాలలో ఆషాఢ గోరింటాకు సంబరాలు




**గోదావరిఖని, ఆగస్టు 1(సింగిడి):** గోదావరిఖని అడ్డగుంటపల్లిలోని కృష్ణవేణి పాఠశాలలో ఆషాఢ మాసాన్ని పురస్కరించుకొని గోరింటాకు సంబరాలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల కరస్పాండెంట్ మంజుల శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై భారతీయ సంస్కృతి, సంప్రదాయాల్లో గోరింటాకుకు ఉన్న ప్రాధాన్యాన్ని విద్యార్థులకు వివరించారు. పండుగలు, ఆచారాలను భావితరాలకు పరిచయం చేసి సంస్కృతిని పరిరక్షించాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంప్రదాయ దుస్తుల్లో ఒకరికొకరు గోరింటాకు పెట్టుకొని ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బోనాలను విజయవంతం చేయాలి



**సంగారెడ్డి ప్రతినిధి ఆగస్టు 1 (సింగిడి ):** ఆషాడ మాసం సందర్భంగా ఆగస్టు 8న నిర్వహించనున్న మాదిగ బోనాల ఉత్సవాలను ఘనంగా, విజయవంతంగా నిర్వహించాలని కంది గ్రామ సర్పంచ్ చిన్న సాయి శ్రీరామ్ పిలుపునిచ్చారు. శనివారం సంగారెడ్డి ఐబీ ఆవరణలో మాదిగ బోనాల ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బోనాల కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాదిగ బోనాల ఉత్సవ కమిటీ సభ్యులు బంగారు కృష్ణ, కసిని శ్రీకాంత్, గౌతమ్ మాట్లాడుతూ, ఆషాడ మాసం సందర్భంగా మాదిగ సమాజం అంతా ఐక్యంగా పాల్గొని అమ్మవారికి పెద్ద సంఖ్యలో బోనాలు సమర్పించాలని కమిటీ నిర్ణయించినట్లు తెలిపారు. బోనాల ఊరేగింపు సంగారెడ్డి పట్టణంలోని ఐబీ నుంచి అస్తబల్ తోటలోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి, నల్ల పోచమ్మ తల్లి ఆలయం వరకు నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మహిళల బోనాలు, డప్పు కళాకారుల ప్రదర్శనలు, డీజే, జోగినిలు, పోతురాజుల ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగేరి శ్రీనివాస్, పోలీస్ రాంచందర్, తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి వరదపై ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తం

- ముంపు ప్రాంతాల ప్రజలకు పూర్తి అండ
- పునరావాస కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు
- కరకట్ట పనులు వేగవంతం
- లోతట్టు ప్రాంతాలకు ఇందిరమ్మ ఇళ్లు
- మంత్రి సీతక్క



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, ఆగస్టు 1(సింగిడి):** గోదావరి వరద పరిస్థితుల నేపథ్యంలో ములుగు జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో అప్రమత్తంగా పనిచేస్తోందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు. శనివారం ములుగు జిల్లా మంగపేట, ఏటూరు నాగారం, వాజేడు మండలాల్లో పర్యటించిన మంత్రి గోదావరి వరద ప్రవాహాన్ని, ముంపు ప్రాంతాలను, పునరావాస కేంద్రాలను పరిశీలించి అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. మంగపేటలో గోదావరి కరకట్ట నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి, బ్యాక్‌వాటర్ ప్రభావంతో ముంపునకు గురయ్యే కుటుంబాలను ఇప్పటికే పునరావాస కేంద్రాలకు తరలించినట్లు తెలిపారు. అక్కడ ఆశ్రయం పొందుతున్న బాధితులకు ఆహారం, తాగునీరు, వైద్య సేవలు, పారిశుద్ధ్యంతో పాటు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఏటూరు నాగారంలో రామన్నగూడెం పుష్కర ఘాట్ వద్ద వరద పరిస్థితిని సమీక్షించిన మంత్రి, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాలతో గోదావరి ఉప్పొంగుతున్నప్పటికీ ముందస్తు చర్యల వల్ల ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా జిల్లా యంత్రాంగం సమర్థంగా పనిచేస్తోందన్నారు. రామన్నగూడెం, మంగపేట కరకట్ట నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని, లోతట్టు ప్రాంత ప్రజలకు రెండో విడతలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. వాజేడు మండలంలోని ముళ్లకట్ట--పూసూరు వంతెన వద్ద గోదావరి వరద శాంతించాలని మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చీకుపల్లి పెద్దగొల్లగూడెం మధ్య భారీ వర్షాలకు దెబ్బతిన్న డైవర్షన్ రోడ్డును పరిశీలించి పునరుద్ధరణ పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు వరద నీటిని, ఉప్పొంగుతున్న వాగులను దాటే ప్రయత్నం చేయొద్దని, అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండి అవసరమైతే వెంటనే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని మంత్రి సూచించారు. జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, ఐటిడిఏ పీవో లెనిన్ వత్సల్ టోప్పోతో పాటు పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.





## రోడ్డు ప్రమాదంలో యువ ఫోటోగ్రాఫర్ మృతి



**హుజుర్నగర్,ఆగస్టు 01 (సింగిడి):** మఠంపల్లి మండలానికి చెందిన యువ ఫోటోగ్రాఫర్ చిలుకూరు మండలం సీతారామపురం స్టేజ్ సమీపంలో శనివారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, మరో యువకుడు తీవ్రంగా గాయపడి ప్రాణాపాయ స్థితిలో చికిత్స పొందుతున్నాడు. మఠంపల్లి మండల కేంద్రానికి చెందిన భూక్య నరసింహ (19) అనే యువకుడు ఫోటోగ్రాఫర్‌గా పనిచేస్తుండగా, అతను ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని బొలెరో వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నరసింహ తలకు బలమైన గాయం కావడంతో తీవ్రంగా గాయపడ్డాడు. అతనితో పాటు ఉన్న భోజ్య తండాకు చెందిన గుగులోతు గోపి రాములు అలియాస్ కొండకు కూడా తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే 108 అంబులెన్స్ ద్వారా ఇద్దరినీ హుజూర్‌నగర్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ పరీక్షించిన వైద్యులు భూక్య నరసింహ మృతి చెందినట్లు నిర్ధారించారు. గుగులోతు గోపి (రాములు) పరిస్థితి అత్యంత విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం ఖమ్మంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటన మఠంపల్లి ప్రాంతంలో విషాదాన్ని నింపింది. యువ ఫోటోగ్రాఫర్ అకాల మరణంతో కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు కన్నీరుమున్నీ రవుతున్నారు. ప్రమాదంలో చనిపోయిన వ్యక్తి హెల్మెట్ ధరించి ఉంటే తలకు తీవ్ర గాయాల ప్రమాదం తగ్గి ప్రాణాలు దక్కి అవకాశం ఉండేదని పలువురు అభిప్రాయపడుతున్నారు. ద్విచక్ర వాహనదారులు లక్షల కొద్ది వెచ్చించి బైకులు కొంటున్నారు. కానీ ప్రాణాన్ని మాత్రం గాలికి వదిలేస్తున్నారని తప్పనిసరిగా ఐఎస్ఐ ప్రమాణాల హెల్మెట్ ధరించాలని యువత అతివేగాన్ని నివారించాలని సూచిస్తున్నారు హెల్మెట్ ధరించడం వల్ల ప్రమాదాల సమయంలో తలకు తీవ్ర గాయాలు అయ్యే ప్రమాదం గణనీయంగా తగ్గి అనేక సందర్భాల్లో ప్రాణాలు కాపాడుకునే అవకాశం ఉంటుందని పలువురు సూచిస్తున్నారు.

## పెండింగ్ ఇ-పాస్ రశీదులను వెంటనే పూర్తి చేయాలి

**మండల వ్యవసాయాధికారి ఋష్యేంద్రమణి**



**మిర్యాలగూడ, ఆగస్టు 1(సింగిడి):** మిర్యాలగూడ మండల పరిధిలోని అన్ని రిటైలర్లు, హోల్‌సేల్ ఎరువుల డీలర్లు తమ వద్ద పెండింగ్‌లో ఉన్న ఇ-పాస్ స్టాక్ రశీదులను వెంటనే పూర్తి చేయాలని మండల వ్యవసాయాధికారి ఎం. ఋష్యేంద్రమణి సూచించారు. శనివారంమిర్యాలగూడ పట్టణం, మండలంలోని రిటైల్, హోల్‌సేల్ ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి స్టాక్ స్వీకరణ అనంతరం ఇ-పాస్ యంత్రంలో స్టాక్ రశీదులను వెంటనే నమోదు చేసి పూర్తి చేయడం తప్పనిసరి అని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ పెండింగ్‌లు లేకుండా 100 శాతం నమోదు పూర్తి చేయాలని ఆదేశించారు. తనిఖీల సమయంలో పెండింగ్‌లో ఉన్న ఇ-పాస్ రశీదులు గుర్తించినట్లయితే సంబంధిత నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి రైతు తప్పనిసరిగా ఫార్మర్స్ రిజిస్ట్రీ చేయించుకోవాలని, రిజిస్ట్రీ చేయించని రైతులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సబ్సిడీలు అందకపోవడంతో పాటు ఎరువుల పంపిణీలో కూడా ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని తెలిపారు.

# ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠినచర్యలు


**"అరైవ్ అలైవ్" స్పెషల్ డ్రైవ్..**
**50 వాహనాలు సీజ్**
**జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, ఆగస్టు 1 (సింగిడి):** రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నిబంధనల అమలు, ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించే లక్ష్యంతో జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో శనివారం "అరైవ్ అలైవ్" స్పెషల్ డ్రైవ్.. కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కేంద్రంలో జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ స్వయంగా ప్రత్యేక తనిఖీలు చేపట్టి వాహనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసు శాఖ, రవాణా శాఖ అధికారులు సంయుక్తంగా వాహనాల పత్రాలు, డ్రైవింగ్ లైసెన్సులు, హెల్మెట్, సీటుబెల్ట్ వినియోగాన్ని తనిఖీ చేశారు. సరైన పత్రాలు లేకుండా వాహనాలు నడపడం, హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనాలు నడపడం, ఇతర ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించిన వాహనదారులపై మోటారు వాహనాల చట్టం ప్రకారం చలాన్లు విధించారు. నిబంధనలు ఉల్లంఘించిన 50 వాహనాలను సీజ్ చేసి చట్టపరమైన చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలను తగ్గించి ప్రతి ప్రయాణాన్ని సురక్షితంగా మార్చడమే ప్రత్యేక డ్రైవ్ ప్రధాన లక్ష్యమన్నారు. ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా ఐఎస్ఐ ప్రమాణాల హెల్మెట్ ధరించాలని, కార్లలో సీటుబెల్ట్ వినియోగించాలని, వేగ పరిమితులను పాటించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, డ్రైవింగ్ చేస్తూ మొబైల్ ఫోన్ వినియోగించడం ప్రమాదాలకు దారితీస్తుందని హెచ్చరించారు. రోడ్డు భద్రత ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని పేర్కొన్న ఎస్పీ, ట్రాఫిక్ నిబంధనలను స్వచ్ఛందంగా పాటించి "అరైవ్ అలైవ్ -- స్పెషల్ డ్రైవ్" కార్యక్రమానికి ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ తనిఖీల్లో జిల్లా డీటీఓ శ్రీనివాస్, భూపాలపల్లి డీఎస్పీ సంపత్‌రావు, సీఐ నరేష్‌తో పాటు పోలీసు, రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు.



## జిల్లా కాంగ్రెస్ ఎస్సీ విభాగం వైస్ ప్రెసిడెంట్‌గా వెంకటరత్నం



**మిర్యాలగూడ ఆగస్టు 1(సింగిడి):** నల్గొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) ఎస్సీ విభాగం వైస్ ప్రెసిడెంట్‌గా మిర్యాలగూడ మండలం అవంతిపురం గ్రామానికి చెందిన చలిమల్ల వెంకటరత్నంను నియమిస్తూ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ బోడస్వామి శనివారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నియామక పత్రాన్ని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి చేతుల మీదుగా చలిమల్ల వెంకటరత్నం అందుకున్నారు. పార్టీ పట్ల ఆయన చూపిన నిబద్ధత, సేవలను గుర్తించి ఈ బాధ్యతలు అప్పగించినట్లు నాయకులు తెలిపారు. జిల్లా ఎస్సీ విభాగాన్ని మరింత బలోపేతం చేస్తూ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ సందర్భంగా చలిమల్ల వెంకటరత్నం మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి జిల్లాస్థాయి బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేస్తూ ఎస్సీ వర్గాల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుండు నరేందర్, అవంతిపురం సర్పంచ్ వల్దాస్ సుజాత సురేష్, రైనిపాలెం సర్పంచ్ మురళి, మొలకల కాల్వ సర్పంచ్ జోష్ గౌడ్, గ్రామ కమిటీ నాయకుడు దాసరి కుమార్, చలిమల్ల లక్ష్మయ్య, హరిబాబు, బంగారి మహేష్, కోటేశ్, యడవల్లి అంజయ్య, అజయ్, శ్రీను, టాక్ సైదులు తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి కలిసికట్టుగా పని చేద్దాం

- గుడిసెలు లేని తెలంగాణను నిర్మిస్తాం
- మహిళా సంఘాలకు పారిశ్రామికంగా అభివృద్ధి చెందే విధంగా ప్రత్యేక కార్యవర్చన చేపడుతున్నాం
- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**నల్లగొండ ప్రతినిధి ఆగస్టు 1 (సింగిడి):** గ్రామాల అభివృద్ధికి గ్రామస్తులందరూ కలిసికట్టుగా ఉండాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం నల్గొండ జిల్లా, నల్గొండ, తిప్పర్తి మండలాలలో వివిధ గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్నారు. ముందుగా నల్గొండ మండలం, చిన్న సూరారం. గ్రామ హామ్లెట్ గ్రామమైన పావురాల గూడెంలో కోటి 35 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన పిడబ్ల్యుడి రోడ్డును మంత్రి ప్రారంభించారు. చిన్న సూరారం, పెద్ద సూరారం, చందనపల్లి గ్రామాలలో ఏర్పాటుచేసిన సమావేశాలలో గ్రామస్తులతో మాట్లాడారు. మహిళా సంఘాలను బలోపేతం చేసేందుకు ఆర్థికంగా వారి కాళ్లపై వారు నిలబడి సాధికారత సాధించేలా ప్రభుత్వం తరఫున మహిళా సంఘాలతో రైస్ మిల్లులు ,గోదాములు,ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తామని, మహిళలు చిన్నచిన్న వ్యాపారాలతో పాటు, రైస్ మిల్లులు నిర్వహించాలని కోరారు. ఆగస్టు 15 న చిన్న సూరారం గ్రామ మహిళా సంఘాలకు 3 కోట్ల రూపాయలు, పెద్ద సూరారం గ్రామ సంఘాలకు రెండున్నర కోట్లు, చందనపల్లి గ్రామ మహిళా సంఘాలకు కోటి 50 లక్షల రూపాయల రుణాల చెక్కులను అందించనున్నట్లు వెల్లడించారు. చిన్నసూరారం, పెద్దసూరారం గ్రామాల మధ్య వెర్ హోసింగ్ గోదాం లేదా రైస్ మిల్ ఏర్పాటు చేసేందుకు 5 నుండి 10 ఎకరాల స్థలాన్ని చూడాలని అధికారులను మంత్రి ఆదేశించారు. పావురాల గూడెంలో చౌకధర దుకాణాన్ని మంజూరు చేయడమే కాకుండా, వెంటనే డీలర్ ను నియమించాలని ఆదేశించారు. ఆయా గ్రామాలలో నిర్మాణంలో ఉన్న గ్రామ సంఘాల భవనాలను నిర్మాణాన్ని సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. మహిళా సంఘాలకు గరిష్టంగా బ్యాంకు లింకేజీ రుణాలు ఇవ్వాలని డి ఆర్ డి ఓ ను ఆదేశించారు. మహిళలు తీసుకున్న రుణాలను సకాలంలో తిరిగి చెల్లించాలని కోరారు. మహిళలు రుణాలను సద్వినియోగం చేసుకోవాలని తద్వారా కుటుంబాల అభివృద్ధి చెందుతాయన్నారు. నల్గొండ, కనగల్, తిప్పర్తి మండలాలలో మహిళా సంఘాల చేత రైస్ మిల్లులను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం గుడిసెల్లో ఎవరు ఉండరాదన్న ఉద్దేశంతో ప్రతి ఒక్కరికి 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్నదని, మొదటి విడత రాష్ట్రవ్యాప్తంగా ఇండ్లు ఇవ్వడం జరిగిందని,రెండవ విడత గుడిసెలలో నివసించేవారికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ప్లాట్లు ఉన్న వారికి కూడా ఇండ్లు నిర్మించి ఇస్తామని చెప్పారు. అందరికీ రేషన్ కార్డులతో పాటు, సన్న బియ్యం ఇస్తున్నామని,రాష్ట్ర వ్యాప్తంగా మూడు కోట్ల 25 లక్షల మందికి సన్న బియ్యం ఇస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో 20000 కోట్ల రూపాయలతో ఆర్ అండ్ బి రహదారులు నిర్మిస్తున్నా మన్నారు. ఇకపై తాను గ్రామాలలో నిరంతరం పర్యటి స్తానని, వారానికి ఒకరోజు గ్రామాలు తిరుగుతానని, ఆదివారం నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ లో పర్యటిస్తానని, అభివృద్ధి కార్యక్రమాలకు ఎలాంటి నిధుల కొరత లేదని చెప్పారు. చందనపల్లి గ్రామ డంపింగ్ యార్డ్ సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని, గ్రామ సమీపంలో ఉన్న డంపింగ్ యార్డ్ లో చెత్తను ఖాళీ చేయిస్తున్నామని, ప్రజలు లేని చోట డంపింగ్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఇదివరకే జిల్లా కలెక్టర్ ను ఆదేశించినట్లు చెప్పారు. ప్రతి గ్రామంలో ఒక సబ్ స్టేషన్ ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని ,70% గ్రామాలలో సబ్స్టేషన్లు ఉన్నాయని మంత్రి తెలిపారు. అలాగే గ్రామంలోని పాఠశాలలో కంప్యూటర్లు ఏర్పాటు చేసి విద్యార్థులకు కంప్యూటర్ విద్య అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు . జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ ఈ మోహన్, పంచాయతి రాజ్ ఈ ఈ గిరిధర్, ఆర్ అండ్ బి ఈ ఈ శ్రీధర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి లక్ష్మయ్య, విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యురాలు ధనలక్ష్మి, మాజీ జెడ్పిటిసి గుమ్మల మోహన్ రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, తహసిల్దార్ పరశురాం ,ఎంపీడీవో యాకూబ్, అధికారులు,ఆయా గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు ఉన్నారు.



## అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ బాలకృష్ణకు సన్మానం



**హుజూర్‌నగర్, ఆగస్టు 01(సింగిడి):** హుజూర్‌నగర్ కోర్టులో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ (ఏపీపీ)గా నియమితులైన న్యాయవాది కుక్కడపు బాలకృష్ణకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం హుజూర్‌నగర్ పట్టణంలో ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా ధూళిపాల శ్రీనివాసరావు మాట్లాడుతూ, బాలకృష్ణ విద్యార్థి దశలోనే ప్రజా సమస్యలపై చురుకుగా పోరాడుతూ న్యాయవాద వృత్తిని ఎంచుకుని, గత 30 ఏళ్లుగా ప్రముఖ న్యాయవాదిగా విశేష సేవలు అందిస్తూ మంచి గుర్తింపు పొందారని అలాంటి వ్యక్తిని గుర్తించి అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమించిన మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. సన్మానానికి స్పందించిన కుక్కడపు బాలకృష్ణ మాట్లాడుతూ, తన నియామకానికి సహకరించిన మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యుడు సాముల రామిరెడ్డి, హుజూర్‌నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నారపరాజు శ్రీనివాసరావులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ న్యాయబద్ధంగా, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తానని పేర్కొన్నారు. హుజూర్‌నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నారపరాజు శ్రీనివాసరావు, బీసీ సంక్షేమ సంఘం నాయకులు మాట్లాడుతూ, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా బాధ్యతలు చేపట్టిన బాలకృష్ణ ప్రజలకు న్యాయ సేవలు మరింత సమర్థవంతంగా అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం మండల, పట్టణ నాయకులు, న్యాయవాదులు, బార్ అసోసియేషన్ సభ్యులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియకు అందరి సహకారం అభినందనీయం

- జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ రవి




**హనుమకొండ, ఆగస్టు 1 (సింగిడి):** జిల్లాలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా అధికారులు, బీఎల్‌వోలు, బీఎల్ఏలు, గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల సహకారంతో విజయవంతంగా కొనసాగుతున్న నేపథ్యంలో హనుమకొండ జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ఎన్. రవి అభినందనలు తెలియజేశారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతిపై అధికారులతో పాటు గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ పురోగతిని ఇన్‌చార్జి కలెక్టర్ రాజకీయ పార్టీలప్రతినిధులకు వివరించారు. మరణించిన ఓటర్లు, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన ఓటర్ల వివరాలకు సంబంధించి రాజకీయ పార్టీల ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు ఇన్‌చార్జి కలెక్టర్ ఎన్. రవి, వరంగల్ పశ్చిమ ఈఆర్‌వో, హనుమకొండ ఆర్డీవో వెంకటేష్ సమగ్రంగా సమాధానాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి కలెక్టర్ ఎన్. రవి మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ప్రక్రియకు తొలుత నిర్ణయించిన ఆగస్టు 3 గడువును భారత ఎన్నికల సంఘం ఆగస్టు 10 వరకుపొడిగించిందని తెలిపారు. రాష్ట్రంలోని ఇతర జిల్లాలతో పోల్చితే ఎస్ఐఆర్ ప్రక్రియ అమలులో హనుమకొండ జిల్లా మంచి గుర్తింపు పొందిందన్నారు. జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి నిరంతర సమీక్షలు, సమన్వయ చర్యలతో ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా, పకడ్బందీగానిర్వహిస్తున్నట్లు తెలిపారు. బీఎల్‌వోల ద్వారా సేకరించిన ఎస్ఐఆర్ దరఖాస్తుల డిజిటలైజేషన్ వేగంగా కొనసాగుతోందని, ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో మరణించిన, శాశ్వతంగా వలస వెళ్లిన ఓటర్ల వివరాలనురీ-వెరిఫికేషన్ చేస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికీ ఎస్ఐఆర్ ఫారాలను సమర్పించని ఓటర్లు గడువులోగా సంబంధిత బీఎల్‌వోలకు తప్పనిసరిగాఅందజేయాలని సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించి ఏవైనా సందేహాలు ఉంటే తహసీల్దార్ కార్యాలయం, ఆర్డీవో కార్యాలయం లేదా జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన హెల్ప్‌డెస్క్‌లను సంప్రదించాలని కోరారు. ఈ సమావేశంలో హనుమకొండ తహసీల్దార్ రవీందర్ రెడ్డి, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ జగత్ సింగ్, కాంగ్రెస్ పార్టీ తరఫున ఎం.డి. నేహాల్, బీజేపీ తరఫున రావు అమరేందర్ రెడ్డి, ఎలుక నిశాంత్, బీఆర్ఎస్ తరఫున బి. ప్రవీణ్ కుమార్, టీడీపీ తరఫున కుసుమ శ్యామ్ సుందర్, వైఎస్సార్సీపీ తరఫున నాగబెల్లి రజనీకాంత్, ఏఐఎంఐఎం తరఫున సయ్యద్ ఫైజుల్లా, అబ్దుల్ సత్తార్, ఎన్నికల విభాగం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## 2028 ఆగస్టు నాటికి ఎస్ఎల్‌బీసీ సొరంగం పూర్తి చేసి 4 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తాం

- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



**నల్గొండ, ఆగస్టు 01(సింగిడి):** 2028 ఆగస్టు నాటికి ఎస్ఎల్‌బీసీ సొరంగ నిర్మాణాన్ని పూర్తి చేసి నల్గొండ జిల్లాలోని నాలుగు లక్షల ఎకరాలకు సాగునీరు అందించడమే తన లక్ష్యమని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. శనివారం జిల్లాలో పర్యటిస్తూ ఆయన విలేకరులతో మాట్లాడుతూ, ఎస్ఎల్‌బీసీ సొరంగ మార్గం ఇప్పటికే పూర్తై ఉండి ఉంటే ఈ ప్రాంతానికి రెండు పంటలకు సాగునీరు అందేదని, గ్రామాలు నీటి సమస్యల నుంచి విముక్తి పొందేవని అన్నారు. ఎస్ఎల్‌బీసీ ద్వారా సాగునీరు అందించడమే తన ఆశయమని, రైతు బాగుంటేనే సమాజం మొత్తం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రవాణా సౌకర్యాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తోందని, రాష్ట్రవ్యాప్తంగా రూ. 13 వేల కోట్ల వ్యయంతో ప్రధాన రహదారుల నిర్మాణ పనులు చేపట్టామని తెలిపారు. గ్రామాలను మండలాలతో, మండలాలను జిల్లా కేంద్రాలతో అనుసంధానం చేసేలా రోడ్ల నెట్‌వర్క్‌ను బలోపేతం చేస్తున్నామని చెప్పారు.. గత ప్రభుత్వం పనులు పూర్తి చేయకపోవడంతో ఈ ప్రాంత రైతులకు అన్యాయం జరిగిందని విమర్శించారు. శ్రీశైలం జలాశయంలో డెడ్ స్టోరేజ్ ఉన్నప్పటికీ ఎస్ఎల్‌బీసీ ద్వారా నల్గొండ జిల్లాలోని నాలుగు లక్షల ఎకరాలకు రెండు పంటలకు సాగునీరు అందించే అవకాశం ఉండేదని అన్నారు. రైతుల సంక్షేమం కోసం తన సొంత నిధులతో ఎంఆర్‌పీ కాలువల డీసిల్టింగ్, పైపుల పనులు చేపట్టామని, రైతు అభివృద్ధి చెందితే రైతు కూలీలు, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ కూడా బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. వారి వెంట ప్రభుత్ అధికారులు, నాయకులు తదితరులు ఉన్నారు.

## ఆహార నాణ్యత పరిశుభ్రత పట్ల రాజీపడొద్దు

**సర్పంచ్ హసీనాబాను**



**మహదేవపూర్ ఆగస్టు1 (సింగిడి):** వసతి గృహాలలో విద్యార్థులకు నాణ్యమైన ఆహారంతో పాటు పరిశుభ్రత విషయంలో రాజీ పడవద్దని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ సర్పంచ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని గిరిజన బాలికల వసతి గృహాన్ని ఆమె సందర్శించారు. వసతి గృహంలో విద్యార్థులకు అందిస్తున్న ఆహారాన్ని పరిసరాలను , రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఆరోగ్యం, పరిశుభ్రత, పూజాకాహారం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం వాయించడానికి రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల కోసం ఎల్లవేళలా కృషి చేస్తుందని ఆమె తెలిపారు. వస్తది గ్రౌండ్లో ఏమైనా సమస్యలు ఉంటే తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన వివరించారు. ప్రతి విద్యార్థి ఆరోగ్యంగా సురక్షితంగా ఉండేలా అధికారులు సిబ్బంది బాధ్యతగా వ్యవహరించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వార్డు సభ్యులు గడ్డం స్వామి, సమ్మయ్య, చంద్రశేఖర్, మొహమ్మద్ బిన్ వలి, రాములు పాల్గొన్నారు.

# త్యాగానికి ప్రతిరూపం త్యాగరాయ శెట్టి

## నేడు పిట్టి త్యాగరాయ శెట్టి వర్ధంతి

**మద్రాసులోని టి.నగర్ పేరు తెలియని వారుండ రేమో. భారత స్వాతంత్ర్యం సాధించడానికి మ్నుందు , మద్రాస్ ప్రెసిడెన్సీగా, 1947 ఆగస్టు 15 న మద్రాస్ ప్రావిన్స్ గా, 1950 జనవరి 26 న భారత ప్రభుత్వం దీనిని మద్రాస్ రాష్ట్రంగా ఏర్పాటు చేయబడింది.**



1950 లో రాష్ట్రంగా ఏర్పడిన సమయంలో, ప్రస్తుత తమిళనాడు మొత్తం, కోస్తా ఆంధ్ర, రాయలసీమ, ఉత్తర కేరళలోని మలబార్ ప్రాంతం, దక్షిణ కేరళ లోని బళ్లారి ఇందులో భాగంగా ఉండేవి. 1857నాటికి మద్రాసు, కలకత్తా, బొంబాయిలో విశ్వవిద్యాలయాలను ఇంగ్లీషు వారు స్థాపించారు. పాలనా వ్యవహారాలు, రాజకీయ కార్యకలాపాలకు మదరాసు కేంద్రంగా ఉండడం తెలుగు ప్రాంతం అధికంగా మద్రాసు రాష్ట్రంలో అంతర్భాగం కావడం, సాహిత్యం, సినిమా తదితర రంగాలకు మదరాసు ప్రాంతంతో విడదీయరాని సంబంధం ఉండేది. అందుకేనేమో నాటి అపరాధ పరిశోధన రచనలలో (డిటెక్టివ్ నవలలు) మదరాసు, టి.నగర్ ఎక్కువగా చోటు చేసుకునేది. సినీ పరిశ్రమ కేంద్ర స్థానమైన మదరాసులో దక్షిణాది సినీ తారల సినీ తారల చిరునామాలకు సుపరిచిత మైన పేరు టి. నగర్. ఆ పేరు ఎలా వచ్చిందో నేటితరం చాలా మందికి తెలియదు. టి.నగర్ అంటే త్యాగరాయ నగర్. జస్టిస్ పార్టీ తొలి అధ్యక్షులు, మద్రాసు మాజీ మేయర్ సర్ పిట్టి త్యాగరాయ శెట్టి పేరు మీద వెలసినదే టి. నగర్.

త్యాగరాయ శెట్టి మద్రాస్ నగరంలో ఎగత్తూర్ లో 27-4-1852 ఎప్రిల్ 27న న తెలుగు సంపన్న దేవాంగ కుటుంబంలో జన్మించిన చేనేత ముద్దు బిడ్డ. స్వాతంత్ర్యానికి పూర్వమే మద్రాస్ ప్రెసిడెన్సీ కి ముఖ్యమంత్రి అయ్యే అవకాశాన్ని
నైతిక విలువలకు కట్టుబడి తిరస్కరించిన వీరిది మహోన్నత వ్యక్తిత్వం ఆయనది. త్యాగాలతో నైతిక విలువలతో జీవితమంతా
ప్రజా సేవలోనే గడిపిన త్యాగశీలి. త్యాగరాయ శెట్టి గారు ప్రసిద్ధ న్యాయవాది, ప్రముఖ పారిశ్రామికవేత్త, గొప్ప రాజకీయ వేత్త , మూడు రంగాలను చక్కగా సమన్వయం చేసుకుంటూ ప్రజాసేవలో పునీతులు అయ్యారు.
మద్రాస్ నగరంలోనే ప్రాథమిక మరియు ఉన్నత విద్యనభ్యసించి 1873 లో న్యాయ శాస్త్రంలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు.

1882 నుండి1922 వరకు 40 సంవత్సరాల పాటు మద్రాసు ప్రెసిడెన్సీ కార్పొరేషన్ మెంబర్ గాను చివర మూడు సవంత్సరాలు మేయర్ గాను అత్యంత సమర్థవంతంగా, ప్రజా సేవే లక్ష్యంగా పనిచేశారు.

విద్య అభివృద్ధి కొరకు 1897 లో నార్త్ మద్రాస్ హిందూ హైస్కూల్ స్థాపించారు. అంచెలంచెలుగా అభివృద్ధి చెంది1950 నాటికి త్యాగరాయ కళాశాలగా రూపు దిద్దుకుంది. సౌత్ ఇండియా ఛాంబర్ ఆఫ్ కామర్స్ వ్యవస్థాపకుల్లో ఒకరు.1910 నుండి 1921 వరకు ప్రెసిడెంట్ గా పని చేశారు. 1919 లో దివాన్ బిరుదుతో పాటు 1921లో సర్ బిరుదు వరించింది.

త్యాగరాయ శెట్టి మొదట కాంగ్రెస్ వాది. క్రియాశీలక నాయకులు. తరువాత జస్టిస్ పార్టీ కి మొదటి అధ్యక్షులు. మరణించే వరకు జస్టిస్ పార్టీ అధ్యక్షుడిగా పని చేశారు. పెరియార్ రామస్వామి నాయకర్ జస్టిస్ పార్టీ అధ్యక్షుడయ్యాక జస్టిస్ పార్టీని పేరు మార్చి "ద్రవిడ కజగం"గా మార్చారు. అందులోంచే డియంకె, అన్నా డియంకె పుట్టాయి. జస్టిస్ పార్టీ ఆశయాలకు , ద్రవిడ కజగం, డియంకె, అన్నా డియంకె లకు స్ఫూర్తిదాత త్యాగరాయ శెట్టి.

బడుగు బలహీన, అట్టడుగు వర్గాల శ్రేయస్సు లక్ష్యంగా, పెత్తందారీ ఆధిపత్యాన్ని నిరసిస్తూ సి.నటేషన్ మొదలియార్, డాక్టరు టి.ఎం. నాయర్ మరి 30 మంది, ప్రముఖులతో కలిసి జస్టిస్ పార్టీని స్థాపించారు.

1920 లో అయన నాయకత్వం లోనే జస్టిస్ పార్టీ 98 సీట్లకు గాను 63 సీట్లు గెలిచి, అఖండ విజయం విజయం సాధించింది. మద్రాస్ రాష్ట్రానికి ముఖ్య మంత్రిగా త్యాగరాయ శెట్టిని నాటి మద్రాస్ ప్రెసిడెన్సి గవర్నర్ వెల్లింగ్టన్ ఆహ్వానించారు. అయితే త్యాగరాయ శెట్టి నైతిక విలువలకు కట్టుబడి రాజకీయ పార్టీ అధిపతి క్యాబినెట్ లోను కూడా పదవిలో ఉండకూడదన్న "నైతిక కారణంగా" నిరాకరించారు.

దక్షిణాది ప్రజలు ఆదరించి అభిమానించే ప్రజా సేవకుడు ప్రజా నాయకుడు. జీవితమంతా చేనేత ఉద్యమాలకు చేనేత సంఘాలకు చేనేత విద్యార్థులకు విరివిగా విరాళాలు ఇచ్చి సహాయం చేసి, చేనేతను ప్రోత్సహించారు.
సర్ పిట్టి త్యాగరాయ శెట్టి ఏప్రిల్ 28,1925 న తుది శ్వాస విడిచారు. 40 సంవత్సరాల వీరి నిస్వార్థ సేవకు గుర్తింపుగా కార్పొరేషన్ కార్యాలయం ముందు త్యాగరాయ శెట్టి విగ్రహం ప్రతిష్ఠించారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...**
**9440595494**

# హల్వాతో బోర్ కొట్టిందా? ఇలా ట్రై చేయండి..

కావలసిన పదార్థాలు:

1 కప్పు బొంబాయి రవ్వ
2 కప్పుల పాలు
1 కప్పు పంచదార
1 కప్పు దేశీ నెయ్యి
1/2 టీస్పూన్ యాలకుల పొడి
జీడిపప్పు, బాదం, పిస్తా (తరిగినవి)

తయారీ విధానం..
మొదటగా ఒక గిన్నెలో బొంబాయి రవ్వను తీసుకుని, పాలు పోసి బాగా కలపాలి. దీనిని కనీసం ఒకటి నుండి రెండు గంటల పాటు నాననివ్వాలి. ఇలా చేయడం వల్ల రవ్వ పాలను పీల్చుకుని ఉబ్బుతుంది. ఆ తర్వాత మందపాటి అడుగు ఉన్న బాణలిలో నెయ్యి వేసి వేడి చేయాలి. అందులో పంచదార వేసి తక్కువ



మంట మీద కలుపుతూ ఉండాలి. పంచదార పూర్తిగా కరిగి, లేత గోధుమ రంగులోకి (ఝుతీఝుఎవశ్రీఱఓవ) మారిన వెంటనే, ముందుగా పాలలో నానబెట్టుకున్న రవ్వ మిశ్రమాన్ని ఇందులో కలపాలి.

రవ్వను కలిపినప్పుడు మిశ్రమం మొదట గట్టిగా అనిపించినా, కలుపుతూ ఉంటే నెయ్యిలో కలిసి మెత్తబడుతుంది. మధ్యస్థ మంట మీద నిరంతరం కలుపుతూ ఉంటే, అంచుల నుండి నెయ్యి వేరుపడి హల్వా గరుకుగా మారుతుంది. చివరిగా యాలకుల పొడి, డ్రై ఫ్రూట్స్ వేసి రెండు నిమిషాలు ఉంచి స్టవ్ ఆపివేయాలి. పంచదారను మరీ ఎక్కువగా మరిగిస్తే చేదు వచ్చే అవకాశం ఉంది, కాబట్టి రంగు మారగానే రవ్వ కలపడం ముఖ్యం. నెయ్యిని ఉదారంగా వాడటం వల్ల హల్వాయి స్టైల్ రుచి వస్తుంది. సాధారణ హల్వా కంటే భిన్నమైన ఆకృతి, క్యారమెల్ సువాసన మఖండీ హల్వాను ప్రత్యేకంగా చేస్తాయి. ఈ కొత్త రెసిపీతో మీ ఇంటిల్లిపాదికీ తీపి గుర్తులను అందించండి.



# ఎస్‌బీఐలో కేవలం రూ.1 లక్ష డిపాజిట్ చాలు

## రూ.42,524 వడ్డీ.. అద్భుతమైన స్కీమ్

**స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారతదేశపు అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) అతిపెద్ద కస్టమర్ బేస్‌ను కలిగి ఉండటమే కాకుండా, దేశవ్యాప్తంగా అత్యంత విస్తృతమైన శాఖల నెట్‌వర్క్‌ను కూడా కలిగి ఉంది.**




దేశంలోని ఈ అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకు తన ఫిక్స్‌డ్ డిపాజిట్ (ఖీణ) పథకాల ద్వారా తన కస్టమర్లకు ఆకట్టుకునే రాబడులను అందిస్తోంది. ఈ ప్రభుత్వ రంగ బ్యాంకు ప్రస్తుతం తన కస్టమర్ల ఎఫ్‌డీ ఖాతాలపై 3.05% నుండి 7.15% వరకు బంపర్ వడ్డీ రేట్లను అందిస్తోంది. ఇక్కడ కేవలం రూ.1 లక్ష డిపాజిట్‌పై రూ.42,524 వరకు స్థిర వడ్డీ రాబడిని అందించగల ఒక నిర్దిష్ట ఎస్‌బిఐ ఎఫ్‌డీ పథకాన్ని పరిశీలిద్దాం.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో కనీసం 7 రోజుల నుండి గరిష్ఠంగా 10 సంవత్సరాల కాలపరిమితితో ఎఫ్‌డీ ఖాతాను తెరవవచ్చు. ూదీ× 7-రోజుల ఖీణ పథకాలపై 3.05% నుండి 3.65% వరకు; 46 నుండి 179 రోజుల కాలపరిమితి గల పథకాలపై 4.90% నుండి 5.50% వరకు; అలాగే 180 నుండి 210 రోజుల కాలపరిమితి గల పథకాలపై 5.65% నుండి 6.25% వరకు వడ్డీ రేట్లను అందిస్తుంది. అంతేకాకుండా, ఈ ప్రభుత్వ రంగ బ్యాంకు 5 నుండి 10 సంవత్సరాల కాలపరిమితి గల ఎఫ్‌డీ ఖాతాలపై 6.05% నుండి గరిష్ఠంగా 7.15% వరకు వడ్డీ రేట్లను అందిస్తుంది.

ఒక సాధారణ పౌరుడు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో 5 సంవత్సరాల ఎఫ్‌డీ పథకంలో రూ.1 లక్ష జమ చేస్తే, మెచ్యూరిటీ సమయంలో వారికి మొత్తం రూ.1,35,018 లభిస్తుంది. ఇందులో రూ.35,018 వడ్డీ భాగం ఉంటుంది. మీరు సీనియర్ సిటిజన్ అయి ఉండి, ూదీ× 5 సంవత్సరాల ఎఫ్‌డీ పథకంలో రూ.1 లక్ష జమ చేస్తే, మెచ్యూరిటీ సమయంలో మీకు మొత్తం రూ.1,41,826 లభిస్తుంది. ఇందులో రూ.41,826 వడ్డీ ఉంటుంది. అదేవిధంగా మీరు సూపర్ సీనియర్ సిటిజన్ అయి ఉండి ఎస్‌బీఐ 5 సంవత్సరాల ఎఫ్‌డీ పథకంలో రూ.1 లక్ష జమ చేస్తే, మెచ్యూరిటీ సమయంలో మీకు మొత్తం రూ.1,42,524 లభిస్తుంది. ఇందులో రూ.42,524 వడ్డీ ఉంటుంది.

## 8 శాతం పతనమై కోలుకున్న పేటీఎం షేర్లు!

స్టాక్ మార్కెట్
Stock Market

పేటీఎం మాతృ సంస్థ వన్97 కమ్యూనికేషన్స్ షేర్లు నేడు భారీగా పతనమయ్యాయి. పేటీఎం పేమెంట్స్ బ్యాంకింగ్ లైసెన్స్‌ను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రద్దు చేసిన నేపథ్యంలో ఆ ప్రభావం సంస్థ షేర్లపై కనిపించింది. సోమవారం నాటి ట్రేడింగ్ సెషన్‌లో కంపెనీ స్టాక్ ఓ దశలో 8 శాతానికి పైగా పతనమై తర్వాత కోలుకుంది.

మార్కెట్ ప్రారంభమైన కాసేపటికే




పేటీఎం షేరు విలువ ఎన్ఎస్ఈ సూచీలో దాదాపు 8.38 శాతానికి పైగా పడిపోయి రూ.1,051.10కి చేరింది. సెన్సెక్స్‌లో సైతం 8.37 శాతం మేర క్షీణించి రూ.1,051కు చేరుకొని ఆపై కోలుకుంది. మధ్యాహ్నం 1.30 గంటల సమయంలో ఒక శాతం నష్టంతో రూ.1,127.85 వద్ద కదలాడుతోంది. అయితే, ఆర్‌బీఐ పేమెంట్స్ బ్యాంకింగ్ లైసెన్స్ రద్దు చేసినప్పటికీ ఆర్థికంగా తమ కంపెనీపై అది ఎలాంటి ప్రభావం చూపబోదని వన్97 కమ్యూనికేషన్స్ స్టాక్ ఎక్స్ఛేంజీలకు సమాచారం ఇచ్చింది.

## చమురు షాక్ తప్పదు.. గోల్డ్‌మన్ శాక్స్




ప్రముఖ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ గోల్డ్‌మన్ శాక్స్ కూడా చమురు ధరలు నాలుగో త్రైమాసికానికి పెరిగే అవకాశం ఉందని అంచనా వేసింది. బ్రెంట్ 90 డాలర్ల వద్ద, డబ్ల్యూటీఐ 83 డాలర్ల వద్ద ఉండొచ్చని పేర్కొంది. పశ్చిమాసియాలో చమురు ఉత్పత్తి తగ్గొచ్చని తెలిపింది. దీనికితోడు శుద్ధి చేసిన చమురు ఉత్పత్తుల ధరలు భారీగా ఉండటం కూడా అధిక ధరకు ఓ కారణమని పేర్కొంది. పశ్చిమాసియా సంక్షోభానికి షాకులు తోడవుతాయని వెల్లడించింది.

**పెరిగిన ధరలు:** ముడి చమురు ధరలు మళ్లీ పెరిగాయి. నేడు బ్రెంట్ క్రూడ్ ధర 2 శాతం ఎగబాకి 107.49 డాలర్లకు చేరింది. ఏప్రిల్ తర్వాత ఇదే అత్యధిక ధర. ఇక అమెరికాకు చెందిన వెస్ట్ టెక్సస్ ఇంటర్మీడియట్ కూడా 1.77 డాలర్లు ధర పెరిగి 96.17 డాలర్ల వద్దకు చేరింది.

**లాభాల్లో దేశీయ మార్కెట్ సూచీలు**
దేశీయ మార్కెట్ సూచీలు ఈ వారం లాభాల్లో ట్రేడింగ్ మొదలుపెట్టాయి. ఉదయం 9.19 గంటల సమయంలో సెన్సెక్స్ 392 పాయింట్లు పెరిగి 77,056 వద్ద, నిఫ్టీ 126 పాయింట్లు పెరిగి 24,024 వద్ద ట్రేడవుతున్నాయి. ఇక డాలర్‌తో రూపాయి మారకం విలువ 11 పైసలు పడిపోయి రూ. 94.27 వద్ద ట్రేడవుతోంది.

## లాభాల్లో ముగిసిన సూచీలు.. 24 వేల ఎగువకు నిఫ్టీ



**ముంబయి:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. అమెరికా-ఇరాన్ మలి విడత చర్చలపై మళ్లీ ఆశలు చిగురించడంతో మూడు రోజుల వరుస నష్టాలకు బ్రేక్ వేస్తూ సూచీలు నేడు పరుగులు తీశాయి. హర్మూజ్ జలసంధిని తెరిచేందుకు అమెరికా ముందు ఇరాన్ కొన్ని ప్రతిపాదనలు ఉంచిందన్న వార్తలతో సెంటిమెంట్ బలపడింది. ముఖ్యంగా ఫార్మా, రియల్టీ, ఐటీ స్టాక్స్ రాణించడం కలిసొచ్చింది. దీంతో నిఫ్టీ మళ్లీ 24 వేల ఎగువన ముగిసింది.

సెన్సెక్స్ ఉదయం 76,856.05 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 76,664.21) లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 77,420.04 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 639.42 పాయింట్ల లాభంతో 77,303.63 వద్ద ముగిసింది. నిఫ్టీ 194.75 పాయింట్ల లాభంతో 24,092.70 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 94.18గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో సన్‌ఫార్మా, రిలయన్స్, అదానీ పోర్ట్స్, టెక్ మహీంద్రా, మహీంద్రా అండ్ మహీంద్రా స్టాక్స్ లాభపడ్డాయి. యాక్సిస్ బ్యాంక్, బీఈఎల్, ట్రెంట్, ఐసీఐసీఐ బ్యాంక్, ఎటర్నల్ స్టాక్స్ నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 107 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం 4702 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.



మీ జుట్టు పట్టుకుచ్చులా

# మెరవాలంటే.. ఈ టిప్స్ ఫాలో అవ్వండి

చర్మంలాగే, వేసవిలో జుట్టును కూడా జాగ్రత్తగా చూసుకోవాలి. జుట్టును జాగ్రత్తగా చూసుకోకపోతే జుట్టు రాలుతుంది. వేడి కారణంగా తల చర్మం, జిగటగా మారుతుంది.

తల చర్మం సున్నితమైనది. అందువల్ల తల చర్మాన్ని జాగ్రత్తగా చూసుకోవడం అవసరం. వేసవిలో చమట కారణంగా చర్మం వెంటనే జిగటగా మారుతుంది. వేసవిలో జుట్టును జాగ్రత్తగా చూసుకోవాలంటే ప్రతి రెండు మూడు రోజులకు ఒకసారి తలస్నానం చేయడం చాలా అవసరం. దీనివల్ల జుట్టు జిగురుగా ఉండకుండా నిరోధించవచ్చు.

చర్మవ్యాధి నిపుణుల అభిప్రాయం ప్రకారం వేసవి రోజులలో తల చర్మంపై దురద, చుండ్రు వంటి సమస్యలు కూడా తలెత్తుతాయి. సూర్యరశ్మి కూడా తల చర్మం దురద కలిగిండచానికి కారణం అవుతుంది.

తల చర్మం విపరీతంగా దురద పెడుతుంటే వెంటనే డాక్టర్‌ను సంప్రదించి చికిత్స చేయించుకోవాలి. వేసవిలో టోపీ లేదా స్కార్ఫ్ ధరించకుండా ఇంటి నుంచి బయటకు వెళ్లడం మానుకోవాలి.

## 5 శాతం రిబేట్ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి..


### మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్




**జమ్మికుంట,(సింగిడి):** ఇంటి పన్ను వసూళ్లలో రాష్ట్ర ప్రభుత్వం 5 శాతం రిబేట్ ఏర్పాటు చేయగా మున్సిపల్ పరిధిలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అన్నారు. సోమవారం మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ ఆధ్వర్యంలో అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇంటి పన్ను వసూళ్లలో 5 శాతము రిబేట్ ఏర్పాటు చేయగా, మున్సిపల్ చైర్మెన్, వైస్ చైర్మెన్, పాలకవర్గం, ప్రజాప్రతినిధులు, వ్యాపార వాణిజ్య వర్గాలు, ప్రజల సహాయ సహకారాలతో ఇప్పటి వరకు స్థానిక మున్సిపాలిటీలో కోటి 42లక్షల రూపాయలు చెల్లించారని, రిబేట్ 5 శాతం సద్వినియోగం చేసుకొని, వారు ఈ నెల చివరి వరకు ఇంటి పన్ను చెల్లించి, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, ఆర్.ఐ భాస్కర్, సీనియర్ అసిస్టెంట్ వాణి, వార్డ్ ఆఫీసర్స్ లతో పాటు పలువురు మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మొండికుంటలో శనివారం సంతకు శ్రీకారం...

### మన గ్రామ సంత – మన అభివృద్ధి బాట



**అశ్వాపురం, (సింగిడి):** అశ్వాపురం మండలం మొండికుంట గ్రామపంచాయతీలో ప్రతి శనివారం నిర్వహించనున్న సంత ఏర్పాట్లపై సర్పంచ్ మర్రి సంధ్య ప్రచారం మరింత వేగవంతం చేశారు. మే నెల రెండవ తేది నుంచి ప్రారంభం కానున్న ఈ సంతను విజయవంతం చేయాలనే ఉద్దేశంతో, ఈరోజు అశ్వాపురంలో జరుగుతున్న వారాంతపు సంతలో స్వయంగా పాల్గొని ప్రచారం చేపట్టారు.పంచాయతీ కార్యదర్శి సంధ్య, గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి సర్పంచ్ మర్రి సంధ్య దుకాణదారులు, వ్యాపారులను నేరుగా కలుసుకుని పాంప్లెట్లు పంపిణీ చేశారు. మొండికుంటలో ప్రతి శనివారం జరిగే సంతకు తప్పకుండా హాజరై వ్యాపారాలు నిర్వహించుకోవాలని ఆహ్వానించారు.సంతలో పాల్గొనే వ్యాపారులకు తగిన స్థల ఏర్పాట్లు, తాగునీరు, పారిశుద్ధ్యం వంటి మౌలిక సౌకర్యాలు కల్పించేందుకు గ్రామపంచాయతీ కట్టుబడి ఉందని తెలిపారు. ఈ సంత ద్వారా గ్రామ ప్రజలకు తక్కువ ధరల్లో నాణ్యమైన వస్తువులు అందుబాటులోకి రావడంతో పాటు, స్థానిక వ్యాపారులకు ఆదాయం పెరుగుతుందని పేర్కొన్నారు.గ్రామ అభివృద్ధికి సంత కీలకంగా మారాలని, అందరూ కలిసి సహకరించాలని కోరారు.

ప్రభాతనవ SINGIDI తెలుగు దినపత్రిక
సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
Singidi
ఆదివారం
2-7-2026

# ప్రజా సమస్యలపై దేశవ్యాప్తంగా ఆందోళనలకు పిలుపు

## క్విట్ ఇండియా స్ఫూర్తితో ఆగస్టు 10న జైల్‌భరో కార్యక్రమం




**అశ్వాపురం, (సింగిడి) :** కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు సమరశంఖం పూరించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఆగస్టు 10న దేశవ్యాప్తంగా నిర్వహించనున్న జైల్ భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. శుక్రవారం అశ్వాపురంలోని మంచికంటి భవన్‌లో సీఐటీయూ, రైతు సంఘం, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మండల సదస్సు...జె. రామలక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్, సీఐటీయూ జిల్లా కోశాధికారి జి. పద్మ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా రేపాకుల శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ సంస్థలకు అప్పగిస్తూ ప్రజా సంపదను ప్రైవేటీకరిస్తోందని విమర్శించారు. కార్పొరేట్ సంస్థల ప్రయోజనాల కోసం 29 కార్మిక చట్టాలను సవరించడం ద్వారా ఎనిమిది గంటల పని హక్కు, ఉద్యోగ భద్రత, కనీస వేతన హక్కు, కార్మిక సంఘాలు ఏర్పాటు చేసుకునే హక్కులను బలహీనపరిచిందని ఆరోపించారు.రైతులు పండించిన పంటలకు చట్టబద్ధమైన కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ) కల్పించాలని దేశవ్యాప్తంగా డిమాండ్ ఉన్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదన్నారు. అమెరికాతో కుదుర్చుకుంటున్న వాణిజ్య ఒప్పందాల వల్ల దేశీయ రైతాంగం నష్టపోతుందని పేర్కొన్నారు. పత్తి, మొక్కజొన్న, పాల ఉత్పత్తులు, కోడి కాళ్ల దిగుమతులకు సంబంధించిన ఒప్పందాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని బలహీనపరుస్తూ గ్రామీణ పేదల జీవనోపాధిపై కేంద్ర ప్రభుత్వం దెబ్బతీస్తోందని విమర్శించారు. అలాగే కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన విబీజీఆర్‌ఏఎం చట్టం, నూతన విత్తన చట్టం, నూతన విద్యుత్ చట్టాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ చట్టాల వల్ల రైతులు, కార్మికులు, సామాన్య ప్రజలపై అదనపు భారాలు పడతాయని అన్నారు. క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ఆగస్టు 10న దేశవ్యాప్తంగా నిర్వహించే జైల్ భరో కార్యక్రమంలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు గద్దల శ్రీనివాసరావు, రైతు సంఘం మండల కార్యదర్శి సాంబశివరావు, మండల నాయకులు అశోక్‌రెడ్డి, జె. రామలక్ష్మి, సరిత, రమణ, పూలమ్మ, ఉప్పలమ్మ, విజయలక్ష్మి, పద్మ, కనకమ్మ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన అభ్యుదయ గర్జన సమావేశాన్ని విజయవంతం చేద్దాం: కోడిగంటి సాయి



**రేవల్లి, (సింగిడి) :** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని భూత్పూర్ రోడ్డులోని ఏ.ఎస్.ఎన్. ఫంక్షన్ హాల్లో ఆగస్టు 1న నిర్వహించనున్న జనసేన అభ్యుదయ గర్జన సమావేశాన్ని విజయవంతం చేయాలని వనపర్తి నియోజకవర్గ జనసేన నాయకులు కోడిగంటి సాయి పిలుపునిచ్చారు. ఈ సమావేశం ఉదయం 11 గంటలకు ప్రారంభమవుతుందని, రాష్ట్ర నాయకులు రామ్ తాళ్లూరి ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. వనపర్తి నియోజకవర్గంలోని జనసేన నాయకులు, వీర మహిళలు, జనసైనికులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## 'ఉపాధి' ఉద్యోగులకు పే స్కేల్ అమలు చేయాలి



**మహాముత్తారం, (సింగిడి) :** ఎస్‌ఆర్డీఎస్ ఎఫ్టీఈ ఉద్యోగులకు వెంటనే పే స్కేల్ అమలు చేయడంతో పాటు మూడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండల కేంద్రంలో ఉపాధిహామీ ఉద్యోగులు పెన్డౌన్ నిర్వహించారు. ఉద్యోగులు గత రెండు దశాబ్దాలుగా గ్రామీణాభివృద్ధి కార్యక్రమాల్లో సేవలందిస్తున్నప్పటికీ, వేతనాలు 3--4 నెలల ఆలస్యంగా చెల్లించడం వల్ల తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. పే స్కేల్ అమలు, పెండింగ్ వేతనాల విడుదల, క్యాడర్ స్ట్రెంత్ ఖరారు, పదోన్నతులు, బదిలీలు, కెరీర్ అడ్వాన్స్‌మెంట్ పాలసీ అమలు తదితర డిమాండ్లను ఆగస్టు 15లోపు పరిష్కరించాలని కోరారు. లేనిపక్షంలో ఆగస్టు 16 నుంచి రాష్ట్రవ్యాప్తంగా దశలవారీ నిరసనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ ఎం. కుమారస్వామి, టెక్నికల్ అసిస్టెంట్లు ఎం. రవీందర్, ఎల్. సురేందర్, బీఎఫ్‌టీ డి. ప్రమీల, కంప్యూటర్ ఆపరేటర్లు డి. రాజ్‌కుమార్, ఎండీ షఫీద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలకు కుప్పకూలిన గూడు..!

### నిలువనీడ కోల్పోయిన పేద మహిళ



**మహాముత్తారం, (సింగిడి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం యామన్‌పల్లి గ్రామానికి చెందిన కొయ్యల రాజక్క అనే మహిళ నివాసం ఉంటున్న ఇల్లు గురువారం అర్ధరాత్రి కురిసిన భారీ వర్షాలకు పూర్తిగా నేలమట్టమైంది. ఒక్కసారిగా ఇల్లు కూలిపోవడంతో ఆమె నిరాశ్రయురాలిగా మారింది. ఇంట్లోని నిత్యావసర సామగ్రి, గృహోపకరణాలు కూడా దెబ్బతిన్నాయి. అదృష్టవశాత్తూ ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. అయితే నివసించడానికి సైతం చోటు లేక తీవ్ర ఆందోళనలో ఉన్న బాధితురాలు ప్రభుత్వ సాయంపైనే ఆశలు పెట్టుకుంది. తాను అత్యంత నిరుపేదనని, సొంతంగా ఇల్లు నిర్మించుకునే ఆర్థిక స్థోమత లేదని పేర్కొంటూ ఇందిరమ్మ గృహ పథకం కింద వెంటనే ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కొయ్యల రాజు వేడుకుంది. సంబంధిత అధికారులు వెంటనే ఘటనాస్థలాన్ని సందర్శించి నష్టాన్ని అంచనా వేసి తక్షణ ఆర్థిక సాయం అందించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## ప్రజల మనసును గెలిచిన వ్యక్తి పెద్ది సుదర్శన్ రెడ్డి

### ఆయన మృతి బాధాకరం
### బిఆర్ఎస్ పార్టీ నాయకులు శేరినారాయణ రెడ్డి



**కొడంగల్, (సింగిడి) :** బిఆర్ ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే, ఉద్యమనేత పెద్దిసుదర్శన్ రెడ్డి ప్రజల మనసును గెలిచిన వ్యక్తి అని, మృతి బాధాకరం అని బొంరాస్ పేట్ మండల బిఆర్ ఎస్ పార్టీ నాయకులు, మాజీ వైస్ ఎంపిపి శేరినారాయణ రెడ్డి అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు జరిగిన మలిదశ ఉద్యమంలో సుదర్శన్ రెడ్డి పాత్ర మాటల్లో చెప్పలేనిదని, ప్రాణాలకు తెగించి పోరాడిన వారిలో సుదర్శన్ రెడ్డి పాత్ర గొప్పదని పేర్కొన్నారు. నర్సంపేట ఎమ్మెల్యే గా ప్రజాసేవలో ఏనాడూ రాజీపడలేదని,అంకిత భావంతో పని చేసి ప్రజల మన్ననలు పొందారని గుర్తు చేశారు. ఆయన మృతి పట్ల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

## సీజనల్ వ్యాధులు సోకకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

### మున్సిపల్ చైర్ పర్సన్ జింక సువర్ణ రవి యాదవ్




**అమరచింత, (సింగిడి) :** సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పజలు జాగ్రత్తలు తీసుకోవాలని మునిసిపాలను చైర్ పర్సన్ జింక సువర్ణ రవి యాదవ్, కమిషనర్ నూరుల్ నజీబ్ అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ఆదేశాల మేరకు శుక్రవారం అమరచింత మునిసిపాలిటీ కేంద్రంలోని మూడవ వార్డులో ఫ్రైడే - ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్, కమిషనర్, వార్డు కౌన్సిలర్ తిరుమలేష్, డాక్టర్ మానస మాట్లాడుతూ మూడో వార్డులో కాలనీవాసులు అందరు ఒకే దగ్గర చెత్త వేయడాన్ని చూసి వారికి సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. మున్సిపాలిటీ సిబ్బంది చేత చెత్తనంత తొలగించి డంపు యార్డుకు తరలించారు. అనంతరం కాలనీ వాసులతో మాట్లాడుతూ చెత్తను చెత్త బండిలో వేయాలని అలా కాకుండా కాలనీ మధ్యలో వేస్తే ఆ కాలనీవాసులు అందరికీ వ్యాధులు సోకుతాయని తెలిపారు. చెత్త బండి లోనే పొడి చెత్త తడి చెత్తను వేరు చేసి వేయాలని సూచించారు. అనంతరం చెత్తను తొలగించిన ప్రాంతంలో బ్లీచింగ్ పౌడర్ లు చల్లారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, పురపాలక సిబ్బంది, ఆశా వర్కర్లు కాంగ్రెస్ నాయకులు జింక రవి, రవికాంత్ కమలాకర్ గౌడ్ తో పాటు పార్శిద సిబ్బంది పాల్గొన్నారు.

# మేఘ ఉచిత వైద్య శిబిరం




**అల్వాల్, (సింగిడి) :** :లయన్స్ క్లబ్ ఆఫ్ మేడ్చల్ సహకారంతో గణేష్ టెంపుల్ అల్వాల్ మెయిన్ రోడ్డు వద్ద,ఏ1 కేర్ హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో జనరల్ చెకప్, ఊపిరితిత్తుల పరీక్ష, ఆర్థోపెడిక్ బిపి మొదలగు వాటికి ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎస్ పి అశోక్( ఎండి), లయన్స్ క్లబ్ సభ్యులు లయన్ బాలసుధన్, లయన్ శ్రీధర్ రెడ్డి, జోనల్ చైర్పర్సన్ జ్యోతి మనోజ్, తాజేందర్ కోర్, నాజ్,అజయ్ గార్గ్,శ్రీరాములు, సిమర్జిత్ సింగ్ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రముఖ న్యాయవాది ఎం.ఏ. అబ్దుల్ రజాక్‌కు ఘన నివాళులు


### న్యాయవాదుల సంఘం, అంబేద్కర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నివాళులర్పణ -- కుటుంబ సభ్యులకు పరామర్శ



**కొత్తగూడెం(చుంచుపల్లి), (సింగిడి) :** ప్రముఖ సీనియర్ న్యాయవాది, అంబేద్కర్ వాది, మాజీ మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యుడు స్వర్గీయ ఎం.ఏ. అబ్దుల్ రజాక్ (65) అకాల మృతిపై న్యాయవాదుల సంఘం, భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం ప్రతినిధులు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. శుక్రవారం చుంచుపల్లి హౌసింగ్ బోర్డ్‌లోని ఆయన స్వగృహాన్ని సందర్శించి పార్థివదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రెండు నిమిషాల పాటు మౌనం పాటించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మాజీ న్యాయాది పతి మెండు రాజమల్లు, భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ మాట్లాడుతూ, అబ్దుల్ రజాక్ జీవితాన్ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని పేర్కొన్నారు. పేద ప్రజలకు న్యాయ సహాయం అందించడంలో, సమ సమాజ స్థాపన కోసం పోరాడడంలో, అంబేద్కర్ సిద్ధాంతాల ప్రచారంలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. కొత్తగూడెంలో సీనియర్ న్యాయవాదిగా, కాంగ్రెస్ పార్టీ లీగల్ అడ్వైజర్‌గా, న్యాయశాస్త్రంలో అపార పాండిత్యం కలిగిన వ్యక్తిగా, అన్యాయానికి ఎదురొడ్డి నిలిచిన ధీరుడిగా, రచనా నైపుణ్యం, వాగ్ధాటి, మానవత్వంతో ప్రజల అభిమానాన్ని సంపాదించుకున్న వ్యక్తిగా రజాక్ సేవలను గుర్తు చేసుకున్నారు. జూలై 30 తెల్లవారుజామున గుండెపోటుతో ఆయన కన్నుమూశారని, గత ఏడాదే ఆయన సతీమణి కూడా మరణించగా, ప్రస్తుతం న్యాయశాస్త్రం అభ్యసిస్తున్న ఒక కుమారుడు ఉన్నారని తెలిపారు. త్వరలో అబ్దుల్ రజాక్ స్మారకార్థం సంయుక్త ఆధ్వర్యంలో సంతాప సభను ఘనంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అబ్దుల్ రజాక్ పార్థివదేహాన్నిదర్శించి నివాళులర్పించిన వారిలో కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, మేయర్ మూడ్ గణేష్, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కే. సాబీర్ పాషా తదితరులు ఉన్నారు. అంతిమయాత్రలో ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్, రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షుడు నయీమ్ ఖురేషి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సెషన్స్ జ్యుడీషియరీ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ మెండు రాజమల్లు, జనప గోపీకృష్ణ, కాసాని రమేష్, సాయి కృష్ణ, సబ్బారపు మధుసూదన్ చిన్ని, సోమరాజ్, గుండా రమేష్, పీ. సురేందర్, సల్మాన్ ఖాన్ తోతా, అల్లి శంకర్, సినీనటుడు తాండూర్ ధనరాజ్, జహంగీర్ ఖాన్, మహమ్మద్ షఫీ అహ్మద్, కేదాసి పీటర్ బాబు, అన్వర్ భాయ్, బిక్కులాల్, పాషా భాయ్, అడ్వకేట్ శ్రీనివాస్, రమేష్, బొమ్మెర అశోక్, మచ్చ పృథ్వీరాజ్, రాజేశ్వరరావు, సాయికుమార్ తదితరులు పాల్గొని అబ్దుల్ రజాక్‌కు ఘన నివాళులర్పించారు.

## ఆగస్టు 15లోపు కురుమ కార్పొరేషన్ ఏర్పాటు

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య
- కురుమల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ



**ఆలేరు, (సింగిడి) :** రాష్ట్రంలో కురుమ కార్పొరేషన్ ఏర్పాటుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఆగస్టు 15వ తేదీలోపు కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చినట్లు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య తెలిపారు. శుక్రవారం హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, కురుమ సంఘం రాష్ట్ర చైర్మన్, మాజీ ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేశం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి శాలువాతో ఘనంగా సన్మానం చేసి, కురుమ సామాజిక వర్గానికి సంబంధించిన పలు కీలక అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. సమావేశంలో ప్రధానంగా కురుమ కార్పొరేషన్ ఏర్పాటు అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లగా, ఆగస్టు 15వ తేదీలోపు కార్పొరేషన్‌ను ఏర్పాటు చేస్తామని సీఎం హామీ ఇచ్చినట్లు బీర్ల అయిలయ్య వెల్లడించారు. ఎన్నో ఏళ్లుగా కురుమ సామాజిక వర్గం ఎదురుచూస్తున్న ఆకాంక్ష నెరవేరబోతోందని, ముఖ్యమంత్రి ఇచ్చిన హామీతో రాష్ట్రవ్యాప్తంగా కురుమ సమాజంలో ఆనందం వెల్లివిరుస్తోందని ఆయన పేర్కొన్నారు. కురుమల సామాజిక, ఆర్థిక అభివృద్ధికి కార్పొరేషన్ ఏర్పాటు కీలక మైలురాయిగా నిలుస్తుందని, దీని ద్వారా ఆ వర్గానికి మరిన్ని సంక్షేమ పథకాలు, స్వయం ఉపాధి అవకాశాలు, ఆర్థిక సహాయ కార్యక్రమాలు మరింత సమర్థవంతంగా అందే అవకాశం ఉంటుందని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యావత్ కురుమ కులస్తుల తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, కురుమ సంఘం రాష్ట్ర చైర్మన్ ఎగ్గే మల్లేశం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కురుమల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు సామాజిక న్యాయానికి నిదర్శనమని వారు పేర్కొన్నారు.

## తుమ్మలచెరువు ఆయకట్టుకు సీతారామ జలాలు విడుదల చేయాలి

### ఇరిగేషన్ ఈఈకు మొండికుంట,సీతారాంపురం సర్పంచ్‌ల విజ్ఞప్తి



**అశ్వాపురం, (సింగిడి) :** ఈ ఖరీఫ్ సీజన్‌లో తుమ్మలచెరువు ఆయకట్టుకు సీతారామ ప్రాజెక్టు ద్వారా సాగునీరు విడుదల చేయాలని కోరుతూ ఇరిగేషన్ శాఖ ఈఈ లిలితెల్లం వెంకటేశ్వర్లులిలికు మొండికుంట గ్రామ సర్పంచ్ లిలిమర్రి సంధ్య, సీతారాంపురం గ్రామ సర్పంచ్ సప్క పిచ్చయ్య శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావంతో ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో తుమ్మలచెరువులో నీటి నిల్వలు లేక రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు. ఇప్పటికే రైతులు నార్లు పోసి ఖరీఫ్ సాగుకు సిద్ధమయ్యారని, ఈ పరిస్థితుల్లో తక్షణమే సీతారామ కెనాల్ లేదా మారెళ్లపాడు మార్గం ద్వారా తుమ్మలచెరువు ఆయకట్టుకు సాగునీరు విడుదల చేసి రైతులను ఆదుకోవాలని అధికారులను కోరారు. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని వెంటనే చర్యలు చేపట్టి సాగునీటిని అందించాలని వారు ఇరిగేషన్ అధికారులను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ డీఈ శ్రీనివాస్, మాజీ సర్పంచ్ మర్రి మల్లారెడ్డి, దైదా నారాయణరెడ్డి, బద్దం వెంకటరెడ్డి, ముద్దం సైదిరెడ్డి, మండడి అరుణాకర్ రెడ్డి, సంద్ర లక్ష్మణరావు తదితర రైతులు పాల్గొన్నారు.

## భాజపా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యవర్గ సభ్యుడిగా యంపల్ల సిద్ధారెడ్డి నియామకం



**అశ్వాపురం, (సింగిడి) :** భారతీయ జనతా పార్టీ (భాజపా) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యవర్గ సభ్యుడిగా అశ్వాపురం మండలం రామచంద్రాపురం గ్రామానికి చెందిన యంపల్ల సిద్ధారెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి పాల్వంచలో నిర్వహించిన కార్యక్రమంలో సిద్ధారెడ్డికి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా యంపల్ల సిద్ధారెడ్డి మాట్లాడుతూ తనపై విశ్వాసం ఉంచి జిల్లా కార్యవర్గంలో అవకాశం కల్పించిన జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డికి, రాష్ట్ర నాయకుడు ముస్కు శ్రీనివాస రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ సిద్ధాంతా లకు కట్టుబడి పనిచేస్తూ అశ్వాపురం మండలంలో భారతీయ జనతా పార్టీని మరింత బలోపేతం చేసేందుకు అంకితభావంతో కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పగడాల కృష్ణారెడ్డి, పూసం శ్రీనివాసరావు తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రేవల్లిలో ఏబీ స్విచ్‌ల ఏర్పాటుతో విద్యుత్ సమస్యలకు చెక్

### రేవల్లి మండల ఇన్చార్జి ఏఈ సురేష్ చారి



**రేవల్లి, (సింగిడి) :** రేవల్లి మండల కేంద్రంలోని వ్యవసాయ ఫీడర్‌కు ఏబీ స్విచ్‌లు ఏర్పాటు చేయడంతో రైతులకు, పట్టణ విద్యుత్ వినియోగదారులకు గణనీయమైన ప్రయోజనం కలగనుంది. ఇకపై వ్యవసాయ లైన్‌లో ఎక్కడైనా బ్రేక్‌డౌన్ జరిగినా సిబ్బంది కేవలం 10 నిమిషాల్లో సమస్యను గుర్తించి మరమ్మతులు చేపట్టే అవకాశం ఉంటుంది. అలాగే గతంలో ఏదైనా రైతు పొలంలో ఫ్యూజ్ పోయినా లేదా వ్యవసాయ లైన్‌లో లోపం ఏర్పడినా, రేవల్లి పట్టణ ప్రజలకు కూడా విద్యుత్ సరఫరా నిలిచిపోయేది. ఏబీ స్విచ్‌ల ఏర్పాటు అనంతరం వ్యవసాయ, పట్టణ విద్యుత్ సరఫరాలను అవసరానికి అనుగుణంగా వేర్వేరుగా నిర్వహించేందుకు వీలుకావడంతో ఇకపై ఆ సమస్య తలెత్తదని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు.

## పెద్ది మృతికి పలువురి నేతల ప్రగాఢ సంతాపం

**హన్మకొండ, (సింగిడి) :** ఉద్యమకారుడు, నర్సంపేట మాజీ శాసనసభ్యులు, పెద్ది సుదర్శన్ రెడ్డి అకాల మృతిపట్ల వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే రిటైర్డ్ ఐ పీ ఎస్ అధికారి కే ఆర్ నాగరాజు తమ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పెద్ది పోషించిన పాత్ర కీలకమైందని కొనియాడారు. నర్సంపేట ఎమ్మెల్యేగా ప్రజల పట్ల చూపిన అంకితభావంతో చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ప్రజలతో మమేకమై, నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధిలో తన వంతు పాత్ర పోషించి చేసిన అభివృధి పనులు ఎప్పటికీ గుర్తుండిపోతాయని అన్నారు. ఆయన మరణం తెలంగాణ రాజకీయాలకు, ఉమ్మడి వరంగల్ జిల్లాకు తీరని లోటని వారు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా దివంగత పెద్ది సుదర్శన్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు,అభిమానులకు, అనుచరులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## స్కూల్ గ్రౌండ్‌లో మూత్రశాలలు ఏర్పాటు చేయాలి



**అమరచింత, (సింగిడి) :** అమరచింత హై స్కూల్ గ్రౌండ్ లో మూత్రశాలలు ఏర్పాటు చేయాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కే రాఘవేంద్ర డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు టీ రాఘవేంద్ర జిల్లా కమిటీ సభ్యులు బాలకృష్ణ మాట్లాడుతూ అమరచింత హై స్కూల్ గ్రౌండ్ లో ఉదయం, సాయంత్రం వ్యాయామం చేసేవారు క్రీడాకారులు కానీ అలాగే వాకర్స్ కానీ అందరు కూడా బహిరంగంగా మూత్రం చేసే పరిస్థితి ఏర్పడిందని దాని వలన స్కూల్లో చదువుకుంటున్నటువంటి విద్యార్థులకు అనారోగ్య సమస్యలు వస్తున్నవి ఆ విద్యార్థులు ఏదైనా ఆటలు ఆడే సమయంలో అందరూ మూత్ర విసర్జన చేసిన దాంట్లోనే తిరిగే పరిస్థితి అలాగే దుర్వాసనతో విద్యార్థులకు ఉపాధ్యాయులకు ఇబ్బంది అవుతుంది కాబట్టి ఆర్టీసీ బస్టాండ్లలో మూత్రశాలలు ఏ విధంగా అయితే పురుషులకు ఉంటాయో అలా గ్రౌండ్ లో ఏదో ఒక మూలకు మూత్రశాలలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గ్రౌండ్ మొత్తం పందుల బెడద ఎక్కువ ఉంది కాబట్టి దానిపై కూడా దృష్టి పెట్టి గ్రౌండ్ ని శుభ్రపరచాలని కమీషనర్ కు వినతి పత్రం అందజేసి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు రాము షారుఖ్,పోషన్న, రుక్మదిన్ తదితరులు పాల్గొన్నారు.

## యాదయ్యకు ఉద్యమకారుల సత్కారం



**అల్వాల్, (సింగిడి) :** మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ జాయింట్ కమిషనర్ తిప్పర్తియాదయ్య, డిప్యూటీ కమిషనర్ మోహన్ రెడ్డి పదవి విరమణ సందర్భంగా అల్వాల్ ఉద్యమకారులు ఘనంగా వారికి సత్కరించారు. ఈ కార్యక్రమంలో సురేందర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, చంద్రశేఖర్, దయాకర్ ,మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# జూరాల ప్రాజెక్ట్‌ను పరిశీలించిన ఎస్పీ శ్రీనివాసరావు

### కర్ణాటక నుంచి భారీగా వస్తున్న వరద నీరు.. 24 గేట్ల ద్వారా నీటి విడుదల




**గద్వాల ప్రతినిధి, (సింగిడి):** వర్షాలు, వరదల నేపథ్యంలో ఎలాంటి విపత్కర పరిస్థితులు ఎదురైనా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పోలీస్ శాఖ అన్ని ముందస్తు చర్యలు చేపడుతోందని జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, ఐపీఎస్ తెలిపా రు. శుక్రవారం ఎస్పీ శ్రీనివాసరావు, అదనపు ఎస్పీ కె. శంకర్,గద్వాల డీఎస్పీ మొగిలయ్యతో కలిసి జూరాల ప్రాజెక్ట్‌ను సందర్శించారు. కృష్ణా నదికి కర్ణాటక రాష్ట్రం నుంచి వస్తున్న వరద ప్రవాహాన్ని, ప్రాజెక్ట్‌లోని నీటి పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ డిపార్ట్‌మెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగేశ్వరరావు ప్రస్తుత వరద ప్రవాహం, ఇన్‌ఫ్లో, అవుట్‌ఫ్లో, ఎత్తిన గేట్లు, భవిష్యత్‌లో ఏర్పడే పరిస్థితులపై ఎస్పీకి వివరించారు. ప్రస్తుతం జూరాల ప్రాజెక్టుకు సుమారు 1,30,000 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండగా, 1,15,515 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ప్రాజెక్ట్‌లో 64 గేట్లు ఉండగా, ప్రస్తుతం 24 గేట్లను ఎత్తి నీటిని విడుదల చేస్తున్నట్లు వివరించారు. ఎస్పీ మాట్లాడుతూ, కృష్ణా నదికి వచ్చే వరదలు, భారీ వర్షాల కారణంగా ఎలాంటి విపత్తు ఎదురైనా పోలీస్ శాఖ తక్షణమే స్పందించి ప్రజలను రక్షించేందుకు సిద్ధంగా ఉందన్నారు.

కర్ణాటక నుంచి వరద ప్రవాహం మరింత పెరిగిన పక్షంలో జిల్లాలోని ఆరు గ్రామాలు ప్రభావితమయ్యే అవకాశం ఉన్నందున, ఆయా గ్రామాల్లో ముందస్తు చర్య లు చేపట్టాలని పోలీస్ అధికారులకు సూచిం చారు. వరదలు, భారీ వర్షాల సమయంలో ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ఇతర ప్రభుత్వ శాఖల అధికారు లతో సమన్వయం చేసుకుంటూ పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని పోలీస్ అధికారు లను ఆదేశించారు. అవసరమైన సందర్భాల్లో ప్రజలను అప్రమత్తం చేయడంతో పాటు, ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో డిపార్ట్‌మెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగేశ్వరరావు, అదనపు ఎస్పీ కె. శంకర్, గద్వాల డీఎస్పీ వై. మొగిలయ్య, ఏఈలు సుదర్శన్, సిద్దయ్య, కిషోర్ కుమార్, గద్వాల రూరల్ ఎస్ఐ సీహెచ్. శ్రీకాంత్, ధరూర్ ఎస్ఐ నందీకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఓట్లు గల్లంతు అయితే బిఎల్ఓ బిఎల్ఏలదే బాధ్యత

### కమిషనర్ మహమూద్ షేక్



**కల్వకుర్తి (సింగిడి):** కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకంలో కొనసాగుతున్న ఎస్ ఐ ఆర్ నందు డిజిటలైజేషన్ తో పాటు డబల్ ఓట్లు మరియు మరణించిన వ్యక్తుల ఓట్లు కలుపుకొని ఇప్పటి వరకు 95% పూర్తయిందని మిగిలిన 5% శాతం పూర్తి చేసినందుకు మూడు రోజులు గడువు మాత్రమే ఉందని ఆగస్టు 3 తేదీలోపు 100% పూర్తి చేయాలని బిఎల్ఓ లకు ఆదేశాలు జారీ చేసిన కమిషనర్. ఇట్టి విషయంలో పట్టణ ప్రజలు ఇంకా ఎవరైనా తమరి ఓటు ఎన్యూమరేషన్ ఫామ్ ను బిఎల్ఓ లకు అందజేయని వారి వివరాలు వెంటనే అందజేసి వారి ఓటును డిజిటలైజ్ చేయిం చుకోవాలని కోరడం జరిగింది. పట్టణ ప్రజలు ఎవరైనా తమ ఎన్యూమరేషన్ ఫారం ను బిఎల్ఓ లకు అందజేయకపోయినా, తమ వివరాలు తెలియజేయ కపోయినా తమ ఓటు గల్లంతవుతుందని తెలియజేయడం జరిగింది. పట్టణంలో తమ ఓటు ఎన్యూమరేషన్ ఫారం అందజేయని వారు వెంటనే సంబంధిత బిఎల్ఓ కు వివరాలతో కూడిన ఎన్యూమరేషన్ ఫారం అందజేయాలని కోరారు. సమావేశంలో వైస్ చైర్మన్ శానవాజ్ ఖాన్, బిఎల్వోలు మరియు బిఎల్ఎ లు సిబ్బంది పాల్గొన్నారు.

## వంతెనల అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలి


### అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



**నిజామాబాద్ (సింగిడి):** నగరంలోని వంతెనల అభివృద్ధి పనులకు సం బంధించి నిధులు మంజూరు చేయాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ కోరారు. కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ని గురువారం రాత్రి ఢిల్లీలో నిజా మాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ తో కలిసి ప్రతిపాదనలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నగరంలోని దేవీ రోడ్డు – నాందేవాడ (ఆర్వోబీ) అదనపు వంతెన మంజూరు చేయాలని కోరడం జరిగిందన్నారు. ప్రధానంగా ఈ రైల్వే లైను దాటడానికి విజయ థియేటర్, అలాగే నాందేవాడ వద్ద రెండు మార్గాలు మాత్రమే ఉన్నాయన్నారు. రద్దీ ఎక్కువగా కావడంతో ట్రాఫిక్ సమస్యలు తప్పడం లేదని, కావున నూతన ఆర్ వోబీ మంజూరు చేయాలన్నారు. అలాగే ఎల్లమ్మ గుట్ట వద్ద సోనీ ఫంక్షన్ హాల్ సమీపంలో మరొక ఆర్‌యూబీ అత్యంత ఆవశ్యకమైన, ఇందుకోసం రూ. 170 కోట్లు మంజూరు చేయాలన్నారు.

## సబ్సిడీ స్పింకర్‌లు రైతులు సద్వినియోగం చేసుకోవాలి


### సర్పంచ్ డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి



**కల్వకుర్తి (సింగిడి):** తలకొండపల్లి ప్రభుత్వం రైతులకు సబ్సిడీపై అందిస్తున్న స్ప్రింక్లర్ల పథకానికి దరఖాస్తుల గడువు నేటి (జూలై 31)తో ముగియనున్నందున అర్హులైన రైతులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సర్పంచ్ డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి కోరారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చొరవతో తలకొండపల్లి మండలం, పడకల్ గ్రామ రైతుల కోసం ప్రభుత్వం తలకొండపల్లి మండ లానికి 100 స్ప్రింక్లర్లను మంజూరు చేయడం జరిగింది అని సర్పంచ్ డోకూరి సునీత ప్రభా కర్ రెడ్డి తెలిపారు. రైతులు కేవలం రూ,9000 డిమాండ్ డ్రాఫ్ట్ (డీడీ)తో పాటు అవసరమైన పత్రాలను జత చేసి దరఖాస్తు సమర్పించాలని సూచించారు. వ్యవసాయంలో నీటి వినియోగాన్ని తగ్గిస్తూ పంటలకు సమర్థవంతంగా సాగునీరు అందించడంలో స్ప్రింక్లర్ విధానం ఎంతో ఉపయోగకరమని, దీనివల్ల మెరుగైన దిగుబడులు సాధించవచ్చని సర్పంచ్ డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సబ్సిడీ అవకాశాన్ని ప్రతి అర్హ రైతు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. నేటితో గడువు కాలం ముగించడంతో ఇక ఆలస్యం చేయకుండా సంబంధిత వ్యవసాయ మార్కెట్ కార్యాలయాన్ని సంప్రదించి దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సర్పంచ్ డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. గడువు అనంతరం దరఖాస్తులు స్వీకరించే అవకాశం ఉండదని, ఈ అవకాశాన్ని ఏ రైతూ కోల్పోవద్దని సూచించారు.

## పత్రాలను పూరించి ఇస్తేనే ఎలక్ట్రోరోల్లో ఓటరుగా నమోదు

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**గద్వాల బ్యూరో (సింగిడి):** అర్హులైన ప్రతి ఒక్కరూ ఎన్యుమరేషన్ పత్రాలను పూరించి ఇస్తేనే ఎలక్ట్రోరోల్లో ఓటరుగా నమోదు కాబడతా రని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. శుక్రవారం గద్వాల పట్టణంలోని 17వ వార్డు భీమ్ నగర్, రెవెన్యూ కాలనీలకు సంబంధించి, పోలింగ్ స్టేషన్ 256 పరిధిలో బూత్ లెవెల్ అధికారులు ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్)లో భాగంగా మొదట నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సంబంధిత పిఎస్ పరిధి లో ఉన్న మొత్తం ఓటర్లు, ఎన్యుమరేషన్ ఫారాలు పంపిణీ, ఓటర్ల నుంచి తిరిగి తీసుకున్న పూరించిన ఫారాల సంఖ్య, డిజిటలైజేషన్ శాతం వివరాలను అడిగారు. ఆగస్టు 3 తేదీలోగా డిజిటలైజేషన్ పూర్తి కావాల్సి ఉన్నందున బిఎల్ఓలు ఇంకా ఫారాలు పూరించి ఇవ్వని ఓటర్లతో తిరిగి తీసుకోవాలన్నారు. మరణించిన, డబుల్ ఓట్లు కలిగిన, చిరునామా మారిన, వలస వెళ్లిన ఓటర్ల విషయంలో నిబంధనల ప్రకారం ముందుకెళ్లాలన్నారు. పర్యటనలో గద్వాల తహసిల్దార్ హరికృష్ణ, ఉప తహసిల్దార్ అజిత్, సూపర్వైజర్ తిమ్మప్ప, బిఎల్ఓ సునీతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## చింతగుర్తి గ్రామ కాంగ్రెస్ పార్టీ శాఖ అధ్యక్షుడిగా గోపయ్య ఏకగ్రీవ ఎన్నిక..



**ఖమ్మం, (సింగిడి):** చింతగుర్తి గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా సూదగాని గోపయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్త సమావేశం గ్రామంలో నిర్వహిం చారు. ఈ సందర్భంగా జరిగిన సమా వేశంలో కార్యకర్తల అభిప్రాయాలు ప్రకారం అధ్యక్షు డిగా గోపయ్య, ప్రధాన కార్యదర్శిగా అద్దంకి ముత్తయ్య, ఉపాధ్యక్షుడిగా జీడిమెట్ వెంకటరమణ తో పాటు మరో ఎనిమిది మంది కార్యవర్గ సభ్యులు ఎన్నిక అయినట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దేవ్ సింగ్ తెలిపారు

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల వివరాలను వెంటనే పంపించాలి

### అర్హుల ఎంపికలో పూర్తి పారదర్శకత పాటించాలి
### కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్



**నాగర్ కర్నూల్ (సింగిడి):** ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇంది రమ్మ ఇండ్ల పథకం లక్ష్యాలను సకాలంలో సాధిం చాలంటే క్షేత్రస్థాయిలో అధికారులు మరింత అప్రమత్తంగా పనిచేయాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ స్పష్టం చేశారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ దేవ సహాయం, ఇన్చార్జ్ పిడి హౌసింగ్ గోపాల్ నాయక్‌లతో కలిసి హౌసింగ్ ఏఈలు, వివిధ శాఖల జిల్లా అధికారులతో ఇందిరమ్మ ఇండ్ల రెండో విడత లబ్ధిదారుల వివరాల ఎంపిక తదితర అంశాలపై కలెక్టర్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ,.. రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు అధికారులు వేగవంతమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పథకం అమలులో పారదర్శకత, వేగం, సమర్థతకు ప్రాధాన్యతనిస్తూ అర్హులైన లబ్ధిదారులకు సకాలంలో ప్రయోజనాలు అందేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను వేగవంతం చేసి, అర్హుల పూర్తి వివరాలను నిర్ణీత గడువులోగా జిల్లా కేంద్రానికి పంపించాలని కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత గడువు లోగా పూర్తి చేయడానికి అవసరమైన చర్యలను ముమ్మరం చేయాలని, జిల్లాలోని అన్ని మండలాల్లో ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి అందిన ప్రతి దరఖాస్తును నిశితంగా పరిశీలించాలని ఆదేశిం చారు. ఫీల్డ్ వెరిఫికేషన్‌ను వేగవంతంగా పూర్తి చేసి అర్హుల తుది జాబితాలను సిద్ధం చేసి వెంటనే జిల్లా కలెక్టరేట్‌కు పంపించాలని సూచించారు. గుడిసెల్లో నివసిస్తున్న నిరుపేదలు, గృహరహిత కుటుంబాలు, అత్యంత వెనుకబడిన వర్గాలకు చెందిన అర్హులను ప్రత్యేకంగా గుర్తించి, వారికి రెండో విడతలో ప్రాధాన్యం కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశిం చా రు. మండలాల వారీగా అర్హుల జాబితాలను పూర్తి స్థాయిలో సిద్ధం చేసి, అవసరమైన అన్ని వివరాలతో వెంటనే జిల్లా కేంద్రానికి సమర్పించాలని సూచించారు.

ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను కచ్చితంగా పాటిస్తూ అర్హుల ఎంపికలో పూర్తి పారదర్శకతను కొనసాగించాలని తెలిపారు.

గ్రామ స్థాయి నుంచి మండల స్థాయి వరకు అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి ఎంపిక ప్రక్రియను వేగవంతం చేయాలని, నిర్ణీత గడువులోగా లబ్ధిదారుల వివరాలను ప్రభుత్వానికి పంపించి రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ప్రక్రియలో ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని, పథకం అమలులో నాణ్యత, పారదర్శకత, జవాబుదారీతనమే విజయానికి మూలమని, ప్రతి అధికారి ప్రజలకు జవాబుదారిగా పనిచేయాలని ఆయన సూచించారు. సమావేశంలో డిపిఓ శ్రీరాములు, హౌసింగ్ ఏఈ లు ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# లోతట్టు ప్రాంత ప్రజలు వెంటనే పునరావాస కేంద్రాలకు తరలివెళ్లాలి

## కలెక్టర్ అంకిత్


### రెండవ ప్రమాద హెచ్చరిక నేపథ్యంలో అధికార యంత్రాంగం పూర్తి అప్రమత్తం
### సహాయార్థం 24గంటలు ఫ్లడ్ కంట్రోల్ రూమ్ సేవలు




**కొత్తగూడెం,(సింగిడి):** భద్రాచలం వద్ద గోదావరి నదికి రెండవ ప్రమాద హెచ్చరిక జారీ అయిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ అం కిత్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠతో కలిసి శుక్రవారం భద్రాచలం వద్ద గోదావరి వరద పరిస్థితులను క్షేత్రస్థా యిలో పరిశీలించారు. మొదట విస్తా కాంప్లెక్స్ స్లూయిస్ వద్ద వరద నీటి పారుదల పరిస్థితి, మోటార్ల పనితీరును ఇరిగేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. నీరు వేగంగా బయటకు వెళ్లేలా మోటార్లను నిరంతరం నిర్వహించాలని, ఎటువంటి సాంకేతిక లోపాలు తలెత్తకుండా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. అనంతరం కరకట్టపై నుంచి గోదావరి వరద ఉధృతిని పరిశీలించిన కలెక్టర్, స్నాన ఘాట్ల వద్ద పరిస్థితిని సమీక్షించారు. గోదావరిలోకి ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రజలను అనుమతించరాదని, ప్రమాద ప్రాంతాల వద్ద నిరంతర నిఘా కొనసాగిస్తూ ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని పోలీసు, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. అలాగే కూనవరం--భద్రాచలం ప్రధాన రహదారిపై గోదావరి వరద నీరు ఎక్కడ వరకు చేరిందనే వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. రహదారుల పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ, రాకపోకలకు అంతరాయం ఏర్పడే అవకాశం ఉన్న ప్రాంతాలను ముందుగానే గుర్తించి అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూలి , భద్రాచలం ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గోదావరిలో వరద ప్రవాహం వేగంగా పెరుగుతోందన్నారు. శుక్రవారం గోదావరి నీటిమట్టం 48.00 అడుగులకు చేరుకోవడంతో రెండవ ప్రమాద హెచ్చరిక జారీ చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం 11,44,645 క్యూసెక్కుల వరద నీరు దిగువకు ప్రవహిస్తోందని, నీటిమట్టం 53 అడుగులకు చేరితే మూడవ ప్రమాద హెచ్చరిక జారీ చేయనున్నట్లు తెలిపారు. లోతట్టు ప్రాంతాల పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ప్రజలను ముందుగానే అప్రమత్తం చేయాలని అధికారులను ఆదేశించారు. అవసరమైతే ఆలస్యం చేయకుండా పునరావాస కేంద్రాలకు తరలించేలా అన్ని ఏర్పాట్లు సిద్ధంగా ఉంచామని తెలిపారు. పునరావాస కేంద్రాల్లో తాగునీరు, ఆహారం, విద్యుత్, పారిశుధ్యం, వైద్య సేవలు, మహిళలు, చిన్నారులు, వృద్ధులకు అవసరమైన అన్ని మౌలిక సౌకర్యాలు కల్పించాలని సంబంధిత శాఖలకు ఆదేశించారు. ఎటువంటి ఇబ్బందులు కలగకుం డా రెవెన్యూ, పోలీసు, ఇరిగేషన్, పంచాయతీరాజ్, మున్సిపల్, వైద్య, విద్యుత్ తదితర శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని తెలిపారు. జిల్లా యంత్రాంగం పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉందని, ఎన్‌డీఆర్‌ఎఫ్ , ఎస్‌డీఆర్‌ఎఫ్ , డీఆర్ఎఫ్ బృం దాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ప్రజలకు అవసరమైన సహాయాన్ని అందించేందుకు భద్రాచలం ఫ్లడ్ కంట్రోల్ రూమ్ 24 గంటల పాటు పనిచేస్తోందని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో ఫ్లడ్ కంట్రోల్ రూమ్ ఫోన్: 08744-241950, వాట్సాప్: 939291 9743 ద్వారా సమాచారం అందించాలని సూచించారు. ఎస్పీ రోహిత్ రాజు మాట్లా డుతూ, గోదావరి వరద ఉధృతి అధికంగా ఉన్నందున ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని , గోదా వరిలోకి దిగరాదని, సెల్ఫీలు, వీడియోల కోసం ప్రమాద ప్రాంతాలకు వెళ్లి ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టుకోవద్దని హెచ్చరించారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే ఫ్లడ్ కంట్రోల్ రూమ్‌ను లేదా 100 నంబర్‌కు సమాచారం అందించి పోలీసు సహాయం పొందాలని సూచించారు. పరిశీలనలో ఇరిగేషన్ ఎస్సీ మహేశ్వరరావు, దేవస్థానం ఈవో దామోదర్ రావు, భద్రాచలం తాసిల్దార్ రామకృష్ణ, మిషన్ భగీరథ ఈఈ తిరుమలేష్, ఎన్ డి ఆర్ ఎఫ్, ఎస్ డి ఆర్ ఎఫ్, డిడి ఆర్ఎఫ్ అధికారులు,తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఆషాఢ మాసంలో గ్రామదేవతలకు పూజించేది "ఊర పండుగ"


### ఖిల్లా నుంచి దుబ్బ వరకు రూట్ మ్యాప్ పరిశీలించిన ఎమ్మెల్యే ధన్ పాల్

**నిజామాబాద్ ప్రతినిధి, (సింగిడి):** ఆషాడ మాసంలో గ్రామదేవతలను ప్రత్యే కంగా పూజించడం ఆనవాయితీగా వస్తుం దని, ఈ రోజును ఇందూరులో ఊర పండగ గా నిర్వహిస్తామని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. నగరంలోని ఖిలా వద్ద గల అమ్మవార్ల గద్దె నుంచి గాజుల పేట్, పెద్ద బజార్ మీదుగా వెళ్లే అమ్మవార్ల రూట్ మ్యాప్ ను శుక్రవారం పరిశీలించారు. అలాగే మామిడి చెట్టుతో నిష్ఠగా చేసే దేవుళ్ళను పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ నెల 2న ఇందూరులో సర్వసమాజ్ ఆధ్వర్యంలో ఊరపండగ ఘనంగా నిర్వహిస్తున్నారని, ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు కూడా పూర్తి చేస్తున్నారన్నారు. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టు కొని గద్దెను శ్రీ లక్ష్మీ బాయి విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో అదనపు నిర్మాణం చేపట్టినట్లు పేర్కొన్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా గద్దె ఎత్తును కూడా పెంచినట్లు తెలిపారు. అలాగే గాజుల పేట లో "సరి" వద్ద ఎటువంటి తోపులాట జరగకుండా పోలీసు శాఖ గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఆషాఢ మాసంలో తెలంగాణలో బోనాల పండుగ సాంప్రదాయంగా వస్తుందని గుర్తు చేశారు. ఇందూరులో అన్ని కుల సంఘాలు ఐక్యంగా నిర్వహించుకునే అతి పెద్ద పండగ ఊర పండగ అన్నారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని గ్రామదేవతలను కొలిచే సంప్రదాయం ఇందూరులో మాత్రమే ఉందన్నారు. కార్యక్రమంలో సర్వసమాజ్ కమిటీ ప్రతినిధులు బంటు రాజేశ్వర్, బీజేపీ కార్పొరేటర్లు నాగోల్ల లక్ష్మీనారాయణ, మల్కాయి మహేందర్, జగదీష్ కులకర్ణి, బంటు రాము, పసునూరి రాము, బెల్లాల్ శశాంక్, వైష్ణవి సుధా, కల్పే అర్చనా చిరంజీవి, జ్యోతి మురళి, ప్రసూన శ్రీనివాస్, ప్రీతి ప్రవీణ్, బొబ్బిలి సువర్ణ వేణుగోపాల్, ప్రసన్న, శ్యామల, సత్యపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రణాళికాబద్ధంగా హైలెవెల్ వంతెనల నిర్మాణం పూర్తిచేస్తాం

### శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు



**లక్ష్మీదేవిపల్లి, (సింగిడి):** ఏజెన్సీ ప్రాంతాల్లో గ్రామీణ రవాణా వ్యవస్థను మెరుగుపరచడం, గ్రామాల మధ్య అనుసం ధానాన్ని పెంచడం అత్యంత కీలకమని కొత్తగూడెం శాసనస భ్యులు కూనంనేని సాంబశివరావు తెలిపారు. లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని హేమచంద్రపురం – అనిశెట్టిపల్లి గ్రామా ల మధ్య గల ముర్రేడు వాగుపై రూ. 7.00 కోట్ల వ్యయంతో నిర్మించనున్న హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులకు శుక్రవారం ఆయన శంకుస్థాపన చేశారు. అదేవిధంగా రేగళ్ల ప్రాంతంలోని మున్యాతండా – పెద్దతండా గ్రామాల మధ్య గంగమ్మగుడి వాగుపై రూ. 1.80 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించబోయే మరో హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులకు కూడా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభల్లో ఎమ్మెల్యే కూనంనేని మాట్లాడుతూ.. వర్షాకాలంలో వాగులు ఉప్పొంగి బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయే మారుమూల గ్రామీణ, ఏజెన్సీ ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వంతో పోరాడి నిధులు మంజూరు చేయించామని తెలిపారు. మౌలిక సదుపాయాల కల్పనకు నిధుల సమీకరణలో ఎక్కడా రాజీపడేది లేదని స్పష్టం చేశారు. ఈ వంతెనల నిర్మాణం పూర్తయితే పరిసర గ్రామాల ప్రజలకు సత్వర రవాణా సౌకర్యం అందుబాటులోకి వస్తుందన్నారు. నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమాల్లో ఎంపిడివో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్, ఎంపిడివో సుస్మిత, తహశీల్దార్ శిరీష, అధికారులు రఘురామయ్యా, శ్రీకాంత్, కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, మండల కార్యదర్శి దీటి లక్ష్మీపతి, రత్నకుమారి, సర్పంచులు అంజలి, పూర్ణ, హతి రామ్, వీర బాబు, దేవరగట్ల రాంబాబు, సపావట్ రవి, జర్పుల ఉపేందర్, గోవిందు, వెంకటనర్సయ్య, సత్యనారాయణ, ఎల్లావుల ఉపేందర్, బైకాని కృష్ణ, పూర్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

### 3లోగా ప్రతి ఓటరు గణనఫారాన్ని సమర్పించేలా

# రాజకీయ పార్టీలు సహకరించాలి

### బూత్ స్థాయి ఏజెంట్లు క్షేత్రస్థాయిలో బూత్‌స్థాయి అధికారులకు సహకరించాలి



**ఖమ్మం,(సింగిడి):** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో ప్రతి ఓటరు గణన ఫారాన్ని ఆగస్టు 3 లోపు తప్పనిసరిగా సమర్పించేలా రాజకీయ పార్టీలు చురుకుగా సహకరిం చాలని కలెక్టర్ దివాకర టిఎస్ పిలుపునిచ్చారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ జిల్లాలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం సమర్థవంతంగా కొనసాగుతోందన్నారు. 31,967 మంది మృతి చెందిన ఓటర్లు, 10, 060 డబుల్ ఎంట్రీలు, 94 వేల మంది శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు మారిన ఓటర్లుగా గుర్తించినట్లు చెప్పారు. ఇంకా సుమారు 31 వేల మంది ఓటర్లు గణన ప్రక్రియకు స్పందించడం లేదని, వీరిలో అధిక సంఖ్యలో ఖమ్మం నగరానికి చెందిన వారు ఉన్నారని తెలిపారు. గణన ఫారాలు పూరించి ఇవ్వని పక్షంలో సంబంధిత ఓటర్ల పేర్లు ముసాయిదా ఓటరు జాబితా నుంచి తొలగించబడే అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ఒకవేళ పేరు ముసాయిదా జాబితాలో లేకపోతే అనంతరం అవసరమైన ధృవపత్రాలతో ఫారం-6 ద్వారా తిరిగి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఎన్నికల నమోదు అధికారులు రాజకీయ పార్టీలకు అవసరమైన సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందిస్తున్నారని, రాజకీయ పార్టీలు కూడా తమ కార్యకర్తలు, మద్దతుదారులను చైతన్యపరచి గడువులోగా గణన ఫారాలు సమర్పించేలా చూడాలని కోరారు. జిల్లాలో అందిన సుమారు 10 లక్షల గణన ఫారాల్లో 42 వేల మంది ఓటర్ల మ్యాపింగ్ పూర్తి కాలేదని, వారికి భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన 11 గుర్తింపు పత్రాల్లో ఏదో ఒకటి సమర్పించేందుకు నోటీసులు జారీచేయనున్నట్లు తెలిపారు. ధృవీకరణ పత్రం అవసరమైన వారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటే జారీ చేస్తామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని మొత్తం 1,460 పోలింగ్ కేంద్రాల్లో 677 కేంద్రాల్లో 100 శాతం గణన ఫారాల డిజిటలైజేషన్ పూర్తయిందని, మరో 544 కేంద్రాల్లో 95 శాతం, 158 కేంద్రాల్లో 90 శాతం డిజిటలైజేషన్ పూర్తయిందని తెలిపారు. బూత్ స్థాయి ఏజెంట్లు (బీఎల్ఏలు) క్షేత్ర స్థాయిలో బూత్ స్థాయి అధికారులకు (బీఎల్‌వోలు) సహకరించి ప్రతి ఓటరు సరైన వివరాలతో గణన ఫారం సమర్పించేలా చూడాలని సూచించారు. ఆగస్టు 3 గణన ఫారాల సమర్పణకు చివరి తేదీ అని, ఆగస్టు 10న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురిస్తామని తెలిపారు. సెప్టెంబర్ 9 వరకు క్లెయిమ్‌లు, అభ్యంతరాలను స్వీకరించి, అక్టోబర్ 8 నాటికి వాటిని పరిష్కరించి, అక్టోబర్ 12, 2026న తుది ఓటరు జాబితాను ప్రచురిస్తామని వెల్లడించారు. ఈ సమావేశంలో ఖమ్మం మున్సిపల్ కార్పోరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ పారస్ కుమార్, డీఆర్వో సి. హెచ్. రామ్మూర్తి, ఖమ్మం ఆర్డీఓ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి డి. సౌజన్య, బీఆర్ఎస్ ప్రతినిధులు రమేష్, వేణుగోపాల్, వెంకటరావు, బీజేపీ ప్రతినిధి రాజేష్, టీడీపీ ప్రతినిధి కృష్ణప్రసాద్, బీఎస్పీ ప్రతినిధి రామయ్య, ఆప్ ప్రతినిధి సుబ్బారావు, అధికారులు, పాల్గొన్నారు.

## బకాయిలు వెంటనే విడుదల చేయాలి

### జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెద్దయ్య యాదవ్




**నాగర్‌కర్నూల్ ,(సింగిడి):** రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న రూ. 8,000 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెద్దయ్య యాదవ్ డిమాండ్ చేశారు. కాలేజీల బంద్ నేపథ్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదుట సంఘం ఆధ్వర్యంలో నిరసన నిర్వహించి, అనంతరం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల కాకపోవడంతో పేద విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం వెంటనే బకాయిలు చెల్లించి పథకాన్ని యథావిధిగా కొనసాగించాలని కోరారు. స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు రాచూరి బాల్‌రాజు, డా. కాళ్ల నిరంజన్, కుంభం మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### పంట రుణాలను సకాలంలో

## రెన్యువల్ చేసుకోండి

### సీఈవో జయప్రకాశ్ రెడ్డి



**కోడేరు (సింగిడి):** కోడేరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘము నుండి పంట రుణాలు తీసుకున్న రైతులు సకాలంలో రెన్యువల్ చేసుకోవా లని వ్యవసాయ సహకారసంఘం సీఈవో జయప్రకాశ్ రెడ్డి అన్నారు రైతులు తీసుకున్న రుణాలను సంవత్సరంలోపే వడ్డీ చెల్లించి రెన్యువల్ చేసుకోవాలని ఆయన సూచించారు సంవత్సరము దాటిన తర్వాత రెన్యువల్ చేసుకుంటే అపరాధ వడ్డీ పడుతుందని ఆ వడ్డీ రైతులకు భారం అవుతుందని ఆయన అన్నారురైతులు మధ్యవర్తులను ఎవరిని నమ్మకుండా నేరుగా సొసైటీ కి వచ్చి వారి వారి బకాయిలను చెల్లించాలని ఆయన తెలిపారు తీసుకున్న రుణాలను సకాలంలో వడ్డీ చెల్లించే రెన్యువల్ చేసుకోవడం వలన కొత్తవారికి బ్యాంకు నుండి రుణాలు ఇవ్వడం జరుగుతుందని ఆయన సూచించారు రైతులు రెన్యువల్ చేసుకుని బ్యాంకు అభివృద్ధికి దోహదపడతారని ఆయన అన్నారు

ప్రభాతనవ
SINGIDI తెలుగు దినపత్రిక
సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
Singidi
ఆదివారం
2-7-2026

# పెద్ది సదర్శన్ రెడ్డి మృతి పట్ల సంతాపం తెలిపిన మాజీ ఎమ్మెల్యే సండ్ర

## మంచి మనసున్న ఉద్యమ కారుడు ఆత్మీయ మిత్రుడిని కోల్పోవడం బాధాకరం సండ్ర



**తల్లాడ, (సింగిడి) :** నర్సంపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఇటీవల అనారోగ్యం తో హాస్పటల్ లో చికిత్స పొందుతున్న సమయం లో మృత్యువు ని జాయించి తిరిగి వస్తారనే ఆశ తో మనమంతా ఎదురు చూసాం కాని ఆయన ఇక మన మధ్య లేరన్న వార్త ఎంతో బాధాకరం అని సండ్ర అన్నారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని జీవితాంతం తన గుండెల్లో లో నింపుకొని ప్రజల కోసం నిరంతరం పోరాడిన ఉద్యమ కారుడిగా పార్టీ బలోపేతానికి అంకితభావంతో పని చేసిన నాయకుడిగా ఆప్యాయత కు మారు పేరు ఐన మిత్రుడు పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రజల గుండెల్లో చిరస్తాయిగా నిలిచి పోతారు. ఆయన మరణం బి ఆర్ఎస్ పార్టీ కి మాత్రమే కాదు తెలంగాణ సమాజానికి ఆయనను అభిమానించే ప్రతి ఒక్కరికి తీరని లోటు ఆయన చూపిన సేవా మార్గం ఉద్యమ స్ఫూర్తి అందరికీ స్ఫూర్తి దాయకంగా నిలుస్తాయి. పెద్ది సుదర్శన్ రెడ్డి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ ఈ దుఃఖ సమయంలో వారి కుటుంబ సభ్యులకు, బంధు మిత్రులకు, అభిమానులకు, నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను.

ఓసి టు డిప్ సైడ్ బ్లాక్ ను సింగరేణికి అప్పగించాలని

# ఆందోళన రాస్తారోకో



**మణుగూరు (సింగిడి) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో సింగరేణి కాలరీస్ ఓసి టు సైడ్ బ్లాక్ ను సింగరేణి కె అప్పగించాలని డిమాండ్ చేస్తూ, సిపిఐ, ఏఐటీయూసీ నాయకులు శుక్రవారం మణుగూరులో భారీ రాస్తారోకో ధర్నా నిర్వహించారు. దీంతో మణుగూరులో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రంగంలో దిగిన పోలీసులు ధర్నా చేస్తున్న నాయకులను బలవంతంగా పక్కకు తరలించి ట్రాఫిక్ ను క్లియర్ చేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ నాయకులు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, కార్యదర్శి కొరిమి రాజకుమార్, అదనపు డిప్యూటీ జనరల్ సెక్రెటరీ మిర్యాల రంగయ్య జెండాలు చేత పట్టుకొని సేవ్ మణుగూరు సేవ్ సింగరేణి అంటూ భారీ నినాదాలు చేశారు. సిపిఐ పార్టీ కార్యాలయం నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి ధర్నా నిర్వహించారు. ధర్నాని అడ్డుకున్న స్థానిక సీఐ నాగబాబు పోలీసులు ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూసేందుకు ధర్నా చేస్తున్న నాయకులను బలవంతంగా పక్కకి తరలించారు. ఈ సందర్భంగా మిర్యాల రంగయ్య మాట్లాడుతూ సింగరేణి కాకుండా జెన్కోకు ఓసి టు డిప్లాకును అప్పచెప్పాలని ప్రభుత్వం చూస్తుందని ఆయన ఆరోపించారు. దీనివలన సింగరేణి కార్మికులు పూర్తిస్థాయిలో నష్టపోయే ప్రమాదం ఉందని ఆయన పేర్కొన్నారు. సింగరేణికి కేటాయిస్తే సింగరేణి ద్వారా జెన్కో కి బొగ్గు సప్లై చేసుకోవచ్చుని దీని వలన కార్మికులకు ఉపయోగకరంగా ఉంటుందని ఆయన అన్నారు. ఓసి టు డిప్ బ్లాక్ ను సింగరేణి కేటాయిస్తే సింగరేణి 10 సంవత్సరాలు మనుగడ కొనసాగుతుందని దీనివలన ప్రత్యక్షంగా పరోక్షంగా ఈ ప్రాంతంలో ఉన్నటువంటి సింగరేణి కార్మికులతో పాటు కాంట్రాక్టర్ కార్మికులు, లారీ ఓనర్స్, లారీ డ్రైవర్స్, గుమస్తాలు, బొగ్గు ముఠా కార్మికులు ఇలా ప్రత్యక్షంగా పరోక్షంగా 10,000 మంది దీనిపై ఆధారపడి జీవనం సాగించవచ్చని ఆయన అన్నారు. 51 శాతం రాష్ట్రంలో వాటా ,కేంద్రంలో 49 శాతం వాటా ఉన్న సింగరేణి బ్లాకులను ఎందుకు ప్రైవేటుకు అప్పజెప్పాలని ప్రయత్నం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. కేవలం కమిషన్లకు కక్కుర్తి పడి సింగరేణి బ్లాకులను ప్రైవేటుపరం చేయాలని చూస్తున్నారని ఆయన ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రానికి కొంగుబంగారమైన సింగరేణి నేడు బొగ్గు బ్లాక్లను ప్రైవేటుపరం చేస్తే భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందని దీనిని ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించాలని, అలాగే ఓసి టు డిప్ సైడ్ బ్లాక్ ను సింగరేణికి అప్పజెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఎట్టి పరిస్థితుల్లో జన్కోకు అప్పజెప్తే చూస్తూ ఊరుకోబోమని రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరిక జారీ చేశారు. అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలకు రాస్తారోకోలకు పిలుపునిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి వై రాంగోపాల్ సిపిఐ పట్టణ కార్యదర్శి దుగ్గిరాల సుధాకర్, మండల కార్యదర్శి జక్కుల రాజబాబు, జిల్లా సమితి సభ్యులు జంగం మోహన్ రావు, ఎడారి రమేష్, సోందే కుటుంబరావు, యూనియన్ నాయకులు రామ్ నర్సయ్య మేకలు ఈశ్వర్ అజర్ల సురేందర్ ఇమాముద్దీన్ పాల్గొన్నారు.

# పెద్ది కి ఎమ్మెల్యే జిఎంఆర్ సంతాపం



**పటాన్చెరు, (సింగిడి) :** నర్సంపేట మాజీ శాసనసభ్యులు, తెలంగాణ ఉద్యమకారుడు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్ది సుదర్శన్ రెడ్డి అకాల మరణం పట్ల పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పెద్ది సుదర్శన్ రెడ్డి కీలక పాత్ర పోషించారని, ఉమ్మడి వరంగల్ జిల్లాలో బీఆర్ఎస్ పార్టీని బలోపేతం చేయడంలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ప్రజలకు అంకితభావంతో పనిచేసిన నాయకుడిగా ఆయన ఎప్పటికీ గుర్తుండిపోతారని అన్నారు. పెద్ది సుదర్శన్ రెడ్డి మరణం బిఆర్ఎస్ పార్టీకి, తెలంగాణ రాజకీయాలకు తీరని లోటని పేర్కొన్న ఎమ్మెల్యే జిఎంఆర్.. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# లయన్స్ క్లబ్ సేవలు మరువలేనివి




**నూతనకల్, (సింగిడి) :** మండల కేంద్రంలో శుక్రవారం సమీరా హస్పటల్ లైయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరంలో నిర్వహించారు. లైయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ నాగం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ.. మానవ సేవే మాధవ సేవ అనే విధంగా పేదల కోసం అనేక కార్యక్రమాలను చేస్తుందని చూపు లేకుండా జీవితం అర్థం కోల్పోతుంది అలాంటి చూపును కాపాడే ప్రయత్నంలో భాగంగా కంటి సమస్యతో బాధపడుతున్న 65 మంది ఉచిత పరీక్షలు చేసి 15 మందికి కంటి శుక్లాలు తొలగించుటకు ప్రత్యేక చొరవతో వారికి ఆపరేషన్ చేసి తగు జాగ్రత్తలు తీసుకుంటారని తెలిపారు. ఈనాటి కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు నాగుల్ మీరా,బందు కృష్ణయ్య, నారాయణరెడ్డి, శ్రీనివాస్,రమణ, శిరీష,సమీరా హాస్పిటల్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# అడ్డా మార్చిన క్రిష్ణాంజీల అక్రమ మట్టి వ్యాపార ముఠా...

నిన్నటీ వరకు కారేపల్లి...

నేడు లచ్చగూడెం గుట్ట

గుట్టలను సొమ్ము చేసుకోవడమే ముఠా పని..

గుడి, బడి, చర్చి, మసీదు పంచాయతీ కార్యాలయం పేరిట అక్రమ మట్టి వ్యాపారం

వాహనాలను స్వాధీనం చేసుకున్న జీపీఓ...



**ఇల్లందు, (సింగిడి) : :** అక్కడ అడ్డుకున్నారని అడ్డా మరిచిన అక్రమ మట్టి వ్యాపార ముఠా ఇల్లందు మండలం లచ్చగూడెం పంచాయతీ పరిధిలోని తన తవ్వి అక్రమ మట్టి వ్యాపారానికి తెర లేపారు. ఈ అక్రమ మట్టి వ్యాపార కృష్ణాంజీల ముఠా ఎక్కడ కి వెళ్లిన గుట్టలనే ఎంపిక చేసుకొని సొమ్ము చేసుకోవడం పనిగా పెట్టుకున్నారు... ఇదేంటని ఎవరైనా ప్రశ్నిస్తే ఫలానా గుడికి బడికి చర్చలకు మసీదులకు మట్టి తోలుతున్నాం అని బొంకడం వీరి పని. ఈ అక్రమ మట్టి వ్యాపారస్తులకు కళ్లెం వేసే అధికారులే కనిపించకపోవడంతో వీరి వ్యాపారానికి అడ్డు అదుపు లేకుండా పోయింది. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి,

**సర్వే నెంబర్ 99 ప్రభుత్వ భూమిలో తవ్వకాలు...**

మండలంలోని లచ్చగూడెం పంచాయతీ పరిధిలోకి వచ్చే సర్వేనెంబర్ 99 ప్రభుత్వ భూమి పరిధిలో ఉన్న గుట్ట బోడును జెసిబి సహకారంతో తవ్వకపోతున్నారు. ఇలా తవ్విన మట్టిని కృష్ణంజీల ముఠా లారీలు ట్రాక్టర్లలో అక్రమంగా తరలిస్తూ సొమ్ము చేసుకోవడమే పనిగా పెట్టుకున్నారు. నిన్నటి వరకు కారేపల్లి మండలం పోలంపల్లి పంచాయతీ నాగయ్య గుంపు పరిధిలో ఉన్న గుట్ట మట్టిని తవ్వుతూ నా క్రమంలో అక్కడి ప్రజలు, మార్గం వెంట ఉన్న రాజీవ్ నగర్ వాసులు అడ్డుకోవడంతో చేసేదేం లేక అక్కడ వ్యాపారాన్ని ముగించి ఇక్కడ ప్రారంభించినట్లు తెలుస్తుంది. పట్టా భూమి అంటూ గుట్టలను తొవ్వకపోవడం స్థానికులను సైతం ఆశ్చర్యాన్ని గురిచేస్తుంది. సహజ సిద్ధంగా ఏర్పడిన గుట్టలకు పట్టా చేయటం ఏంటి ఈ గుట్టలను తొవ్వుకొని మట్టి వ్యాపారం చేస్తూ లక్షల గడించటం ఏంటి అని పంచాయతీ ప్రజలు వాపోతున్నారు. దీనిపై రెవెన్యూ ఫారెస్ట్ పోలీస్ యంత్రాంగం స్పందించి గుట్టలను తవ్వుకునే హక్కు అధికారం వీరికి ఎవరిచ్చారు అని ప్రశ్నించి వారిపై కేసులు నమోదు చేసి భవిష్యత్తులో ఇలాంటి గుట్టల తవ్వకాలను చేపట్టే అక్రమ మట్టి దందా ముఠాలను నిలువరించాలని డిమాండ్ చేస్తున్నారు.

**గుట్టలను మింగుతున్న క్రిష్ణాంజీల ముఠా**

అక్రమం మట్టి వ్యాపార కృష్ణంజీల ముఠా గుట్టలకు గుట్టల్ని మింగేస్తున్నారు. మండల కేంద్రానికి సుదూరంగా ఉండే పచ్చటి మట్టి గుట్టలను ఎంపిక చేసుకొని భారీ యంత్రాల సహకారంతో వందల లారీల మట్టిని మండల కేంద్రంతో పాటు మండల సరిహద్దులను దాటించి రోజుకు లక్షల్లో సొమ్ము చేసుకుంటున్నారు. ప్రకృతి సంపదలను అప్పనంగా దోచుకుంటున్న ఈ మట్టి దందా ముఠాను అధికారులు అడ్డుకోకపోవడం వెనక అనేక అనుమానాలు తలెత్తుతున్నాయి.

**వాహనాలను స్వాధీనం చేసుకున్న జిపిఓ..**

లచ్చగూడెం పంచాయతీ పరిధిలోని గుట్టబోడును అక్రమంగా చదువుతున్నారన్న సమాచారం మేరకు ఆ ప్రాంత జిపిఓ సత్యనారాయణ మట్టితోవకాలు జరిపే పరిశీలించినట్లు తెలిపారు. ప్రాథమికంగా ముందుగా వాహనాలను స్వాధీనం చేసుకొని తాసిల్దార్ కార్యాలయానికి తరలిస్తున్నామని తెలిపారు.

# ఆన్‌లైన్ గేమింగ్ పేరుతో 5లక్షలు మోసం

## నిందితుల అరెస్ట్ రిమాండ్ కు తరలింపు

**కామారెడ్డి రూరల్, (సింగిడి):** వాట్సాప్ ద్వారా ఆన్‌లైన్ గేమింగ్ లింకులు పంపిస్తూ అమాయక ప్రజలను పెట్టుబడుల పేరుతో మోసం చేస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు రామారెడ్డి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగింది. ఎస్పీ యం. రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు, కామారెడ్డి డీఎస్పీ మధుసూదన్ ఆధ్వర్యంలో కామారెడ్డి రూరల్ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్,సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ రామన్,రామారెడ్డి ఎస్ఐ మురళి నేతృత్వంలో ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసి,సాంకేతిక ఆధారాలు,నిఘా సమాచారాన్ని విశ్లేషిస్తూ వచ్చిన సమాచారాల మేరకు ముమ్మర గాలింపు చర్యలు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా కామారెడ్డి బస్టాండ్ వద్ద విశాఖపట్నం వెళ్లేందుకు ప్రయత్నిస్తున్న ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకొని విచారించగా,ప్రధాన నిందితుడు భూక్య నవీన్ అలియాస్ నరేష్ విదేశాల్లో ఒక ప్రైవేట్ కంపెనీలో పనిచేస్తున్న సమయంలో ఖీబబతీవ9.ఇశీఎ అనే ఆన్‌లైన్ గేమింగ్ వెబ్‌సైట్‌కు సంబంధించిన వివరాలు,మొబైల్ నంబర్ల డేటాను సేకరించినట్లు వెల్లడించాడు. భారతదేశానికి తిరిగి వచ్చిన అనంతరం వాట్సాప్ ద్వారా పలువురికి ఆన్‌లైన్ గేమింగ్ లింకులు పంపించి,"పెట్టుబడి పెడితే రెట్టింపు లాభాలు వస్తాయి" అని నమ్మించి ఆన్‌లైన్ మోసాలకు పాల్పడినట్లు విచారణలో తెలిసింది. నిందితులు బాధితులకు యూజర్ ఐడీలు సృష్టించి వెబ్‌సైట్‌లో పెట్టుబడులు పెట్టేలా ప్రోత్సహించేవారు. వెబ్‌సైట్‌లో నేరుగా చెల్లింపులు జరగని సందర్భాల్లో తమ యూపీఐ (క్యూఆర్ కోడ్) ద్వారా నగదు స్వీకరించి సంబంధిత వెబ్‌సైట్‌లో జమ చేసేవారు. ఇందుకు ప్రతిఫలంగా వారికి 5 శాతం కమిషన్ అందినట్లు దర్యాప్తులో వెల్లడైంది. ప్రాథమిక దర్యాప్తులో ఈ వెబ్‌సైట్ ద్వారా దేశవ్యాప్తంగా ఎంతో మంది బాధితులు మోసపోయినట్లు గుర్తించడం జరిగింది. ఈ కేసులో పరారీలో ఉన్న మరో నిందితుడి కోసం ప్రత్యేక పోలీసు బృందాలు గాలింపు చర్యలు కొనసాగిస్తున్నాయి. కేసుకు సంబంధించిన ఇతర అంశాలపై దర్యాప్తు కొనసాగుతోంది. ఇట్టి కేసులో చాకచక్యంగా వ్యవహరించి నిందితులను పట్టుకోవడంలో విశేష కృషి చేసిన కామారెడ్డి రూరల్




ఇన్‌స్పెక్టర్ శ్రీధర్,సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ రామన్,రామారెడ్డి,ఎస్సై మురళి,సైబర్ క్రైమ్ ఎస్సై నరేష్ మరియు సిబ్బంది అందరినీ జిల్లా ఎస్పీ అభినందించారు. జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర మాట్లాడుతూ "ప్రజలు ఆన్‌లైన్ గేమింగ్,పెట్టుబడులు, ట్రేడింగ్,పార్ట్‌టైమ్ ఉద్యోగాలు,క్యాష్‌బ్యాక్,రెట్టింపు లాభాలు వంటి పేర్లతో సోషల్ మీడియా,వాట్సాప్,టెలిగ్రామ్ తదితర మాధ్యమాల ద్వారా వచ్చే గుర్తు తెలియని లింకులను ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మవద్దు. తక్కువ సమయంలో అధిక లాభాలు వస్తాయని చెప్పే వెబ్‌సైట్లు,యాప్‌లు,వ్యక్తుల మాటలను గుడ్డిగా విశ్వసించి నగదు పంపించడం వల్ల ఆర్థిక మోసాలకు గురయ్యే ప్రమాదం ఉంది. ఏదైనా వెబ్‌సైట్ లేదా యాప్‌లో పెట్టుబడి పెట్టే ముందు దాని విశ్వసనీయతను పూర్తిగా నిర్ధారించుకోవాలి. ఒకవేళ ఆన్‌లైన్ మోసాలకు గురైతే ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930 కు ఫోన్ చేయాలి లేదా ఒఒఒ.ఎంఎవతీ-ఒతీఱఎవ.స్ర్రశీఙ.ఱఅ వెబ్‌సైట్‌లో ఫిర్యాదు నమోదు చేయాలి. అలాగే సమీప పోలీస్ స్టేషన్‌లో వెంటనే ఫిర్యాదు చేస్తే,సకాలంలో చర్యలు తీసుకుని బాధితులు కోల్పోయిన నగదును హోల్డ్ పెట్టి తిరిగి వచ్చేలా చేసే అవకాశాలు మెరుగవుతాయి.

# గీతంలో ఘనంగా అచీవర్స్ డే వేడుకలు

## విజేతలకు నియామక పత్రాల అందజేత




**పటాన్చెరు,, (సింగిడి):** హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, ప్రాంగణ నియామ కాలు, ఉన్నత విద్యలో విద్యార్థులు సాధించిన అద్భుతమైన విజయాలను గుర్తిస్తూ, శుక్రవారం అచీవర్స్ డే 2026ను ఎంతో ఉత్సాహంగా జరుపుకుంది. వృత్తి మార్గదర్శక కేంద్రం (కెరీర్ గైడెన్స్ సెంటర్ -- సీజీసీ) ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం, విద్యా నైపుణ్యం, పరిశ్రమకు సన్నద్ధత, విద్యార్థుల సంపూర్ణ అభివృద్ధి పట్ల విశ్వవిద్యాలయానికి ఉన్న బలమైన నిబద్ధతను ప్రతిబింబించింది. ఈ సందర్భంగా, 2026లో గ్రాడ్యుయేట్ అయ్యే బ్యాచ్ కు సంబంధించిన ప్రాంగణ నియామక ఫలితాలను గీతం ప్రకటించింది. జూలై 2026 నాటికి, ప్రాంగణనియామకాలను ఎంచుకున్న 1,347 మంది విద్యార్థులలో 771 మంది (60 శాతం) ప్లేస్ మెంట్లు సాధించారు. విశ్వవిద్యాలయంలోని ఏడు స్కూళ్లలో 324 ప్రముఖ నియామక సంస్థల ద్వారా వెయ్యికి పైగా ఉద్యోగ ఆఫర్లు అందించారు. గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ (జీఎస్బీ) 97.5 శాతం ఓవరాల్ ప్లేస్ మెంట్ రేటుతో అగ్రగామిగా నిలిచింది. ఇది అండర్ గ్రాడ్యుయేట్ స్థాయిలో వంద శాతం, పోస్టు గ్రాడ్యుయేట్ స్థాయిలో 95.8 శాతం ప్లేస్ మెంట్లను సాధించింది. గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ (జీఎస్ఏ) కూడా వంద శాతం ప్లేస్ మెంట్లను నమోదు చేసింది. స్కూల్ ఆఫ్ బిజినెస్ విద్యార్థులు 6.94 లక్షల వార్షిక ప్యాకేజీతో అత్యధిక సగటును సాధించగా, గీతం స్కూల్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ 544 ఉద్యోగ ఆఫర్లతో, 443 మంది విద్యార్థుల ప్రాంగణ నియామకాలతో అగ్రస్థానంలో నిలిచింది. ఈ సీజన్ లో అత్యధికంగా 16 లక్షల రూపాయల వార్షిక జీతం ప్యాకేజీని గీతం విద్యార్థులు సాధించారు. ఈ కార్యక్రమానికి పీడబ్ల్యూసీ ఏసీ డైరెక్టర్ అండ్ చీఫ్ ఆపరేషన్స్ లీడర్ (టాక్స్) జీ. టీ. కృష్ణ చైతన్య, టీసీఎస్ ప్రాంతీయ అధిపతి (అకడమిక్ అలయన్సెస్) రిచర్డ్ కింగ్ గౌరవ అతిథులుగా హాజరయ్యారు. సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ, నిరంతర అభ్యాసం, ఆవిష్కరణ, వృత్తిపరమైన నైపుణ్యాన్ని అలవర్చుకోవాలని విద్యార్థులను వారు ప్రోత్సహించారు. విజేతలకు కెరీర్ ఫుల్ ఫిల్ మెంట్ సర్టిఫికెట్లను అందజేశారు. తొలుత, స్వాగతోపన్యాసంలో గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డి. ఎస్. రావు మాట్లాడుతూ, "గీతం విద్యా ప్రమాణాలు, కెరీర్-సిద్ధత కార్యక్రమాలపై పరిశ్రమకు ఉన్న నిరంతర విశ్వాసాన్ని ఈ ఏడాది ప్లేస్ మెంట్ సీజన్ ప్రతిబింబిస్తోంది. వెయ్యికి పైగా ఉద్యోగ ఆఫర్లు, 16 లక్షల రూపాయల వార్షిక ప్యాకేజీతో, మా విద్యార్థులు పోటీతో కూడిన ప్రపంచ ఉద్యోగ మార్కెట్ లో రాణించగల తమ సామర్థ్యాన్ని మరోసారి ప్రదర్శిం చారు. పరిశ్రమ భాగస్వామ్యాలను బలోపేతం చేయడానికి, మా విద్యార్థులకు మరిన్ని కెరీర్ అవకాశాలను కల్పించడానికి మేము కట్టుబడి ఉన్నాం" అని అన్నారు. విజేతలైన జి. సృజన్ (సీఎస్ఈ), డి. వీణాశ్రీ (సీఎస్ఈ-ఏఐఎంఎల్), ఇ. జె. సంఘమిత్ర (ఈఈసీఈ), నిహారిక నోముల (ఎంబీఏ), పమిశెట్టి ప్రేమ్ కుమార్ (ఎమ్మెస్సీ డేటా సైన్స్) తమ ప్లేస్ మెంట్ అనుభవాలను, విజయ గాథలను పంచుకున్నారు. తల్లిదండ్రుల తరఫున జి. సృజన్ తండ్రి ఎన్. వి. శ్రీనివాస్ స్వరూప్, విశ్వవిద్యాలయ విద్యా వ్యవస్థను, కెరీర్ మార్గదర్శకత్వాన్ని ప్రశంసించారు. ఈ కార్యక్రమానికి తల్లిదండ్రులు, అధ్యాపక సభ్యులు, విభాగాధిపతులు, విశ్వవిద్యాలయ ఉన్నతాధికారులు తదితరులు హాజరయ్యారు. వీరిలో డాక్టర్ రమేష్ వడ్డి, ప్రొఫెసర్ జి. శివకుమార్, డాక్టర్ దివ్య కీర్తి గుప్తా, డాక్టర్ మోతహర్ రెజా, డాక్టర్ బందన్ కుమార్ మిశ్రా, డాక్టర్ శామ్యూల్ థరు, కెరీర్ గైడెన్స్ సెంటర్ సీనియర్ డైరెక్టర్ డాక్టర్ ఎడ్విన్ ఆంథోనీ, డైరెక్టర్ డాక్టర్ కె. మమత కూడా ఉన్నారు.

# పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ రాజేష్ చంద్ర




**కామారెడ్డి (సింగిడి) : :** శుక్రవారం రోజు కామారెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీలలో భాగంగా జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర సందర్శించి క్షుణ్ణంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న ఎస్పీ కి పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. అనంతరం పోలీస్ స్టేషన్ సిబ్బందితో సమావేశమై స్టేషన్‌కు సంబంధించిన అన్ని అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సిబ్బంది స్టేషన్ పరిధిలోని శాంతిభద్రతలు,నేర నియంత్రణ,దర్యాప్తు తదితర అంశాలను ఎస్పీ కి వివరించారు. గతంలో ఎస్ఐలకు జారీ చేసిన ఆదేశాలు, మార్గదర్శకాలు సిబ్బంది వరకు సక్రమంగా చేరాయా లేదా అనే విషయాన్ని ఎస్పీ ప్రత్యేకంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందికి వ్యక్తిగతంగా లేదా విధుల పరంగా ఏవైనా సమస్యలు ఉంటే ఎప్పుడైనా తన దృష్టికి తీసుకురావాలని జిల్లా ఎస్పీ సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లో స్వాధీనం చేసిన ద్విచక్ర వాహనాలను పరిశీలించి,అవి ఏయే నేరాలకు సంబంధించిన కేసుల్లో స్వాధీనం చేసుకున్నవో టౌన్ ఎస్‌హెచ్ఓ శ్రీ నరహరిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాలని సూచించారు. తరువాత పోలీస్ స్టేషన్‌లోని రికార్డులు, రిసెప్షన్,లాకప్,మెన్ బ్యారక్, మాల్ఖానా ,టెక్నికల్ రూమ్ ఎ పోలీస్ స్టేషన్ పరిసరాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. కామారెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదవుతున్న నేరాల స్వభావం, పెండింగ్ కేసులు, దర్యాప్తు పురోగతి,రౌడీషీటర్లు,హిస్టరీషీటర్ల కదలికలు,విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ తదితర అంశాలపై టౌన్ ఎస్‌హెచ్ఓ నరహరిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారు,బాధితునితో మర్యాదపూర్వకంగా,మానవీయ దృక్పథంతో వ్యవహరించాలని సూచించారు. వారి సమస్యలను పూర్తిగా తెలుసుకొని చట్టబద్ధంగా,త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డయల్-100 కాల్స్‌పై వేగంగా స్పందించి సంఘటన స్థలానికి వెంటనే చేరుకొని బాధితులకు మెరుగైన సేవలు అందించాలని ఆదేశించారు. పట్టణ ప్రాంతంలో ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని,రాత్రి వేళల్లో పెట్రోలింగ్, విజిబుల్ పోలీసింగ్‌ను మరింత ముమ్మరం చేసి దొంగతనాలు,ఇతర నేరాలను అరికట్టేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి బాధితులకు సత్వర న్యాయం అందించాలని, పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని,సిబ్బంది క్రమశిక్షణ,సమయపాలన, యూనిఫాం టర్నౌట్,ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. విధుల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులు,సిబ్బందిని అవార్డులు,రివార్డులతో ప్రోత్సహిస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి డీఎస్పీ మధుసూదన్,కామారెడ్డి టౌన్ ఎస్‌హెచ్ఓ నరహరి,ఎస్ఐలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పౌర హక్కుల దినోత్సవం



**బుగ్గారం, , (సింగిడి):** బుగ్గారం మండల కేంద్రంలో శుక్రవారం రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పౌరుల హక్కులు, చట్టపరమైన రక్షణలు, సమానత్వం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి కల్పించిన హక్కులను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని, హక్కులతో పాటు బాధ్యతలను కూడా నిర్వర్తించాలని అధికారులు సూచించారు. కుల, మత, వర్గ వివక్షకు తావులేకుండా సమాజంలో ప్రతి ఒక్కరూ సమానంగా జీవించేలా ప్రజల్లో చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నక్క రాజవ్వ రాజయ్య, ఉప సర్పంచ్ జంగ లావణ్య శ్రీనివాస్, వార్డు మెంబర్లు బెజ్జారపు రాజు,దూడపోచరాజు, పోగుల సమత కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నగునూరి నర్సాగౌడ్, సోషల్ వెల్ఫేర్ హాస్టల్ వార్డెన్ మహేశ్వర్ సింగ్ మరియు రెవెన్యూ శాఖ అధికారులు,సిబ్బంది, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సమయస్ఫూర్తి... మెరుపు స్పందన... నిలిచిన ఒక ప్రాణం.

## హెడ్ కానిస్టేబుల్ గంగయ్య,హోంగార్డ్ రాజులను అభినందించిన ఎస్పీ



**కామారెడ్డి రూరల్, (సింగిడి):** దోమకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆత్మహత్యకు యత్నించిన ఓ మహిళను డయల్-100 పోలీసు సిబ్బంది సమయానికి స్పందించి రక్షించి,కుటుంబ సభ్యులకు సురక్షితంగా అప్పగించిన ఘటన అభినందనీయంగా నిలిచింది. వివరాల్లోకి వెళితే దోమకొండ డబుల్ బెడ్‌రూమ్ కాలనీలో నివాసముంటున్న మహిళా గత కొంతకాలంగా కుటుంబ కలహాల కారణంగా తన ఇద్దరు పిల్లలతో కలిసి తల్లిదండ్రుల వద్ద నివసిస్తోంది. శుక్రవారం రాత్రి ఇంటి నుంచి బయటకు వెళ్లి లింగుపల్లి వైపు ఆత్మహత్య చేసుకోవాలనే ఉద్దేశంతో వెళుతుండగా,డయల్-100కు సమాచారం అందింది. సమాచారం అందుకున్న వెంటనే పెట్రో కార్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ గంగయ్య (హెడ్ కానిస్టేబుల్-1980), హోంగార్డ్ రాజు (హోంగార్డ్-850) సంఘటనా స్థలానికి చేరుకుని మహిళను గుర్తించి సురక్షితంగా రక్షించారు. అనంతరం ఆమెకు కౌన్సెలింగ్ నిర్వహించి,కుటుంబ సభ్యులతో మాట్లాడించి ఆమెను తల్లిదండ్రులకు క్షేమంగా అప్పగించారు. విధి నిర్వహణలో సమయస్ఫూర్తితో స్పందించి ఒక ప్రాణాన్ని కాపాడిన హెడ్ కానిస్టేబుల్ గంగయ్య,హోంగార్డ్ రాజులను జిల్లా ఎస్పీ అభినందించి, ప్రజల ప్రాణాల రక్షణలో ఇదే సేవా స్ఫూర్తితో పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ "ఆత్మహత్య ఎప్పటికీ సమస్యలకు పరిష్కారం కాదు. ఏ ఆపద వచ్చినా ఒంటరిగా మానసిక వేదన అనుభవించకుండా కుటుంబ సభ్యులు, స్నేహితులు లేదా పోలీసులను సంప్రదిం చాలి. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే డయల్-100 సమాచారం ఇవ్వాలి. ప్రతి ప్రాణం అమూల్యమైనది" అని తెలిపారు.

# సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు షేక్. అబ్దుల్ రహెమాన్ మృతి

## నివాళులు అర్పించిన సిపిఐ(ఎం) నేతలు పోతినేని, నున్నా,పొన్నం

**వైరా, , (సింగిడి)::** సిపిఐ(ఎం) తొలితరం సీనియర్ నాయకులు షేక్. అబ్దుల్ రహెమాన్ (80) అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. మృతునికి భార్య జమాల్ బి,కుమారులు మహబూబ్ సుభాని, అబ్దుల్ వహాబ్, కుమార్తె ఫాతిమున్ ఉన్నారు. శుక్రవారం వైరా మండలం పాలడుగు గ్రామంలో అబ్దుల్ రహెమాన్ అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, రాష్ట్ర నాయకులు పొన్నం వెంకటేశ్వర రావు అమరజీవి అబ్దుల్ రహెమాన్ భౌతికకాయాన్ని సందర్శించి పార్టీ పతాకాన్ని కప్పి, పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. వారు మాట్లాడుతూ సైకిల్ పైన పార్టీ జెండాలు మోస్తూ ఉద్యమ స్ఫూర్తిని చాటిన తొలి తరం నాయకుడు ఆశయాలు, సేవలు, పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శం అన్నారు. ప్రజా సమస్యల కోసం నిరంతరం పోరాడిన నిజమైన కమ్యూనిస్టు అని, పార్టీ సిద్ధాంతాలకు, నిర్మాణానికి జీవితం అంకితం చేసిన నాయకుడని, పేద, కార్మిక, రైతు, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం అలుపెరగని పోరాట యోధుడు అబ్దుల్ రెహెమాన్ అని కొనియాడారు. సిపిఎం పార్టీకి జీవితాంతం అంకితభావంతో పనిచేసిన అబ్దుల్ రెహెమాన్ మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటని అన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు, మెరుగు సత్యనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ, సుంకర సుధాకర్, మెరుగు రమణ, ప్రజానాట్యమండలి నాయకులు దేవేందర్, జన విజ్ఞాన వేదిక నాయకులు మల్లెంపాటి వీరభద్ర రావు, వైరా రూరల్ మండల కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు, నాయకులు మచ్చా మణి, తోట నాగేశ్వరరావు, తూము సుధాకర్, మాగంటి తిరుమలరావు, వనమా చిన్న సత్యనారాయణ, మల్లెంపాటి రామారావు, మల్లెంపాటి ప్రసాదరావు,గుడిమెట్ల రజిత, బొంతు సమత, గుడిమెట్ల మోహన్ రావు, కొంగర సుధాకర్, బాజోజు రమణ, షేక్ మజీద్, షేక్ నాగుల్ పాషా, కామినేని రవి, చిత్తారు నాగరాజు, కారుమంచి జయరాజు, షేక్ మౌలాలి, షేక్ మజీద్ బి, షేక్ షైనాబి, షేక్ రెహానా నివాళులు అర్పించారు.

# బాలల భద్రత, రక్షణ సంక్షేమంలో జిల్లా అగ్రగామిగా నిలవాలి,

## నాగర్ కర్నూల్ కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్



**నాగర్‌కర్నూల్ (సింగిడి):** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా మహిళలు, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో బాలల భద్రత డ్రగ్స్ రహిత తెలంగాణ సంక్షేమ వారోత్సవాలు ఏప్రిల్ 27 తేదీ నుండి మే రెండవ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా ఈరోజు మొదటి రోజున ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా "పిల్లల భద్రత డ్రగ్స్ అడ్డుకట్ట" అనే అవగాహన కార్యక్రమాన్ని సోమవారం కలెక్టరేట్‌లోని వీసీ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ మరియు జిల్లా ఎక్సైజ్ శాఖలు సంయుక్తంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ హాజరై అవగాహన గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం బాలల భద్రత రక్షణ కొరకు అనేక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుంది డ్రగ్స్ రహిత సమాజాన్ని ఏర్పాటు చేయడంలో మనందరి సహకారం అవసరమని తెలిపారు. బాలల భద్రత సంరక్షణ మరియు మత్తు పదార్థాల నివారణ పై జిల్లాను అగ్రగామిగా నిలపాలని తెలిపారు.తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లలపై నిత్యం పర్యవేక్షణ కలిగి ఉండాలని, ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేస్తూ బాలల రక్షణకు కట్టుబడి ఉండాలని కలెక్టర్ పిలుపు నిచ్చారు.పిల్లల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు.పిల్లల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, ముఖ్యంగా డ్రగ్స్ అనే సామాజిక వ్యాధి చిన్నారుల భవిష్యత్తును నాశనం చేసే ప్రమాదం ఉందని డ్రగ్స్ వినియోగం వల్ల ఆరోగ్య సమస్యలే కాకుండా కుటుంబ వ్యవస్థలు కూడా దెబ్బతింటాయని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమాజంలోని ప్రతి వర్గం అప్రమత్తంగా ఉండి పిల్లల ప్రవర్తనలో మార్పులను గమనించి తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లాలో డ్రగ్స్ విక్రయం, రవాణా మరియు వినియోగంపై ఎలాంటి రాజీ ఉండదని, కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎక్సైజ్ శాఖ అధికారులు క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించి డ్రగ్స్ ముఠాలపై కఠిన చర్యలు చేపట్టాలని, అలాగే విద్యాసంస్థల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థుల్లో చైతన్యం పెంపొందించాలని కలెక్టర్ ఆదేశించారు.మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి మాట్లాడుతూ, చిన్నారుల భద్రత, సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న పథకాల గురించి వివరించారు. పిల్లలు డ్రగ్స్ బారిన పడకుండా ఉండేందుకు కుటుంబ స్థాయి లోనే సంరక్షణ చర్యలు తీసుకోవాలని చెప్పారు. సమాజంలో అవగాహన పెంచేందుకు పాఠశాలలు, కాలేజీలు, గ్రామస్థాయిలో ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు, జిల్లా స్థాయి అధికారులు, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి రాజేశ్వరి, జిల్లా ఎక్సైజ్ అధికారి గాయత్రి, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ లక్ష్మణరావు, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి శ్రీశైలం, ఎన్జీవోలు, ఎక్సైజ్ శాఖ అధికారులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు ఇతర సంబంధిత విభాగాలఅధికారులు ప్రతినిధులు పాల్గొన్నారు.

# గోవులను రక్షించాలని అమరచింతలో సంతకాల సేకరణ



**అమరచింత, (సింగిడి):** గోవులను రక్షించాలని గో సంపదను కాపాడాలని సోమవారం అమరచింతలో గో ఆరాధన ఉద్యమ నాయకులు సంతకాల సేకరణ చేపట్టారు.గో ఆరాధన ఉద్యమ ఆహ్వానం లో భాగంగా అమరచింత గ్రామంలో సంతకాలు సేకరించి తాలూకార్ రవికుమార్ కు అందజేశారు. రవికుమార్ ద్వారా భారత రాష్ట్రపతి, భారత ప్రధాన మంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి కి, రాష్ట్ర గవర్నర్ లకు సంతకాల పత్రాలు అందజేయాలని సంతకాలు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో మరేడి కృష్ణారెడ్డి, తిరుమల జగన్నాథం, వేద విష్ణు కౌన్సిలర్, కృష్ణంపల్లి శ్రీనివాసులు, బుక్క మైను, మరాఠి అశోక్ కుమార్ , తిరుమల రఘురామ్, నరాల నారాయణ, ఎల్లా పృథ్వీ,నాగు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని వినతి



**జయశంకర్ భూపాలపల్లి (సింగిడి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల మంజూరీలో అర్హులైన వారికే కేటాయించాలని జిల్లా కేంద్రంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లా అడిషనల్ కలెక్టర్‌కు మల్హార్ మండల బీఆర్ఎస్ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో మాలహర్ రావు మండలంలో మొత్తం గ్రామాలల్లో అట్టడుగు వర్గాల్లో ఇప్పటికి అసంపూర్తిగా ఇళ్ళు లేనటువంటి కుటుంబాలు ఎన్నో ఉన్నాయన్నారు. ప్రతీ గ్రామంలో ప్రభుత్వ అధికారులచే ప్రత్యేకంగా గ్రామ సందర్శిన చేయించి వారితో పూర్తి సమాచారాన్ని సేకరించి అర్హులైన వారికే వందశాతం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలనీ వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు నవుల సంపత్,ఇనుముల సతీష్,ఢిల్లీ రాజు,మంథని సమ్మయ్య (మాజీ సర్పంచ్). పులిగంటి రాములు,వేముల శ్రీశైలం,మామిడాల రాము తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి చిన్నారులకు తొలిముద్ద.

## జిల్లాలో 788 అంగన్వాడి కేంద్రాలు.

## చిన్నారులు 1840 మంది.

## గర్భిణులు 3676 మంది

## బాలింతలు 3,385 మంది.

## ప్రీ స్కూల్ పిల్లలు 6,545 మంది.

**హన్మకొండ (సింగిడి):** అంగన్వాడి కేంద్రాలను అభివృద్ధి చేయడమేలక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం తొలిసారి తొలిముద్ద పథకాన్నిప్రవేశపెట్టింది. అందులో భాగంగానే ఏళ్ల తరబడి ఉపాధ్యాయులు, ఆయాల కొరతఉన్న అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలకు పూర్తిస్థాయిలో పౌష్టికాహారంఅందించలేకపోయారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తొలిముద్దపేరుతో అల్పాహారం అందించేందుకు కార్యచరణ మొదలుపెట్టింది. రెడీ టు కుక్ఉప్మా, కిచిడి సరఫరా బాధ్యతను తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ కుఅప్పగించింది. ఈ పౌష్టికాహారాన్ని మూడు సంవత్సరాల నుండి ఆరు సంవత్సరాలవయసున్న పిల్లలకు అందించనున్నారు. అదేవిధంగా ప్రీస్కూల్ కు వచ్చే ఏడుసంవత్సరాల పైన ఉన్న పిల్లలకు జూన్ నెలలో జరిగే బడిబాట కార్యక్రమంలోభాగంగా ఏకరూప దుస్తులను కూడా అందించేందుకు జిల్లా శిశు సంక్షేమ శాఖకార్యాలయంలో దుస్తులను సిద్ధంగా ఉంచారు. ప్రీస్కూల్ కు వచ్చే పిల్లలుసుమారు 6,545 మంది ఉన్నారు. ప్రస్తుతం పిల్లల బరువును, ఎత్తును బట్టినెలకు ఒకసారి బాలామృతాన్ని అందిస్తున్నారు. పిల్లలకి అందిస్తున్నపౌష్టికాహారంలో గుడ్డు, పప్పు, సాంబారు, భోజనాన్ని అందిస్తున్నారు. పిల్లలతో పాటు బాలింతలకు గర్భిణులకు ఒక పూట మధ్యాహ్న భోజనాన్ని కూడాఅందిస్తున్నారు. అంగన్వాడి జిల్లావ్యాప్తంగా 788 అంగన్వాడి కేంద్రాలు ఉండగా అందులో చిన్నారులు 18, 840 మంది ఉన్నారు. వీరితో పాటు గర్భిణులు3,676 మంది కాగా బాలింతలు 3,385 మంది ఉన్నారు.

ఒంటిపూట బడులు.

వేసవి నేపథ్యంలో అంగన్వాడి కేంద్రాలకు ఏప్రిల్ 1 నుండి 30 తేదీ వరకు ఒంటిపూట బడులను నిర్వహిస్తున్నారు. మే 1 నుంచి 31 వరకు సెలవులు ప్రకటించిమళ్ళీ జూన్ 1 నుంచి కేంద్రాలు యధావిధిగా పని చేయనున్నాయి. ప్రస్తుతపరిస్థితుల్లో అంగన్వాడి కేంద్రాలు అరకొరవసతుల కారణంగా చిన్నారులుఇబ్బందులు పడుతున్నారనీ పిల్లల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వేసవి నేపథ్యంలో అంగన్వాడీలకు సెలవులు ప్రకటించినప్పటికీ ఉపాధ్యాయులకు, ఆయాలు మాత్రం విధులకు హాజరు కావాల్సిందేనని ప్రభుత్వంస్పష్టం చేసింది. ఉదయం 8 నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు కేంద్రాన్నికొనసాగించిన అనంతరం మధ్యాహ్నం ఉపాధ్యాయులు జనన మరణాల సర్వేలోపాల్గొనాలని ఆదేశాలు జారీ చేసింది. పిల్లలకు సెలవులు ప్రకటించినప్పటికీఉపాధ్యాయులు సరుకులను పిల్లల ఇంటికి తీసుకువెళ్లి అందించాలని ఆదేశాలుజారీ చేసింది. పిల్లల్లో పోషణ లోపాన్ని గుర్తించడం, వార్షిక సర్వే, గృహసందర్శన పిల్లలను అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించడం కోసం "అమ్మ మాటఅంగన్వాడి బాట" కార్యక్రమాన్ని కూడా నిర్వహించనున్నారు. ఏప్రిల్ 27నుంచి మే 2 వరకు జరిగే బాలిక బాలల భద్రత వారోత్సవాలతో పాటు మే 25 నుండి30 వరకు జరిగే ప్రజా పాలన కార్యక్రమంలో టీచర్లు పాల్గొనాల్సి ఉంటుందనీ ప్రభుత్వం స్పష్టం చేసింది.

# సేంద్రియ వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించిన శాస్త్రజ్ఞులు





**అమరచింత,(సింగిడి):** సేంద్రీయ వ్యవసాయంపై రైతులు అవగాహన కలిగి ఉండాలని శాస్త్రవేత్తలుడాక్టర్ చైతన్య దివ్యరాణి అన్నారు. సోమవారం రాష్ట్ర రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో భాగంగా ప్రొఫెసర్ జయశంకర్ యూనివర్సిటీతెలంగాణ యూనివర్సిటీకి చెందిన శాస్త్రవేత్తలు డాక్టర్ చైతన్య డాక్టర్ దివ్య రాణి జూరాల గ్రామంలో ఆత్మకూరు మండలం వనపర్తి జిల్లాలోరైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే ప్రోగ్రాం ని నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అయిన చిన్న నర్సింహులు మార్కెట్ యార్డ్‌చైర్మన్ రహ్మతుల్లా మండల ప్రెసిడెంట్ పరమేష్ అగ్రికల్చర్ మండలఅగ్రికల్చర్ ఆఫీసర్ రమేష్ నాయక్ అదే విధంగా గ్రామ ఉపసర్పంచ్ గోవిందుఏఈవోలు ఝాన్సీ సంతోష్ పాల్గొన్నారు. ఆర్ఎంఎస్ రైతు ముంగిట్లోశాస్త్రవేత్తలు అనే కార్యక్రమంలో ముఖ్యంగా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణయూనివర్సిటీ ఆరు విషయాలపైన రైతులకు సాగకు ముందు అవగాహన కల్పించాలనిఅనుకున్నారు అందులో ముఖ్యంగా యూరియా వాడకం అనేది తగ్గించాలి సూచించిననాణ్యమైన వరి రకాల వాడకం తరువాత సేంద్రియ వ్యవసాయంపై అవగాహన తర్వాత నీటివనరుల ఆదా అండ్ అధికంగా రసాయనాలను అనేది వాడకుండా రైతులు ఉండాలి రసాయనాలఉపయోగాన్ని రైతులు తగ్గించడము అదేవిధంగా పంట మార్పిడి పై అవగాహన ఈ ఆరుఅంశాల పైన రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలోహార్టికల్చర్ డిపార్ట్మెంట్ కి సంబంధించిన అదేవిధంగా ఈ కార్యక్రమానికి ఉద్యానవన విస్తరణ అధికారి సతీష్ హాజరయ్యారు. సంబంధించిన సబ్సిడీ గురించిఅదే విధంగా పంట వైవిధ్యకరణలో భాగంగా కూరగాయల సాగుకు సంబంధించిన వివిధపథకాల గురించి రైతులకు వివరించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీచైర్మన్ రహమతుల్లా గారు కూడా పాల్గొనడం జరిగింది అదేవిధంగా ఈకార్యక్రమంలో మొత్తంగా 35 మంది రైతులు మహిళా రైతులు తోపాటు 25 మందిరైతులు అనేది పాల్గొనడం జరిగింది అదే విధంగా ఈ కార్యక్రమంలో రైతులుఅడిగిన సందేహా లకు శాస్త్రవేత్తలు సమాధానాలు తెలియజేయడం జరిగిందిఅదేవిధంగా మండల వ్యవసాయ అధికారి కూడా ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశాన్నిరైతులకు వివరించారు రైతుల నుంచి ఫీడ్బ్యాక్ తీసుకున్నారు.

# ఘనంగా బి ఆర్ ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**కమలాపూర్ (సింగిడి):** బి ఆర్ ఎస్ పార్టీ ఆవిర్భావ వేడుకలను మండల కేంద్రం తో పాటుగా మండలంలోని పలు గ్రామాల్లో బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు సోమవారం ఘనంగా నిర్వహించారు. గ్రామ కూడళ్లలో పార్టీ జెండాలనుఆవిష్కరించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయాగ్రామాల ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులుపాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ



**కమలాపూర్ (సింగిడి):** హుజురాబాద్ నియోజకవర్గ పరిధిలోని కమలాపూర్‌మండలానికి చెందిన పలువురు లబ్దిదారులకు సోమవారంహుజురాబాద్ పట్టణంలోని సిటీ సెంట్రల్ హాల్ లో కాంగ్రెస్ పార్టీనియోజకవర్గ ఇంచార్జ్ ఒడితెల ప్రణవ్ బాబు ముఖ్యమంత్రి సహాయ చెక్కులు పంపిణీ చేశారు. మొత్తం నియోజకవర్గ పరిధిలో 181 మంది లబ్దిదారులకు రూ 58,44,500 విలువ చేసే చెక్కులను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రవిందర్, నాయకులు పోడేటిభిక్షపతి, గూడెపు మోగిలయ్యా, పుల్ల శోభన్ బాబు, బాలపురి కనుక రత్నం, బొల్లం రాజి రెడ్డి, తిప్పారపు యుగంధర్ ,పలువురు లబ్దిదారులు,తదితరులు పాల్గొన్నారు.

# నిరంతరం ప్రజాసేవ, కార్యకర్తలకు అండగా.

## స్వంత గ్రామం నల్లబండగూడెంలో ఘనంగా పుట్టినరోజు వేడుక.



**కోదాడ,(సింగిడి):** బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు జన్మదిన వేడుకలు, ఆయన సొంత గ్రామం నల్లబండ గూడెం నందు రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బండారు కవితా రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా వెంకటేశ్వర స్వామి గుడిలో ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికులకు, వికలాంగులకు, నూతన వస్త్రాలు అందజేశారు. నంతరం కవిత రెడ్డి మాట్లాడుతూ రామచంద్ర రావు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ కార్యకర్తలకు ఎప్పుడు ఏ కష్టం వచ్చినా ఆదుకునే గొప్ప వ్యక్తిత్వం గల వ్యక్తిని పేర్కొన్నారు. పుట్టినరోజు వేడుకలు స్వగ్రామంలో జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోదాడ మండల అధ్యక్షుడుగాదరి పుల్లారావు జిల్లా ప్రధాన కార్యదర్శి వంగవీటి శ్రీనివాస్ గ్రామ సర్పంచ్ అలసకాని శరవేశ్వరరావు భవాని రాష్ట్ర సీనియర్ నాయకులను నూనె సులోచన బొల్లి శెట్టి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## ప్రభుత్వ ఏర్పాటు లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు పని చేయాలి

## బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మందుల సత్యం



**మునుగోడు, (సింగిడి):** మునుగోడు పట్టణ కేంద్రంలో సోమవారం బి ఆర్ ఎస్ 26 ఆవిర్భవ దినోత్సవ వేడుకలు బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు, మందుల సత్యం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యకర్తల సమక్షంలో పార్టీ జెండా ఎగరవేసి ఆవిర్భవ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మందుల సత్యం మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధనలో చారిత్రాత్మక పాత్ర పోషించిన బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర అభివృద్ధి దిశగా ఎన్నో వినూత్న కార్యక్రమాలు చేపట్టి ప్రజల విశ్వాసాన్ని పొందిందిని అన్నారు. రైతు బంధు, రైతు బీమా, కాళేశ్వరం వంటి ప్రాజెక్టులు. గ్రామీణ అభివృద్ధి. మౌలిక వసతుల విస్తరణ విద్య వైద్య రంగంలో సంస్కరణాలు తీసుకొచ్చి, రాష్ట్రాన్ని దేశంలో అగ్రగానిగా నిలిపారని తెలిపారు. పేదల సంక్షేమం, మహిళ సాధికారత యువతకు ఉపాధి అవకాశాలు వంటి అంశాలలో పార్టీ నిరంతరం కృషి చేసిందని పేర్కొన్నారు. తెలంగాణ ఆత్మ, అస్తిత్వ పతాక ఆత్మగౌరవానికి ప్రతీక భారత రాష్ట్ర సమితి... తెలంగాణ రాష్ట్ర సమితిగా ఆవిర్భావించి.. భారత రాష్ట్ర సమితి గా రూపాంతరం చెందిన ఈ పార్టీ అనుక్షణం, అహర్నిశం.. తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు, అలోచనలకు తగిన విధంగా.. కెసిఆర్ నాయకత్వం అలుపెరుగని కృషి పట్టుదల దీక్షతో.. ఎట్లుండె తెలంగాణ ఇప్పుడెట్లైంది తెలంగాణ అనే విధంగా కేసీఆర్ పాలనలో దేశంలోని అత్యంత మెరుగైన శక్తివంతమైన రాష్ట్రంగా నిలిచిందని అన్నారు. నీటిపారుదల, వ్యవసాయ విద్యుత్ విద్య, వైద్యం పారిశ్రామిక, ఐటీ నుండి మొదలుకొని అన్ని రంగాలలో గణనీయమైన మార్పు తీసుకొచ్చి తలసరి ఆదాయంలో దేశంలోనే మొదటి స్థానం ఆక్రమించిందని తెలిపారు. ఆంధ్ర నాయకుల చేతులో ఎడారిగా మారిన తెలంగాణ, కెసిఆర్ నాయకత్వంలో, బి ఆర్ ఎస్ పార్టీ పాలనలో హరిత విప్లవానికి నాంది పలికిందని అన్నారు. లా అండ్ ఆర్డర్ మొదలుకొని. తెలంగాణ ఒక శాంతియుత, ఐక్య మానవ విలువలు కలిగిన రాష్ట్రంగా ఆవిర్భవించిందని కెసిఆర్ నాయకత్వంలో, బి ఆర్ ఎస్ పార్టీ ఓ అభివృద్ధి నమూనా దేశానికి అందించిందని అన్నారు. చెప్పాలంటే ఇంకా చాలా విషయాలు ఉన్నాయని ఆయన అన్నారు. కెసిఆర్ ఒక సాహసి, ఒక స్వాప్నికుడు, ఓ రాజకీయ దురందురుడు, పరిపాలదక్షుడు. ఎత్తు గడ్డలు వేయ డంలో ఆయనకు ఆయనే సాటి. ఎవరి బెదిరింపులకు లొంగని దృడ చిత్తం. కీలిరిచి వాత్త పెట్టగల దిట్ట.. ఎన్ని ఆటుపోట్లను అయినా ఎదుర్కొనే మేరునగ ధీరుడు. రాబోయే కాలంలో.. తన చాతుర్యం, సత్తా చూపే సమయం దగ్గరలోనే ఉందని, ప్రభుత్వ ఏర్పాటే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో, నాయకులు.పోలగోని సైదులు గౌడ్, పగిల్ల సతీష్, నన్నూరి భూపతి రెడ్డి, గజ్జల బాలరాజు గౌడ్, మారగోని అంజయ్య గౌడ్, ఎడవెల్లి సురేష్, దోటీ కరుణాకర్, ఎల్లంకి యాదగిరి, అద్దంకి జగన్, గురుపాదం, నందిపాటి వెంకన్న, నల్గొండ అంజి, జిట్టగోని సైదులు, బొమ్మ గోని లింగ స్వామి, సైదులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి సహకారంతో మట్టి రోడ్లకు మహర్దశ

## సర్పంచ్ మాలోతు భద్రమ్మ బాబు



**హుజూర్‌నగర్ (సింగిడి):** నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు, మఠంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూక్యా మంజు నాయక్ సహకారంతో మంచ్య తండ గ్రామ పరిధిలో ఉన్న లిఫ్ట్ ఇరిగేషన్ శాఖ అధీనంలో ఉన్న మట్టి రోడ్ల పనులను సర్పంచ్ శ్రీమతి మాలోతు భద్రమ్మ బాబు నాయక్ ఘనంగా ప్రారంభించారు. ఎన్నో సంవత్సరాలుగా ఆ రహదారిలో నడవాలంటేనే ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని ఈ రహదారి సమస్యను మంత్రి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన మంత్రి ఉత్తమ్ రోడ్డు మరమ్మతులకు శ్రీకారం చుట్టారు. రోడ్డు మరమ్మతులకు స్థానిక నాయకత్వం పరిష్కరించడం పట్ల గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ పనులు పూర్తయిన తర్వాత రైతులకు రాకపోకలు సులభమై, సాగు పనులు వేగవంతం కానున్నాయి. గ్రామ అభివృద్ధి కోసం ఎలాంటి అడ్డంకులు వచ్చినా వెనక్కి తగ్గకుండా, ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా కృషి చేస్తామని సర్పంచ్ స్పష్టం చేశారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేయడం మా బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. ఈ కార్యక్రమంలోమలోత్ భద్రమ్మ బాబు నాయక్ సర్పంచ్ రూపవత్ బుల్లి రాము ఉప సర్పంచ్ ధరావత్ కోటియా మాజీ సర్పంచ్, లిఫ్ట్ చైర్మన్ మలోత్ చంద్రు మాజీ ఉప సర్పంచ్ , లిఫ్ట్ వైస్ ఛైర్మన్ రూపవత్ కిషన్ మాజీ సర్పంచ్ మరియు గ్రామపంచాయతీ గౌరవ సభ్యులు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# షీట్ బెల్టు పెట్టుకొని ప్రమాదం నుంచి

## బయటపడిన కారు డ్రైవర్‌కు సన్మానం



**మునగాల,(సింగిడి):** మునగాల మండలం మొద్దుల చెరువు స్టేజి సమీపంలో హైదరాబాద్ వైపు వెళ్తున్న కారు అదుపుతప్పి డివైడర్ను ఢీకొంది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న ఐదుగురికి తృటిలో పెను ప్రమాదం తప్పింది. ఏలూరు నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న కారు మార్గమధ్యలోని మునగాల మండలం మొద్దుల చెరువు స్టేజి సమీపంలోకి రాగానే ముందుగా కుడివైపు భాగంలో వెళుతున్న లారీ ఒక్కసారిగా ఎడమవైపు రావడంతో కారును కంట్రోల్ చేసే క్రమంలో కారు నడుపుతున్న వ్యక్తి ఒక్కసారిగా ఎడమవైపుకు వెళ్లి పక్కనే ఉన్న డివైడర్ కు ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో కారు ముందుభాగం నుజ్జునుజ్జయింది. అట్టి కారు ముందు సీట్లో కూర్చున్న ఓనర్ కం డ్రైవర్ తోపాటు ఓ మహిళ సీట్ బెల్ట్ పెట్టుకోవడంతో ప్రమాద సమయంలో బెలూన్స్ ఓపెన్ కావడంతో ప్రమాదం నుంచి బయటపడ్డారు కారు వెనుక భాగంలో కూర్చున్న ఇద్దరు పిల్లలు మరో వృద్ధురాలు కూడా ఎటువంటి గాయాలు కాకుండానే ప్రమాదం నుంచి బయటపడ్డారు. కారు డివైడర్ ను ఢీకొట్టగానే పెద్ద పొగలు రావడంతో అక్కడే ఉన్న సామాజిక సేవా కార్యకర్త గంధం సైదులు తో పాటు స్థానికులు వెంటనే అక్కడ చేరుకొని కారులో ఇరుక్కుని ఉన్న వారిని బయటికి తీశారు. అనంతరం షీట్ బెల్టు ధరించి తన కుటుంబాన్ని కాపాడుకున్న ఓనర్ను సోషల్ వర్కర్ సైదులతోపాటు పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్స్ రామారావు, లక్ష్మణ్, చంద్రశేఖర్ లు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా సామాజిక సేవా కార్యకర్త గంధం సైదులు మాట్లాడుతూ రోడ్డు భద్రత వారోత్సవాలు, రోడ్డు ప్రమాదాలపై పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న అవగాహన కార్యక్రమాలు వానదారులు అంతగా పట్టించుకోవడంలేదని చెప్పారు. ఈ ప్రమాదంలో సీటు బెల్టు ధరించుకోవడం వల్ల ఐదుగురు ప్రాణాపాయం నుంచి బయటపడ్డారని దీనిని స్ఫూర్తిగా తీసుకొని వాహనదారులు తప్పకుండా సీట్ బెల్ట్ తో పాటు హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని కోరారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ కావేరి పాల్గొన్నారు.

# ఘనంగా బీఆర్ఎస్ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**నల్లగొండ ప్రతినిధి (సింగిడి):** భారత రాష్ట్ర సమితి పార్టీ ఆవిర్భావ దినోత్సవని సోమవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాల యంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా పార్టీ అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ గ పార్టీ జెండాను ఆవిష్కరించారు.మాజీ జెడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి నల్లగొండ, నకిరేకల్ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి చిరుమర్తి లింగయ్య , ఈ సందర్భంగా మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ ఏర్పాటుతో... అమరుల ప్రాణత్యాగాలతో.. ఉవ్వెత్తున ఎగసిన తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆందోళనలతో,తన ప్రాణాలను ఫణంగా పెట్టి, రానే రాదనుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని, సాధించి,.. 10 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా అభివృద్ధి చేసి, సంబండ వర్గాల ప్రజల ఆకాంక్షలను నెరవేర్చిన నేత కల్వకుంట చంద్రశేఖర రావు గారు అని అన్నారు. నేడు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం, రాష్ట్రాన్ని దివాలాతీయించిందని, తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్ర వ్యతిరేకతతో,ఉన్నారని వచ్చే ఎన్నికల్లో వారికి సరైన గుణపాఠం చెప్తారని వారన్నారు...స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాజీ ఆర్ వో మాలె శరణ్య రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు రేగట్టే మల్లికార్జున రెడ్డి, నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, నగర పార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్, ఉద్యమ నేతలు సింగం రామ్మోహన్, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్, మైనం శ్రీనివాస్, కొండూరు సత్యనారాయణ, జమాల్ ఖాద్రి, కార్పొరేటర్లు మారగోని భవాని గణేష్, దొడ్డి రమేష్, పెరిక యాదయ్య, బాణావత్ దీప్లా, పేర్ల మల్లీశ్వరి అశోక్, రత్నగిరి తారకమ్మ శ్రీనివాస్, కుందూరు దీపికా ప్రవీణ్ రెడ్డి, గోపగోని స్వాతి రాజశేఖర్ లు, మాజీ కౌన్సిలర్ లు, మహమ్మద్ సమీ, గుండ్రెడ్డి యుగంధర్ రెడ్డి, దండంపెల్లి సత్తయ్య, .. సింగం లక్ష్మి,కొండ్ర స్వరూప, గాలి రాధిక, మాతంగి అమర్,కంకణాల వెంకటరెడ్డి,జహంగీర్ బొమ్మరబోయిన నాగార్జున,రెగట్టే మహేందర్,తోపాటు పెద్ద ఎత్తున పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# దాతృత్వాన్ని చాటుకున్న బొడ్డు గోవిందరావు

## హుజూర్‌నగర్ గ్రంథాలయానికి స్టడీ చైర్ల బహుకరణ



**హుజూర్ నగర్ (సింగిడి):** హుజూర్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వ గ్రంథాలయంలో చదువుకునే విద్యార్థుల సౌకర్యార్థం బొడ్డు గోవిందరావు తన దాతృత్వాన్ని చాటుకున్నారు. గ్రంథాలయానికి అవసరమైన స్టడీ చైర్లను ఆయన డొనేషన్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు దొంతగాని శ్రీనివాస్ గౌడ్ మున్సిపల్ చైర్మన్, హుజూర్‌నగర్,తన్నీరు మల్లికార్జునరావు మున్సిపల్ వైస్ చైర్మన్.సుంకరి శివరాం యాదవ్ టౌన్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పలువురు మాట్లాడుతూ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు మరియు విద్యార్థులకు ఈ కుర్చీలు ఎంతో ఉపయోగపడతాయని ప్రభుత్వ సంస్థలకు ఇలాంటి దాతల సహకారం తోడైతే మరిన్ని మెరుగైన వసతులు కల్పించవచ్చని కొనియాడారు. విద్యార్థుల అవసరాలను గుర్తించి స్పందించిన బొడ్డు గోవిందరావుకు గ్రంథాలయ సిబ్బంది మరియు స్థానిక నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో 1 వార్డు కౌన్సిలర్ మోదాల కామేశ్వరి సైదులు,2 వార్డ్ కౌన్సిలర్ కోడి ఉపేందర్ జ్యోతి ,25 వ వార్డ్ కౌన్సిలర్ సంపత్ రెడ్డి , అజీజ్ పాషా,సుబ్బరాజు , సుదర్శన్,అనిఫ్ ,ఉత్తమ్ సార్ సోషల్ మీడియా, కొత్తూరు క్రాంతి కుమార్ , యూసుఫ్, గ్రంథాలయ విద్యార్థులు పాల్గొన్నారు.

# అమరచింతలో బిఆర్ఎస్ 25వ ఆవిర్భావ వేడుకలు

**అమరచింత, (సింగిడి):**:భారత రాష్ట్ర సమితి టిఆర్ఎస్ 25వ ఆవిర్భావ వేడుకలను అమరచింతమున్సిపాలిటీ కేంద్రంలో సోమవారం ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అక్కల నరసింహులు గౌడ్ పార్టీజెండాను ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ చేసిన కృషినివారు కొనియాడారు. కాంగ్రెస్ అబద్దాల హామీలతో అధికారం చేపట్టిందని అధికారంచేపట్టాక ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేక చేతులెత్తేసిందనిఆరోపించారు. కెసిఆర్ హయాంలో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి రైతులకువ్యవసాయ కార్మికులకు బీడీ కార్మికులకు ఏ లోటు లేకుండా చూసి బంగారుతెలంగాణ దిశగా రాష్ట్రాన్ని నడిపించిన ఘనత కేసీఆర్ కు దక్కిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి చిన్న బాలరాజు ఎస్సే రాజు నాగభూషణం గౌడ్ మరెడ్డి నరేష్ రెడ్డి తోకలి రమేష్ నాయుడు తెలుగు రమేష్‌షంషేర్ తో పాటు కార్యకర్తలు నాయకులు భారీగా పాల్గొన్నారు

# బిజెపి పార్టీ అధ్యక్షుడికి ఇంచార్జ్

## తోకల శ్రీనివాస్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు



**రాజేంద్రనగర్, (సింగిడి):** రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు రామచంద్ర రావు జన్మదిన ని పురస్కరించుకొని సోమవారం రాజేంద్రనగర్ బిజెపి పార్టీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. తోకల శ్రీనివాస్ రెడ్డి తో పాటు బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు శంషాబాద్లో ఘన స్వాగతం పలికి శుభాకాంక్షలు అందించారు.



సిన్మా సింగిడి
Cinma Singidi

ఆదివారం
2-8-2026

# కొరియన్ కనకరాజు ట్రైలర్ విడుదల

వరుణ్ తేజ్ కథానాయకుడిగా మేర్లపాక గాంధీ దర్శకత్వంలో రూపొందిన తాజా చిత్రం 'కొరియన్ కనకరాజు'. రితిక నాయక్ కథానాయిక. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ ఆగస్టు 7న విడుదల కానుంది. ఈ సందర్భంగా చిత్రబృందం మూవీ ట్రైలర్‌ను విడుదల చేసింది. థ్రిల్, హాస్యం, హారర్ అంశాలను మేళవించి మూవీని తీర్చిదిద్దినట్లు ప్రచార చిత్రం చూస్తే అర్థమవుతోంది. రాజీవ్ రెడ్డి, సాయిబాబు జాగర్లమూడి నిర్మించారు. సత్య కీలక పాత్ర పోషిస్తున్న ఈమూవీకి తమన్ మ్యూజిక్ అందిస్తున్నారు. కొరియన్ కనకరాజు పై రోజురోజుకూ అంచనాలు పెరుగుతున్నాయి. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, టీజర్, పాటలు ప్రేక్షకుల్లో మంచి ఆసక్తిని కలిగించగా.. తాజాగా విడుదలైన ట్రైలర్ సినిమాపై ఉన్న హైప్‌ను మరో స్థాయికి తీసుకెళ్లింది. తాజా ట్రైలర్‌ను బట్టి చూస్తే.. ఈ సినిమా పూర్తి స్థాయి కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా రూపొందినట్లు తెలుస్తోంది. అనంతపురానికి చెందిన ఓ సాధారణ యువకుడు, కొరియన్ మాఫియా ప్రపంచం మధ్య జరిగే ఆసక్తికర పరిణామాలే కథకు ప్రధాన బలంగా కనిపిస్తున్నాయి. హారర్, కామెడీ, యాక్షన్ అంశాలను దర్శకుడు మేర్లపాక గాంధీ వినోదాత్మకంగా రూపొందించినట్టు ట్రైలర్ స్పష్టం చేస్తోంది. ఈ చిత్రంలో వరుణ్ తేజ్ రెండు విభిన్న షేడ్స్‌లో కనిపించనున్నట్లు ట్రైలర్ సూచిస్తోంది. ఒకవైపు అనంతపురం యువకుడిగా మాస్ బాడీ లాంగ్వేజ్‌తో అలరిస్తూనే, మరోవైపు కొరియన్ మాఫియా డాన్ పాత్రలో స్టైలిష్ లుక్, స్వాగ్‌తో ఆకట్టుకున్నారు. రెండు పాత్రలకు భిన్నమైన హావభావాలు, బాడీ లాంగ్వేజ్, మేకోవర్‌తో వరుణ్ తేజ్ చూపించిన వైవిధ్యం అభిమానులను ఆకట్టుకుంటోంది. ట్రైలర్‌లో నటుడు సత్య చెప్పిన పంచ్ డైలాగులు నవ్వులు పూయిస్తున్నాయి. ఆయన కామెడీ టైమింగ్ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తుందని ట్రైలర్‌ను చూసిన ప్రేక్షకులు అభిప్రాయపడుతున్నారు. హీరోయిన్ రిథికా నాయక్ తన గ్లామర్, స్క్రీన్ ప్రెజెన్స్‌తో ఆకట్టుకున్నారు. ఇప్పటికే విడుదలైన రెండు పాటలు మంచి ఆదరణ పొందగా, ట్రైలర్‌లో ఎస్. థమన్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ మరింత ఉత్సాహాన్ని కలిగిస్తోంది. ముఖ్యంగా యాక్షన్, హారర్ సన్నివేశాల్లో థమన్ సంగీతం సినిమాకు అదనపు బలంగా కనిపిస్తోంది. ఈ చిత్రాన్ని యూవీ క్రియేషన్స్ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. ట్రైలర్‌లో కనిపించిన విజువల్స్, సెట్స్, సాంకేతిక నాణ్యత సినిమాను భారీ స్థాయిలో తెరకెక్కించినట్లు తెలియజేస్తున్నాయి. ఆగస్టు 7న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానున్న 'కొరియన్ కనకరాజు' ఇప్పటికే మంచి పాజిటివ్ బజ్‌ను సొంతం చేసుకుంది. ట్రైలర్ విడుదల తర్వాత సినిమాపై ప్రేక్షకుల్లో అంచనాలు మరింత పెరిగాయి. హారర్, కామెడీ, యాక్షన్, ఎమోషన్‌లతో కూడిన పూర్తి స్థాయి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది.


# 9న మహేశ్ బాబు పుట్టిన రోజు

## వారణాసి నుంచి అప్‌డేట్ కోసం అభిమానుల చూపు

సూపర్ స్టార్ మహేష్ బాబు అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూసే నెల ఆగస్టు వచ్చేసింది. ప్రతి ఏడాది ఆగస్టు 9న మహేష్ పుట్టినరోజు సందర్భంగా సోషల్ మీడియాలో భారీ స్థాయిలో సందడి నెలకొంటుంది. ఈసారి కూడా అభిమానులు ఎస్ఎస్ఎంబీ మంత్ పేరుతో సెలబ్రేషన్స్ ప్రారంభించగా, అందరి దృష్టి ఇప్పుడు ఒకే విషయంపై ఉంది.. రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'వారణాసి' సినిమా నుంచి ఏదైనా ప్రత్యేక అప్‌డేట్ వస్తుందా అని చూస్తున్నారు. దర్శకధీరుడు ఎస్. ఎస్. రాజమౌళి తెరకెక్కిస్తున్న 'వారణాసి' ప్రస్తుతం భారతీయ సినీ పరిశ్రమలో అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందుతున్న ప్రాజెక్టులలో ఒకటిగా నిలిచింది. అడ్వెంచర్ నేపథ్యంలో భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ చిత్రంపై దేశవ్యాప్తంగా మాత్రమే కాదు, అంతర్జాతీయ స్థాయిలో కూడా ఆసక్తి నెలకొంది. మహేష్ బాబు కూడా ఈ సినిమా కోసం పూర్తిగా కొత్త లుక్, ప్రత్యేకమైన ఫిజికల్ ట్రాన్స్‌ఫర్మేషన్‌తో కనిపించనున్నట్లు సమాచారం. చిత్ర బృందం ఇప్పటికే సినిమా షూటింగ్‌లో కీలక భాగాన్ని పూర్తి చేసినట్లు సమాచారం. ప్రస్తుతం మరికొన్ని భారీ యాక్షన్ సన్నివేశాల చిత్రీకరణ కొనసాగుతోందని సినీ వర్గాలు చెబుతున్నాయి. సినిమా లుక్ గోప్యంగా ఉండేలా రాజమౌళి ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నారని, అందుకే మహేష్ బాబు ఇటీవల కాలంలో పబ్లిక్ ఈవెంట్లకు కూడా చాలా తక్కువగా హాజరవుతున్నారని తెలుస్తోంది. మహేష్ బాబు పుట్టినరోజు సందర్భంగా ఆయన సినిమాలకు సంబంధించిన పోస్టర్, టీజర్ లేదా గ్లింప్స్ విడుదల చేయడం గత కొన్నేళ్లుగా ఆనవాయితీగా వస్తోంది. ఈ నేపథ్యంలో ఈ ఏడాది కూడా 'వారణాసి' నుంచి ప్రత్యేక అప్‌డేట్ ఉంటుందనే ఆశతో అభిమానులు ఎదురుచూస్తున్నారు.



# టాక్సిక్ ట్రైలర్ 8న గ్రాండ్‌గా విడుదల





కన్నడ రాకింగ్ స్టార్ యష్ నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ పాన్ వరల్డ్ మూవీ 'టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్–అప్స్' చిత్రానికి సంబంధించి మేకర్స్ తాజాగా ఒక అదిరిపోయే అప్డేట్ అందించారు. సినిమా ప్రమోషన్స్ లో భాగంగా చిత్ర యూనిట్ తాజాగా ట్రైలర్ రిలీజ్ డేట్ ను అధికారికంగా ప్రకటించడంతో పాటు, ఒక సరికొత్త పోస్టర్ ను విడుదల చేసి సినిమాపై అంచనాలను తారాస్థాయికి చేర్చారు. గీతూ మోహన్ దాస్ అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్న ఈ సాలిడ్ యాక్షన్ డ్రామాపై ఇప్పటికే సినీ వర్గాలలో భారీ అంచనాలు నెలకొని ఉన్నాయి. రీసెంట్ గా రామాయణ ప్రాజెక్ట్ తో పాటు రావణాసురుడి పాత్రలో యష్ గెటప్ మరియు ప్రెజెన్స్ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు ఆ సినిమా కంటే ముందే బాక్సాఫీస్ ముందుకు రాబోతున్న 'టాక్సిక్' తో యష్ ఏ స్థాయిలో విధ్వంసం సృష్టిస్తాడనే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ క్రమంలో తాజాగా విడుదల చేసిన బ్లాక్ అండ్ వైట్ పోస్టర్ సినిమా మూడ్ ఏంటో స్పష్టంగా తెలియజేస్తోంది. ఈ పోస్టర్ తో పాటు మేకర్స్ అనౌన్స్ చేసిన వివరాల ప్రకారం, ఈ భారీ బడ్జెట్ యాక్షన్ ఎంటర్‌టైనర్ సినిమా ట్రైలర్ ను వచ్చే ఆగస్టు 8 న అత్యంత గ్రాండ్ గా లాంచ్ చేయనున్నారు. ఈ చిత్రంలో నయనతార, కియారా అద్వానీ, తారా సుతారియా, రుక్మిణి వసంత్, హ్యూమా ఖురేషి వంటి స్టార్ హీరోయిన్లు, నటీనటులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. కేవీఎన్ ప్రొడక్షన్స్ (మరియు మాన్స్టర్ మైండ్ క్రియేషన్స్)సంయుక్తంగా అత్యంత భారీ బడ్జెట్ తో ఈ సినిమాను నిర్మిస్తున్నాయి. ఇక కేజీఎఫ్ లాంటి ఇండస్ట్రీ హిట్ తర్వాత కేవీఎన్ ప్రొడక్షన్స్ తో యష్ చేస్తున్న ఈ ప్రాజెక్ట్ పై ప్రపంచవ్యాప్తంగా భారీ అంచనాలున్నాయి.

## జూలో రెండు జంతువులను

# దత్తత తీసుకున్న అన్నా కొణిదెల

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ సతీమణి అన్నా కొణిదెల (అన్నా లెజినోవా) మరోసారి తన సేవా దృక్పథంతో ప్రశంసలు అందుకుంటున్నారు. గత కొంతకాలంగా సోషల్ మీడియాలో చురుకుగా ఉంటున్న ఆమె.. భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పట్ల తనకున్న గౌరవాన్ని తరచూ పంచుకుంటూ అభిమానులకు మరింత చేరువవుతున్నారు. రష్యాలో జన్మించినప్పటికీ భారతీయ ఆచారాలను పాటిస్తూ పూజలు, పండుగలు, కుటుంబ వేడుకల్లో సంప్రదాయ దుస్తులతో కనిపించే అన్నా కొణిదెలకు ఇప్పటికే సోషల్ మీడియాలో మంచి ఆదరణ ఉంది. ఇప్పుడు ఆమె తీసుకున్న మరో నిర్ణయం అందరి ప్రశంసలను అందుకుంటోంది. తాజాగా అన్నా కొణిదెల హైదరాబాద్ నెహ్రూ జూలాజికల్ పార్క్‌లోని రెండు జంతువులను దత్తత తీసుకున్నారు. అందులో ఒకటి ఆసియా ఏనుగు, మరొకటి రాయల్ బెంగాల్ టైగర్. ఈ జంతువుల ఆహారం, వైద్య సంరక్షణతో పాటు ఇతర నిర్వహణ ఖర్చులను ఇకపై ఆమె భరిస్తారని సమాచారం. జూ పార్క్‌లో ఆయా జంతువుల వద్ద అన్నా కొణిదెల దత్తత తీసుకున్నట్లు ప్రత్యేక బోర్డులు కూడా ఏర్పాటు చేశారు. ఈ విషయాన్ని ఆమె తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీ ద్వారా అభిమానులతో పంచుకున్నారు. ఇంతకుముందు పవన్ కళ్యాణ్ కూడా విశాఖపట్నం జూలో జిరాఫీలను దత్తత తీసుకుని జంతు సంరక్షణకు తన వంతు సహకారం అందించారు. ఇప్పుడు అదే స్ఫూర్తితో అన్నా కొణిదెల కూడా ముందుకు రావడం అభిమానులను ఆకట్టుకుంటోంది.





# పెళ్లి చుట్టూ సాగే కథతో క్రేజీ కళ్యాణం

అనుపమ పరమేశ్వరన్, తరుణ్ భాస్కర్, అఖిల్ రాజ్, నరేష్ వీకే కీలక పాత్రల్లో నటిస్తున్న ఎంటర్‌టైనర్ 'క్రేజీ కళ్యాణం'. బద్రప్ప గాజుల దర్శకుడు. బూసమ్ జగన్ మోహన్‌రెడ్డి నిర్మిస్తున్నారు. శనివారం ఈ చిత్ర టీజర్ విడుదలైంది. పెళ్లి చుట్టూ సాగే ఆసక్తికరమైన కథతో పూర్తి వినోదాత్మక చిత్రంగా దీన్ని తీర్చిదిద్దినట్లు ప్రచార చిత్రం చూస్తే అర్థమవుతోంది. సురేశ్ బొబ్బిలి ఈ సినిమాకు సంగీతం అందించారు.

Printed,published & Owned by P. Sunitha Reddy on behalf of Flamingo Media Networks, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar, Medchel Malkajgiri Dist.Hyderabad Telangana 500037.and Published from PLOT NO 74 A/D, KAMAKSHI NILAYAM, ESHWARIPURI COLONY, SAINIKPURI, MEDCHAL MALKAJGIRI, TELANGANA - 500094.
Editor : Dussa Shivaprasad, PRGI.NO. TGTEL/26/A4370. Cell 8179799090